# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com ఆంధ్రప్రదేశ్
RNI No:APBIL/2013/50718



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,127 | పేజీలు -12 | గురువారం - 05 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


## హైదరాబాద్ బాచుపల్లిలో భారీ అగ్నిప్రమాదం ..

### 5 కోట్ల ఆస్తి నష్టం



- 20కి పైగా ఫర్నిచర్ దుకాణాలు పూర్తిగా దగ్ధం
- గ్యాస్ సిలిండర్లు పేలడంతో పెరిగిన మంటల తీవ్రత
- షార్ట్ సర్క్యూట్‌తోనే ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా

2లో



## వర్సిటీల్లో 3,371 పోస్టుల భర్తీ..

## 3 నెలల్లో పూర్తి చేస్తాం: మంత్రి లోకేశ్

- విశ్వవిద్యాలయాల్లో 3,371 అధ్యాపక పోస్టుల భర్తీకి ప్రభుత్వం నిర్ణయం
- వచ్చే మూడు నెలల్లో యుద్ధప్రాతిపదికన నియామకాలు పూర్తి చేస్తామన్న మంత్రి లోకేశ్
- గత నోటిఫికేషన్లలోని న్యాయపరమైన చిక్కుల కారణంగా ప్రక్రియ ఆలస్యం
- త్వరలో కొత్త నోటిఫికేషన్ జారీ చేయనున్న కూటమి ప్రభుత్వం

2లో

# డిజిటల్ జనగణనకు తెలంగాణ సిద్ధం..

## తెలంగాణలో జనగణన తొలి దశకు రంగం సిద్ధం

- మే 11 నుంచి జూన్ 9 వరకు ఇళ్ల వివరాల సేకరణ
- దేశంలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ విధానంలో లెక్కింపు
- సొంతంగా వివరాలు నమోదు చేసుకునేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్
- ఏ ఒక్క ఇల్లు వదలకుండా పక్కాగా లెక్కించాలని అధికారులకు ఆదేశాలు





హైదరాబాద్: దేశవ్యాప్తంగా జరగనున్న జాతీయ జనాభా గణన (జనగణన) ప్రక్రియలో భాగంగా తెలంగాణలో తొలి దశ పనులను పకడ్బందీగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లు, ఇతర కట్టడాల వివరాలను నమోదు చేసే కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, అన్ని శాఖల మిగతా.. 2లో



## నేను, సిద్ధరామయ్య పాలు, తేనె లాంటి వాళ్లం : డీకే శివకుమార్

- సీఎం మార్పుపై ఇప్పటివరకూ చర్చించలేదని స్పష్టీకరణ
- పార్టీలో విభేదాలు సృష్టించేందుకు ప్రతిపక్షాల కుట్ర అంటూ ఆరోపణ
- కాంగ్రెస్‌లో అసమ్మతి లేదు.. అంతా ఐక్యంగా ఉన్నామని వెల్లడి

2లో

# ఫ్యాక్షన్ రాజకీయాలకు ఫుల్ స్టాప్..

## బాధితుల కుటుంబాలకు ఉద్యోగ భరోసా

### వైఎస్ హయాంలో రాష్ట్రంలో మారణహోమం జరిగిందని ఆరోపణ

- ఫ్యాక్షన్ బాధితుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించే బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన లోకేశ్
- బీసీ నేత తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగంతో ఈ చట్టం అమలుకు శ్రీకారం
- ఫ్యాక్షన్ రాజకీయాలకు శాశ్వతంగా ముగింపు పలకడమే తమ లక్ష్యమన్న మంత్రి
- గత ప్రభుత్వం ఈ బిల్లును కౌన్సిల్‌లో ఉద్దేశపూర్వకంగా అడ్డుకుందని విమర్శ



అమరావతి: రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు శాశ్వతంగా ముగింపు పలకడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, అందులో భాగంగానే ఫ్యాక్షన్ దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు చట్టం తీసుకొస్తున్నామని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పల్నాడులో దారుణ హత్యకు గురైన బీసీ నేత తోట మిగతా.. 2లో

## రాష్ట్రంలో 25 వేల మంది బోగస్ ఉద్యోగులు: సీఎం రేవంత్



- నకిలీ ఉద్యోగులను సృష్టించిన ఏజెన్సీలపై ఆడిట్ చేసి కేసులు పెట్టాలని ఆదేశం
- మార్చి 6 నుంచి 99 రోజుల పాటు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం
- ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై కఠినంగా లేకుంటే కలెక్టర్లపై చర్యలని హెచ్చరిక

2లో

## దాడిలో ఖమేనీ వెంటనే చనిపోలేదు..

## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత!



2లో

అమెరికా-ఇజ్రాయెల్ దాడిలోనే ఇరాన్ నేత ఖమేనీ మరణం

దాడి జరిగిన మరుసటి రోజు ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన వైనం

ఇరాన్ నూతన అధినేతగా కుమారుడు ముజ్తబా ఖమేనీ

## భారత్‌కు రష్యా భరోసా గల్ఫ్ సంక్షోభం వేళ

# ఇంధన సాయానికి సిద్ధం

- గల్ఫ్ సంక్షోభం వేళ భారత్‌కు ఇంధన సాయం చేస్తామన్న రష్యా
- యుద్ధం ముదిరితే అదనపు చమురు సరఫరాకు మాస్కో హామీ
- దేశంలో 50 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయన్న కేంద్రం
- అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడిచమురు ధరలతో ఆందోళన
- పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపిన పెట్రోలియం శాఖ



ఢిల్లీ: పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న వేళ, భారత్‌కు దాని మిత్రదేశం రష్యా అండగా నిలిచింది. యుద్ధ పరిస్థితుల కారణంగా గల్ఫ్ దేశాల నుంచి ముడిచమురు సరఫరాలో ఆటంకాలు ఏర్పడితే, భారత్‌కు అవసరమైన అదనపు మిగతా.. 2లో

# 20 పాఠశాలలపై బాంబుల వర్షం..

## యుద్ధంలో కంపిస్తున్న ఇరాన్

170 మంది విద్యార్థులు, ఉపాధ్యాయుల మృతి

ఇరాన్‌లోని 20 పాఠశాలలపై వైమానిక దాడులు

దీనిని యుద్ధ నేరంగా పేర్కొన్న ఇరాన్ ప్రభుత్వం

దాడులను తీవ్రంగా ఖండించిన ఐక్యరాజ్యసమితి

ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చరిక



ఢిల్లీ: మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఇరాన్‌లోని పలు పాఠశాలలే లక్ష్యంగా జరిగిన వైమానిక దాడుల్లో 170 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు మరణించారు. దేశవ్యాప్తంగా సుమారు మిగతా.. 2లో

## ఆలమట్టి ఎత్తుపై ఏపీ అభ్యంతరం..

## కేంద్రం జోక్యం కోరిన డీకే శివకుమార్

- ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపును వ్యతిరేకిస్తున్న ఆంధ్రప్రదేశ్
- ఏపీ తీరుపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అసంతృప్తి
- వివాదంలో జోక్యం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి
- ప్రాజెక్టు కోసం 1.33 లక్షల ఎకరాల భూసేకరణకు కర్ణాటక నిర్ణయం



కర్ణాటక : ఆలమట్టి డ్యాం ఎత్తును 524 మీటర్లకు పెంచే ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ వ్యతిరేకించడంపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, ట్రిబ్యునల్ ఆదేశాల ప్రకారం ప్రాజెక్టు పనులు కొనసాగేలా చూడాలని మిగతా.. 2లో

## పాక్ - ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఉద్రిక్తత మరింత తీవ్రతరం

### సరిహద్దు ప్రాంతాల్లో చెల్లాచెదురైన వేలాది కుటుంబాలు



2లో

ఆఫ్ఘన్ లో సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లిన 20 వేల కుటుంబాలు

ఇప్పటి వరకు 42 మందికి పైగా మృతి

## చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### పలమనేరు వద్ద లారీని ఢీకొన్న కారు



2లో

అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన ఐదుగురు

మృతుల్లో ముగ్గురు మహిళలు

# హైదరాబాద్ బాచుపల్లిలో భారీ అగ్నిప్రమాదం ..

## 5 కోట్ల ఆస్తి నష్టం

హైదరాబాద్: హైదరాబాద్ బాచుపల్లిలో గత రాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మియాపూర్ – బాచుపల్లి ప్రధాన రహదారి పక్కన ఉన్న ఫర్నిచర్ దుకాణాల్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కానీ, కోట్లాది రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్టు తెలుస్తోంది. మంగళవారం రాత్రి సుమారు 10:45 గంటల సమయంలో ఓ దుకాణంలో మొదలైన మంటలు, క్షణాల్లోనే పక్కనున్న షాపులకు వేగంగా వ్యాపించాయి. దుకాణాల్లో కలప, ఫర్నిచర్, ఫోమ్ వంటి తేలికగా మండే పదార్థాలు అధికంగా ఉండటంతో అగ్నికీలలు పెద్ద ఎత్తున ఎగసిపడ్డాయి. దీనికితోడు, కొన్ని దుకాణాల్లో నిల్వ ఉంచిన వంట గ్యాస్ సిలిండర్లు భారీ శబ్దాలతో పేలడంతో మంటల తీవ్రత మరింత పెరిగింది. అక్కడ 25 వరకు ఫర్నీచర్ దుకాణాలు ఉండగా, ఒక్కో షాపులో లక్షల విలువైన కలప సామాగ్రి నిల్వ ఉంది. నిమిషాల వ్యవధిలో 18 షాపులకు మంటల వ్యాపించాయి. కొందరు వ్యాపారులు అందులోనే నివాసం ఉంటున్నారు. దీంతో అక్కడ నిల్వ ఉంచిన వంట గ్యాస్ సిలెండర్లు పేలుడు గురయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, ఆరుకు పైగా ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు రాత్రంతా శ్రమించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఘటనపై బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

# వర్సిటీల్లో 3,371 పోస్టుల భర్తీ.. 3 నెలల్లో పూర్తి చేస్తాం: మంత్రి లోకేశ్

అమరావతి: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3,371 అధ్యాపక పోస్టులను రాబోయే మూడు నెలల్లో యుద్ధప్రాతిపదికన భర్తీ చేస్తామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శాసనమండలిలో స్పష్టం చేశారు. ఈ నియామకాల కోసం పూర్తిస్థాయిలో న్యాయపరమైన చిక్కులను అధిగమించి, కొత్త నోటిఫికేషన్ జారీ చేసేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన ప్రకటించారు. శాసనమండలిలో సభ్యుడు బొర్రా గోపిమూర్తి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ బదులిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వర్సిటీల్లో 3,371 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈ ఖాళీల భర్తీ కోసం 2018, 2023లో గత ప్రభుత్వాలు నోటిఫికేషన్లు ఇచ్చినా, అవి ముందుకు సాగలేదన్నారు. ముఖ్యంగా 2023 నాటి నోటిఫికేషన్‌లో వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్లను సరిగ్గా పాటించకపోవడంతో న్యాయస్థానం దాన్ని తప్పుబట్టిందని, దీంతో ఆ ప్రక్రియ నిలిచిపోయిందని వివరించారు. ఈ నేపథ్యంలో న్యాయపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఇప్పటికే ఏజీతో మూడుసార్లు సమావేశమై చర్చించామని, త్వరలోనే కొత్త నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని రాజకీయ నియామకాలు జరిగాయని, దీనివల్ల విశ్వవిద్యాలయాల్లో సిబ్బంది అవసరాలపై స్పష్టత కొరవడిందని లోకేశ్ పేర్కొన్నారు. ఈ గందరగోళాన్ని తొలగించేందుకు మ్యాన్‌పవర్ ఆడిట్ నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెయిటేజ్ ఇచ్చే అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని, అయితే న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు న్యాయసలహా తీసుకుంటున్నామని అన్నారు. వయోపరిమితి సడలింపుపై కూడా ఇప్పటికే జీవోఎం ఏర్పాటు చేశామని, చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేసి 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన విషయాన్ని లోకేశ్ గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక నియామకాలను కూడా అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నామని, ఉన్నత విద్యా రంగంలో సంస్కరణలు తీసుకొచ్చి కమిషనరేట్లను బలోపేతం చేస్తామని ఆయన ఉద్ఘాటించారు.

# నేను, సిద్ధరామయ్య పాలు, తేనె లాంటి వాళ్లం

కర్ణాటక : కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి మార్పు, నాయకత్వలేమిపై వస్తున్న వార్తలకు డిప్యూటీ సీఎం డి.కె. శివకుమార్ (డీకే) తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో పూర్తి ఐక్యత ఉందని, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో తన అనుబంధం 'పాలు–తేనె' లాంటిదని ఆయన అభివర్ణించారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడిన డీకే శివకుమార్.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీఎం సిద్ధరామయ్య ఇచ్చిన వివరణను సమర్థించారు. విపక్ష నాయకులు రాజకీయ దురుద్దేశంతోనే ఈ ఆరోపణలు చేస్తున్నారని, సీఎం అనుభవంతో మాట్లాడారని కొనియాడారు. "మా ఇద్దరి మధ్య బంధం పాలు–తేనెలా కలిసిపోయింది. అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుంది" అని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి పదవి మార్పుపై ఇప్పటివరకూ ఎలాంటి చర్చ జరగలేదని డీకే స్పష్టం చేశారు. అలాగే, కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) అధ్యక్షుడిగా తాను ఆరేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మార్చి 10న ప్రత్యేక విందు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కేపీసీసీ అధ్యక్ష పదవిలో తన కొనసాగింపుపై స్పందిస్తూ.. కొత్త నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి, ప్రతిపక్ష నేత ఆర్. అశోక్ చేసిన ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు నిరాధారమైనవని సీఎం సిద్ధరామయ్య ఇదివరకే కొట్టిపారేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమ మధ్య విభేదాలు సృష్టించేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని, కానీ తాము పార్టీ హైకమాండ్‌కు కట్టుబడి ఉన్నామని ఇద్దరు నేతలు మరోసారి స్పష్టం చేశారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ మార్పు విషయంపై సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని డీకే తెలిపారు.

# రాష్ట్రంలో 25 వేల మంది బోగస్ ఉద్యోగులు: సీఎం రేవంత్

హైదరాబాద్: రాష్ట్రంలో సుమారు 25 వేల మంది బోగస్ ఉద్యోగులు ఉన్నారని, వారంతా కనీసం ఆధార్ కార్డు కూడా లేకుండా ఏళ్లుగా జీతాలు తీసుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి సంచలన విషయం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఉన్న 1.70 లక్షల మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల్లో ఈ నకిలీ ఉద్యోగులను గుర్తించినట్లు తెలిపారు. ఇలాంటి బోగస్ ఉద్యోగులను సృష్టించి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలపై సమగ్ర ఆడిట్ చేయించి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆయన తీవ్రంగా ఆదేశించారు. కలెక్టర్లు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు 'ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని అమలు చేయడంపై ఆయన దిశానిర్దేశం చేశారు. గ్రామ సర్పంచులు, మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల భాగస్వామ్యంతో ఈ ప్రణాళికను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఈ నెల 12న జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నోడల్ అధికారిగా నియమించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు, హెచ్చరికలు జారీ చేశారు. ధాన్యం సేకరణలో మోసాలకు పాల్పడే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని, వారి నుంచి ధాన్యాన్ని వెనక్కి రాబట్టాల్సిన పూర్తి బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం మోపాలని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కలెక్టర్లు, ఎస్పీలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. భూభారతి దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలని, ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, దానికి సంబంధించిన కార్యక్రమాలను ఒక వేడుక వాతావరణంలో జరపాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# దాడిలో ఖమేనీ వెంటనే చనిపోలేదు.. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత!

ఢిల్లీ: ఇరాన్ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ మరణంపై కొనసాగుతున్న సందిగ్ధతకు తెరపడింది. అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన వైమానిక దాడిలో ఆయన వెంటనే మరణించలేదని, తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరుసటి రోజు కన్నుమూశారని ఆయన సన్నిహిత అనుచరుడు అబ్దుల్ మజిద్ హకీమ్ ఎలాహి వెల్లడించారు. ఈ ప్రకటనతో ఖమేనీ మరణంపై నెలకొన్న అనుమానాలు తొలగిపోయాయి. దాడి సమయంలో ఖమేనీ కార్యాలయం పూర్తిగా ధ్వంసమైందని, ఆయన కుమార్తె, అల్లుడు అక్కడికక్కడే మరణించారని మజిద్ తెలిపారు. "దాడి తర్వాత ఖమేనీని వెంటనే ఆసుపత్రికి తరలించాం. వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. చికిత్స పొందుతూ ఆయన మరుసటి రోజు తుదిశ్వాస విడిచారు" అని మజిద్ వివరించారు. ఖమేనీ మరణం తర్వాత ఆయన కుమారుడు ముజ్తబా ఖమేనీని నూతన సుప్రీం లీడర్‌గా ఎంపిక చేశారు. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ (×=+జ) ఒత్తిడితో 'అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్' ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 36 ఏళ్లుగా ఇరాన్‌ను పాలిస్తున్న 86 ఏళ్ల ఖమేనీ మృతితో దేశంలో 40 రోజుల సంతాప దినాలను ప్రకటించారు. ఆయన అంత్యక్రియలను స్వస్థలమైన మషద్ నగరంలో నిర్వహించనున్నారు. తమ నేత మృతికి ప్రతీకారం తీర్చుకుంటామని అమెరికా, ఇజ్రాయెల్‌ను ఇరాన్ సైన్యం హెచ్చరించింది. మరోవైపు, ఇరాన్ నాయకత్వం తుడిచిపెట్టుకుపోయిందని, ఇక చర్చలకు సమయం లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఉద్రిక్తతలను మరింత పెంచుతున్నాయి.

# చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## పలమనేరు వద్ద లారీని ఢీకొన్న కారు

చిత్తూరు : చిత్తూరు జిల్లా పలమనేరు సమీపంలో ఈ ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. జాతీయ రహదారిపై అతివేగంగా వెళ్తున్న కారు, ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ భీకర సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులలో ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. ప్రమాద ధాటికి కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే పలమనేరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతులంతా కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారుగా ప్రాథమిక దర్యాప్తులో తేలింది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్లే ఈ ఘోరం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. ప్రస్తుతం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మృతుల పూర్తి వివరాల కోసం కర్ణాటక పోలీసులతో కూడా సంప్రదింపులు జరుపుతున్నారు.

# డిజిటల్ జనగణనకు తెలంగాణ సిద్ధం..

మొదటి పేజి తరువాయి

సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, అన్ని శాఖల కార్యదర్శులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, కీలక మార్గదర్శకాలు జారీ చేశారు.

దేశంలోనే తొలిసారి డిజిటల్ లెక్కింపు

ఈసారి జనగణన ప్రక్రియలో ఒక చారిత్రాత్మక మార్పు చోటుచేసుకోనుంది. దేశ చరిత్రలోనే మొదటిసారి జనాభా లెక్కలను పూర్తిస్థాయి డిజిటల్ విధానంలో చేపట్టనున్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ద్వారా నేరుగా స్మార్ట్‌ఫోన్లలో వివరాలను నమోదు చేస్తారు. ఇది సమాచార సేకరణలో వేగాన్ని, కచ్చితత్వాన్ని పెంచుతుంది. అంతేకాకుండా, పౌరులు తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునేందుకు "సెల్ఫ్–ఎన్యూమరేషన్" పేరిట ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను కూడా అందుబాటులోకి తేనున్నారు. ఈ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ మే 11కి 15 రోజుల ముందు నుంచే ప్రారంభమవుతుందని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు.

పక్కాగా వివరాలు నమోదు చేయాలి: సీఎస్

క్షేత్రస్థాయిలో వివరాల సేకరణలో ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదని సీఎస్ స్పష్టంగా ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, మండలం భౌగోళిక సరిహద్దులను కచ్చితంగా నిర్ధారించుకోవాలని సూచించారు. మారుమూల గిరిజన తండాలు, పట్టణాల్లోని మురికివాడలతో సహా రాష్ట్రంలోని ఏ ఒక్క కట్టడాన్ని కూడా వదిలిపెట్టకుండా జాబితాలో చేర్చాలని ఆయన స్పష్టం చేశారు. ఈ బృహత్కార్యక్రమం విజయవంతం కావడానికి గణకులు, పర్యవేక్షకులకు నాణ్యమైన శిక్షణ ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జనాభా లెక్కల విభాగం రాష్ట్ర సంచాలకురాలు భారతీ హోళికెరి, డేటా సేకరణ కోసం రూపొందించిన మొబైల్ యాప్ పనితీరు, సమాచార భద్రతకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రతి ఒక్కరి బాధ్యతలను ఆమె విశదీకరించారు. ఈ డిజిటల్ విధానం వల్ల సమాచార సేకరణలో పారదర్శకత పెరగడంతో పాటు, భవిష్యత్ ప్రభుత్వ పథకాల రూపకల్పనకు కచ్చితమైన గణాంకాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# ఫ్యాక్షన్ రాజకీయాలకు ఫుల్ స్టాప్.. బాధితుల కుటుంబాలకు ఉద్యోగ భరోసా

మొదటి పేజి తరువాయి

పల్నాడులో దారుణ హత్యకు గురైన బీసీ నేత తోట చంద్రయ్య కుటుంబానికి న్యాయం చేసే క్రమంలో "ఏపీ పబ్లిక్ సర్వీసు నియామకాల సవరణ బిల్లు"ను ఆయన ఇవాళ శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ఒక వ్యక్తికో, పార్టీకో సంబంధించింది కాదని, ఫ్యాక్షన్ రహిత సమాజ నిర్మాణం కోసం చేస్తున్న ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "2022 జనవరి 12న బీసీ నాయకుడు తోట చంద్రయ్యను నడిరోడ్డుపై అత్యంత కిరాతకంగా హత్య చేసిన దృశ్యాలు రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరు. కేవలం పసుపు జెండా వీడనన్నందుకు, జై చంద్రబాబు అన్నందుకు ఆయన్ను పొట్టన పెట్టుకున్నారు. అటువంటి త్యాగధనుడి కుటుంబానికి అండగా నిలబడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అందుకే చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని నిర్ణయించాం. ఇది కేవలం టీడీపీ నిర్ణయం కాదు, కేబినెట్‌లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో చర్చించగా, ఇది చాలా మంచి నిర్ణయమని ఆయన సమర్థించారు. బీజేపీతో సహా కూటమి పక్షాలన్నీ దీనికి మద్దతు తెలిపాయి" అని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఈ బిల్లును శాసనసభలో ఆమోదించి మండలికి పంపితే, అక్కడ ఉద్దేశపూర్వకంగానే దానిని తొక్కిపెట్టారని లోకేశ్ ఆరోపించారు. ఒక బీసీ బిడ్డకు న్యాయం జరగకుండా అడ్డుకున్నారని, అయినా నిబంధనల ప్రకారం మరోసారి ఈ బిల్లును సభ ముందుకు తీసుకొచ్చామని తెలిపారు. ఫ్యాక్షన్ బాధిత కుటుంబానికి ప్రభుత్వ అండ ఉంటే, వారి జోలికి రావడానికి ప్రత్యర్థులు భయపడతారనే ఉద్దేశంతోనే ఈ చట్టం చేస్తున్నామని, ఇది ఒకరికి మేలు చేయడం కాదని, మొత్తం సమాజానికి మేలు చేసే బాధ్యత అని ఆయన అన్నారు.

గతాన్ని గుర్తుచేసిన లోకేశ్

రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాల చరిత్రను లోకేశ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. "1995లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక ఫ్యాక్షనిజంపై యుద్ధం ప్రకటించారు. కానీ, 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యాక తొలి రెండేళ్లలోనే రాష్ట్రవ్యాప్తంగా 164 మంది టీడీపీ కార్యకర్తలను కిరాతకంగా హత్య చేశారు. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో మారణహోమం సృష్టించారు. ఒక కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి వచ్చేలోపే మరో హత్య వార్త వినాల్సి వచ్చేది. ఆనాడు ఫ్యాక్షన్ బాధితుల పిల్లలు మళ్లీ అవే దారుల్లో పయనించకూడదని చంద్రబాబు హైదరాబాద్‌లో ఎన్టీఆర్ మోడల్ స్కూల్ ఏర్పాటు చేసి, వారిని సొంత బిడ్డల్లా చదివించారు. ఆ కుటుంబాలకు అండగా నిలిచారు" అని లోకేశ్ వివరించారు. ఈ బిల్లును సభ ఏకగ్రీవంగా ఆమోదించి, ఫ్యాక్షన్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి సహకరించాలని ఆయన సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

# భారత్‌కు రష్యా భరోసా గల్ఫ్ సంక్షోభం వేళ ఇంధన సాయానికి సిద్ధం

మొదటి పేజి తరువాయి

భారత్‌కు అవసరమైన అదనపు ఇంధనాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని మాస్కో భరోసా ఇచ్చింది. కీలకమైన హోర్ముజ్ జలసంధి మీదుగా రవాణా ప్రమాదకరంగా మారవచ్చన్న ఆందోళనల నేపథ్యంలో రష్యా ప్రకటన భారత్‌కు వ్యూహాత్మకంగా పెద్ద ఊరటనిచ్చింది. దేశంలో ఇంధన కొరత ఏర్పడవచ్చనే ఊహాగానాలపై కేంద్ర పెట్రోలియం శాఖ స్పష్టత ఇచ్చింది. ప్రస్తుతం దేశీయంగా 50 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఇందులో 25 రోజుల ముడిచమురు, మరో 25 రోజుల రిఫైన్డ్ ఉత్పత్తులు ఉన్నాయని తెలిపింది. స్వల్పకాలంలో సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ ధీమా వ్యక్తం చేశారు. పరిస్థితిని పర్యవేక్షించేందుకు 24 గంటల కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. సరఫరా పరంగా భరోసా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 80 డాలర్లు దాటింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ధరలు సుమారు 10 శాతం పెరిగాయి. ఇది భారత్ దిగుమతి బిల్లుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ పరిణామాలు దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు దారితీయవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు, విమాన ఇంధన (ఏటీఎఫ్) నిల్వలపై కూడా పౌర విమానయాన శాఖ ప్రత్యేకంగా దృష్టి సారించింది.

# 20 పాఠశాలలపై బాంబుల వర్షం..

మొదటి పేజి తరువాయి

దేశవ్యాప్తంగా సుమారు 20 విద్యాసంస్థలపై ఈ దాడులు జరిగాయని, మృతుల సంఖ్యను ఇరాన్ విద్యాశాఖ మంత్రి బుధవారం అధికారికంగా ధ్రువీకరించారు. ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. తరగతులు జరుగుతున్న సమయంలో ఈ దాడులు చోటుచేసుకోవడంతో మృతుల సంఖ్య భారీగా పెరిగింది. టెహ్రాన్‌తో పాటు ఇతర ప్రధాన నగరాల్లోని పాఠశాలల భవనాలు పేలుళ్ల ధాటికి కుప్పకూలాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. చెల్లాచెదురైన పుస్తకాలు, శిథిలాల మధ్య భయంతో చిన్నారులు పరుగులు తీస్తున్న దృశ్యాలు విషాదాన్ని నింపుతున్నాయి. పాఠశాలలపై దాడులు చేయడం అంతర్జాతీయ చట్టాల ప్రకారం 'యుద్ధ నేరం' అని ఇరాన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఇది చిన్నారులపై జరిగిన ఊచకోత అని విద్యాశాఖ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, సైనిక స్థావరాలను పాఠశాలల ముసుగులో నిర్వహిస్తున్నందువల్లే దాడులు చేయాల్సి వచ్చిందని ప్రత్యర్థి వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఘటనపై ఐక్యరాజ్యసమితి సహా పలు అంతర్జాతీయ సంస్థలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. మరోవైపు, ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ హెచ్చరించడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది.

# ఆలమట్టి ఎత్తుపై ఏపీ అభ్యంతరం.. కేంద్రం జోక్యం కోరిన డీకే శివకుమార్

పనులు కొనసాగేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆలమట్టి డ్యాం ఎత్తును 519 మీటర్ల నుంచి 524 మీటర్లకు పెంచేందుకు గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వొద్దని, భూసేకరణను నిలిపివేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని శివకుమార్ తెలిపారు. ఈ విషయంలో ఏపీ, మహారాష్ట్ర జోక్యం చేసుకోవడం సరికాదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రాజెక్టు కోసం 1.33 లక్షల ఎకరాల భూమిని సేకరించాలని తమ కేబినెట్ గత ఏడాది సెప్టెంబర్‌లోనే నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. 2010లోనే ట్రిబ్యునల్ ఆదేశాల ప్రకారం తమ వాటా నీటి వినియోగాన్ని 177 టీఎంసీల నుంచి 330 టీఎంసీలకు పెంచుకునేందుకు అనుమతి ఉందని శివకుమార్ వివరించారు. భూమి ధరలు పెరుగుతున్నందున తాము భూసేకరణ ప్రక్రియను ప్రారంభించామని, ఇది తమ రాష్ట్ర పరిధిలోనే జరుగుతోందని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే రూ.20,000 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ఏపీ సీఎం అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడని, ఆయన ఈ విధంగా ఎందుకు వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. మార్చి 10 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయని, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం కర్ణాటక ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పాక్ - ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఉద్రిక్తత మరింత తీవ్రతరం

పాకిస్థాన్ – ఆఫ్ఘనిస్థాన్ మధ్య గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలు ఇప్పుడు మరింత తీవ్ర రూపం దాల్చి, పెను విషాదాన్ని నింపుతున్నాయి. ఇరు దేశాల మధ్య జరుగుతున్న ఈ భీకర పోరు కారణంగా సరిహద్దు ప్రాంతాల్లోని వేలాది కుటుంబాలు చెల్లాచెదురై రోడ్డున పడ్డాయి. గత గురువారం నుంచి ప్రారంభమైన ఈ ఘర్షణలు ఇరు దేశాల సైనిక చర్యలతో మరింత దారుణంగా మారాయి. ఐక్యరాజ్యసమితి గణాంకాల ప్రకారం, ఆఫ్ఘనిస్థాన్‌లోని పలు ప్రాంతాల నుండి సుమారు 20,000 కుటుంబాలు ప్రాణభయంతో తమ ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వచ్చింది. ఈ హింసాత్మక ఘటనల్లో ఇప్పటివరకు కనీసం 42 మంది పౌరులు మరణించగా, వందకు పైగా ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. బాధితుల్లో చిన్నారులు కూడా ఉండటం తీవ్రంగా కలచివేస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో యుద్ధ వాతావరణం నెలకొనడంతో మానవతా సంక్షోభం ఏర్పడింది. ఇప్పటికే ఈ ప్రాంతాల్లోని ప్రజలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో, ఈ ప్రాంతాల్లో అత్యవసర ఆహార సరఫరా నిలిచిపోవడంతో సుమారు 1.6 లక్షల మంది ఆకలితో అలమటించే ప్రమాదం ఉందని ప్రపంచ ఆహార కార్యక్రమం హెచ్చరించింది. పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడులకు ప్రతిగా తాము దాడులు ప్రారంభించినట్లు ఆఫ్ఘన్ ప్రకటించగా, ఇస్లామాబాద్ సైతం వెనక్కి తగ్గకుండా కాబూల్, కాందహార్, వ్యూహాత్మక బాగ్రామ్ ఎయిర్ బేస్‌లను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడింది. ముఖ్యంగా కునార్ ప్రాంతంలో క్షిపణి దాడులు, భారీ ఆయుధాల మోతతో ప్రజలు భీతావహ స్థితిలో కాలం గడుపుతున్నారు. సైనిక పరంగా కూడా ఇరు దేశాలకు భారీ నష్టం వాటిల్లింది. ఆఫ్ఘన్ తన వైపు 25 మంది సైనికులు మరణించారని చెబుతూనే, సుమారు 150 మంది పాక్ సైనికులను మట్టుబెట్టినట్లు సంచలన ప్రకటన చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో, ఇరు దేశాల మధ్య రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత దిగజారే పరిస్థితి కనిపిస్తోంది.

# రాహుల్ గాంధీకి మంద కృష్ణ మాదిగ లేఖ

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజిక వర్గాన్ని రాజకీయంగా అణచివేస్తోందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ నుంచి మాదిగలకు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం లేకుండా చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు చెందిన మాదిగ సామాజిక వర్గ నేతకు కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించాలని మంద కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు. గత లోక్‌సభ ఎన్నికల్లో కూడా మాదిగలకు టికెట్లు ఇవ్వలేదని, ఫలితంగా ప్రస్తుతం పార్లమెంట్‌లో తెలంగాణ నుండి మాదిగల గొంతు వినిపించే వారే లేకుండా పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ఒక్క మాదిగ కూడా లేకపోవడం వారి పట్ల పార్టీకి ఉన్న వివక్షకు నిదర్శనమని మంద కృష్ణ విమర్శించారు. మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారే తప్ప, పదవుల్లో తగిన వాటా ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు.

# ఇవి మనిషి సృష్టించిన తీవ్ర విషాదాలు: కేటీఆర్

హైదరాబాద్: ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా జరుపుతున్న దాడులు తీవ్రరూపం దాల్చాయి. దక్షిణ ఇరాన్‌లోని మినాబ్ పట్టణంలో ఉన్న 'షజ్రే తయ్యెబా' బాలికల ప్రాథమిక పాఠశాలపై జరిగిన మిస్సైల్ దాడిలో 165 మంది విద్యార్థినులు మరణించారన్న వార్త ప్రపంచవ్యాప్తంగా విషాదం కలిగించింది. ఈ ఘటనపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల శిథిలాల కింద చిక్కుకుని మరణించిన ఆ 165 మంది బాలికల సామూహిక అంత్యక్రియలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. యుద్ధం వెనుక కారణాలు ఏవైనా, ఇలాంటి మారణహోమాలు మనిషి సృష్టించిన తీవ్ర విషాదాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధాలు రాబోయే తరాలకు కేవలం తీరని శోకాన్ని, వినాశనాన్ని మాత్రమే మిగుల్చుతాయని కేటీఆర్ హెచ్చరించారు.


# దేవుడంటే మా కుటుంబానికి అపారమైన గౌరవం... వైసీపీ నేతలకు సిగ్గుండాలి: మండలిలో నారా లోకేశ్ ఫైర్

అమరావతి: తిరుమల లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ అంశంపై చర్చ సందర్భంగా వైసీపీ సభ్యులు చేసిన ఆరోపణలపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దేవుడంటే తమ కుటుంబానికి అపారమైన గౌరవం ఉందని, రాజకీయ లబ్ధి కోసం దైవ కార్యాల్లో తాము ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని స్పష్టం చేశారు. కల్తీ జరిగిందని స్వయంగా దర్యాప్తు సంస్థలే చెబుతుంటే.. ఇంకా బుకాయించడానికి వైసీపీ నేతలకు సిగ్గుండాలని లోకేశ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. శాసనమండలిలో నెయ్యి కల్తీ అంశంపై చర్చ జరుగుతుండగా.. వైసీపీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీని ఉద్దేశించి కొన్ని ఆరోపణలు చేశారు. దీనిపై మంత్రి లోకేశ్ తక్షణం స్పందిస్తూ.. సభలో ఏదైనా ఆరోపణ చేయాలంటే కచ్చితమైన ఆధారాలతో రావాలని హితవు పలికారు. టెండర్ల ప్రక్రియలో నిబంధనల ప్రకారం ఎల్–1 (అత్యంత తక్కువ ధరకు కోట్ చేసిన వారు) వచ్చిన వారికే కాంట్రాక్టు దక్కుతుందని, ఎల్–3లో ఉన్నవారికి టెండర్లు రావని కనీస అవగాహన కూడా లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. కామన్ సెన్స్ తో ఆలోచిస్తే ఈ విషయం ఎవరికైనా అర్థమవుతుందని చురకలంటించారు. తమ కుటుంబానికి వెంకటేశ్వరస్వామి అంటే ఎంతో భక్తి అని లోకేశ్ ఉద్వేగంగా మాట్లాడారు. "గత పదేళ్లుగా నా కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా (మార్చి 21న) తిరుమలలో అన్నదానం చేస్తున్నాం. మాకు ప్రోటోకాల్ అర్హత ఉన్నప్పటికీ, నిబంధనలను గౌరవించి ఏనాడూ మహాద్వారం గుండా ఆలయంలోకి వెళ్లలేదు. సామాన్య భక్తుల్లాగే క్యూ కాంప్లెక్స్ ద్వారానే స్వామివారిని దర్శించుకున్న ఘనత మా కుటుంబానిది. కానీ మీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి కనీసం డిక్లరేషన్ పై సంతకం చేయడానికి కూడా ఇష్టపడలేదు. అలాంటి మీరు మా భక్తిని ప్రశ్నిస్తారా?" అని లోకేష్ నిలదీశారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందనే అంశంపై సీబీఐ ఛార్జిషీట్ లో చాలా స్పష్టంగా పేర్కొందని లోకేష్ సభ దృష్టికి తెచ్చారు. గతంలో టీటీడీ ఛైర్మన్ గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి కూడా కల్తీ జరిగిందని అంగీకరించిన విషయాన్ని గుర్తుచేశారు. మార్కెట్ లో స్వచ్ఛమైన నెయ్యి ధర ఎంత ఉందో గూగుల్ చేస్తే ఎవరికైనా తెలుస్తుందని, కానీ కేవలం రూ.300కే నెయ్యిని సప్లై చేయాలంటే కల్తీ చేయక తప్పదని విశ్లేషించారు. వైసీపీ హయాంలో జరిగిన ఈ అపచారాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఎదురుదాడి చేయడం దారుణమన్నారు. కల్తీ జరగలేదని చెప్పడానికి వైసీపీ నేతలకు సిగ్గుండాలని, కలియుగ దైవంతో ఆటలాడుకున్న మిమ్మల్ని ఆ దేవుడే వదిలిపెట్టడని మంత్రి లోకేశ్ హెచ్చరించారు.

# ఖఐఏఎస్, ఐపీఎస్‌లను బెదిరిస్తున్నారు ముఖ్యమంత్రిపై హరీశ్ రావు సంచలన ఆరోపణలు

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐఏఎస్, ఐపీఎస్‌లను బెదిరిస్తున్నారంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. కలెక్టర్ల సదస్సులో ఆయన బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రికి పరిపాలన చేయడం రావడం లేదని విమర్శించారు. ఐఏఎస్, ఐపీఎస్‌లను పదేపదే బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. రెండున్నరేళ్లలోనే ఐదుసార్లు భారీ ఎత్తున అధికారులను బదిలీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరచూ బదిలీలతో పాలన కుంటుపడుతోందని అన్నారు. పరిస్థితులను అర్థంచేసుకునే లోపే అధికారులను బదిలీ చేస్తున్నారని విమర్శించారు. జీహెచ్ఎంసీ కమిషనర్లు కూడా రెండున్నరేళ్లలో నలుగురు మారారని తెలిపారు. ముఖ్యమంత్రి లేదా మంత్రులకు నచ్చకపోతే ఆ అధికారులను వెంటనే బదిలీ చేస్తున్నారని ఆరోపించారు. కొందరికి పోస్టింగులు ఇచ్చి జాయిన్ చేసుకోవడం లేదని విమర్శించారు. త్వరలో కాంగ్రెస్ నేతల అవినీతిని, బినామీలను బయటపెడతామని హెచ్చరించారు.

# ఐపీఎల్‌లో సీఎస్‌కేకు విజిల్ వేస్తే ఎన్నికల్లో టీవీకే విజిల్‌కు ఓటేస్తారు: నటుడు విజయ్



అమరావతి: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు తనకు, తనను ప్రేమించే వారికి భావోద్వేగమని ప్రముఖ సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ అన్నారు. ఈసారి జరగబోయే ఎన్నికలు మిగతా పార్టీ వారికి సాధారణమే అన్నారు. తమకు మాత్రం ఒక భావోద్వేగమని వ్యాఖ్యానించారు. తంజావూరు జిల్లాలో జరిగిన బహిరంగ ర్యాలీలో పార్టీ మేనిఫెస్టోను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో ఢిల్లీ టీమ్ బీజేపీతో పాటు అన్ని జట్లను టీవీకే ఓడిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఐపీఎల్ క్రికెట్‌లో తమిళనాడు చెన్నై సూపర్ కింగ్స్‌కు విజిల్ వేస్తే ఈ ఎన్నికల్లో టీవీకే విజిల్ గుర్తు మారుమోగుతుందని అన్నారు. ప్రజలకు తనతో ఉన్న అనుబంధాన్ని ఎవరూ విడదీయలేరని అన్నారు. ఈ సందర్భంగా తాను అధికారంలోకి వస్తే ఏమేం చేస్తానో హామీలు ఇచ్చారు. రెండెకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న రైతు బిడ్డల ఉన్నత విద్యకు అయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. అయితే ఆ కుటుంబాల్లో ఏ ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం ఉండకూడదనే నిబంధనను కూడా ఆయన స్పష్టం చేశారు. ఉన్నత విద్య కోసం భారీగా ఖర్చు చేయలేని పేద కుటుంబాలకు సహకరించాలనేది తన ఉద్దేశమని చెప్పారు. మత్స్యకారుల కుటుంబాలకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


## ఈ నెల 6న జాబ్ మేళా నిర్వహణ ....

# జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

ఖమ్మం, మార్చి -04:లోకల్ గైడ్ :ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం మెడ్ ప్లస్ లో ఉద్యోగాలు కల్పించుటకు మార్చి 6న (శుక్రవారం) ఉదయం 10 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మెడ్ ప్లస్ హైదరాబాద్ లో ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు ఫార్మసీ (పిసిఐ) అర్హత గలవారు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 19 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని, అలాగే సిఎస్ఏ., జూనియర్ అసిస్టెంట్, ఆడిట్ అసిస్టెంట్ ఉద్యోగాలకు ఎస్సెస్సీ, ఇంటర్, ఏదేని డిగ్రీ అర్హత గలవారు అర్హులని, ఎంపికైన వారికి 12 వేల 756 నుండి 14 వేల 500 వరకు వేతనం ఉంటుందని తెలిపారు.మొత్తం 322 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు హైదరాబాద్ లో ఉంటాయని, ఉచిత వసతి కల్పించనున్నట్లు, ఆసక్తి అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

# సూచనల కంటే సలహాలే మేలు

### మార్గదర్శి వికాసాభివృద్ధి కార్యక్రమం (ఎండీపీ)లో స్పష్టీకరించిన నిపుణులు




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): విద్యార్థు(మెంటీ)లకు మార్గదర్శి (మెంటార్)గా వ్యవహరించే అధ్యాపకులు, వారికి సూచనలు ఇవ్వడం కంటే సలహా పూర్వకంగా చెప్పడమే మేలని నిపుణులు అభిప్రాయపడ్డారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల మెంటర్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ (ఎండీపీ) బుధవారం ఆరంభమైంది. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ పి.సరిత, డాక్టర్ రోజీనా మాథ్యూల నేతృత్వంలో, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ (జీసీజీసీ)లోని కౌన్సెలింగ్ అండ్ మెంటరింగ్ (సీసీ అండ్ ఎం) సీనియర్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి. ఉమాదేవి పర్యవేక్షణలో దీనిని నిర్వహిస్తున్నారు. గీతంలోని మార్గదర్శక పర్యావరణ వ్యవస్థను (మెంటరింగ్ ఎకోసిస్టమ్) బలోపేతం చేయడానికి ఈ శిక్షణను ఏర్పాటు చేయగా, మూడు ప్రాంగణాలకు చెందిన దాదాపు 210 మంది అధ్యాపకులు ఇందులో పాల్గొంటున్నారు. గతంలో, టాలెంట్ మెట్రిక్స్ సంస్థ సహకారంతో ఐదుసార్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, గీతం మూడు ప్రాంగణాలలోని దాదాపు 1400 అధ్యాపకులకు సమిష్టిగా శిక్షణ, సర్టిఫైడ్ మెంటర్లుగా గుర్తింపును ఇచ్చారు. 25 ఏళ్లకు పైగా అనుభవం కలిగిన మేనేజ్ మెంట్ కన్సల్టింగ్, టాలెండ్ ట్రాన్స్ ఫర్మేషన్ సంస్థ టాలెంట్ మెట్రిక్స్, అంచనా, అభివృద్ధి పద్ధతులలో లోతైన నైపుణ్యాన్ని గడిచింది. ఈ సంస్థ మనదేశమంతటా ప్రముఖ కార్పరేట్లతో భాగస్వామ్యం కలిగి ఉండడమే గాక, నాయకత్వ అభివృద్ధి, సామర్థ మెరుగుదలకు గణనీయంగా దోహదపడుతోంది. ప్రస్తుత శిక్షణ కార్యక్రమాన్ని అనుభవజ్ఞులైన నిపుణులు రవీంద్రనాథ్ మోక్షగుండం, శ్రీనివాస్ గొట్టుముక్కల నిర్వహిస్తున్నారు. మెంటరింగ్, నాయకత్వ అభివృద్ధి, సంస్థాగత పరివర్తనలో వీరికి మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. అధ్యాపక మార్గదర్శకులను అధునాతన మార్గదర్శక నైపుణ్యాలు, ప్రభావవంతమైన కమ్యూనికేషన్ వ్యూహాలు, విద్యార్థుల విద్యా, వృత్తిపరమైన, వ్యక్తిగత వృద్ధికి తోడ్పడే ఆచరణాత్మక సాధనాలతో సన్నద్ధం చేసేలా ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని రూపొందించారు. గీతం మెంటర్ కోఆర్డినేటర్లు డాక్టర్ విష్ణు నందిమల్ల, డాక్టర్ ఎం.విన్యాస్, డాక్టర్ వి.బి.తుషార్, డాక్టర్ బి.జ్యోతి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ జి.వి.రమ్య ఈ ఎండీపీని సమన్వయం చేస్తున్నారు. ఇటువంటి నిర్మాణాత్మక చొరవల ద్వారా, గీతం అధ్యాపకులను ప్రభావవంతమైన మార్గ దర్శకులుగా తీర్చిదిద్దడం ద్వారా సమగ్ర విద్యార్థి అభివృద్ధికి తన నిబద్ధతను బలోపేతం చేస్తూనే ఉంది.

## పేకాట స్థావరంపై ఎస్ఓటీ దాడి..ఐదుగురు అరెస్ట్




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి. కృష్ణ): కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు ఆదిత్యనగర్ అడ్డగుట్టలోని ఓ ప్రైవేట్ లగ్జరీ స్టే ఇన్ గదిపై ఆకస్మిక దాడి నిర్వహించారు. గదిలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని, తదుపరి చట్టపరమైన చర్యల కోసం కేపీహెచ్‌బీ పోలీసులకు అప్పగించారు. అరెస్టైన వారిలో దేవలరాజు వెంకట శేష చలం (48), పార్వతనేని వీరభద్రరావు (47), పెద్దినేని పవన్ కుమార్ (36), ఓబిలినేని గణేష్ (36), పార్వతనేని రాంబాబు (45) ఉన్నారు. వారి వద్ద నుంచి రూ.39,010 నగదు, ఐదు మొబైల్ ఫోన్లు, ఆరు సెట్‌ల పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తి విలువ సుమారు రూ.89,010గా పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## హోలీ శుభాకాంక్షలతో హరీష్ రావును కలిసిన

-శత చండీ యాగ మహోత్సవానికి ఆహ్వానం అందజేసిన..మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని బుధవారం వారి నివాసంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హోలీ పండుగను పురస్కరించు కుని హరీష్ రావుకి వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీరంగూడ గుట్టపై ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించనున్న “శ్రీ వారాహీ సహిత శత చండీ యాగ మహోత్సవం”కు సంబంధించిన ఆహ్వాన పత్రికను హరీష్ రావుకు అందజేశారు. ఈ యాగం 2026 మార్చి 7, 8 తేదీలలో




(శనివారం,ఆదివారం) నిర్వహించనున్నారు. జై భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, రమ్యరాజు దంపతుల సమన్వయంతో లోక కల్యాణార్థం ఈ శత చండీ హోమం నిర్వహించనున్నారు. ఈ భక్తిపూర్వక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని పాండురంగారెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, ఇతర నాయకులు హరీష్ రావుని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజిలి రాజు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కేపీహెచ్‌బీ పరిధిలో రెండు స్పా సెంటర్లపై ఆకస్మిక దాడులు

-20 మంది అదుపులోకి పోలీసులు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు స్పా సెంటర్లపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ విషయాన్ని ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ప్రత్యేక బృందాలతో సమన్వయం చేసి తనిఖీలు చేపట్టగా, పలు నిబంధనల ఉల్లంఘనలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. అనుమతుల నిబంధనలు పాటించకపోవడం, రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడం, అనుమానాస్పద కార్యకలాపాలు నిర్వహించడం వంటి అంశాలపై రెండు వేర్వేరు కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. దాడుల సందర్భంగా స్పా సెంటర్లలో ఉన్న మొత్తం 20 మందిని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన వారిలో నిర్వాహకులు, సిబ్బంది, కస్టమర్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. విచారణ అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్పా సెంటర్లు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, లైసెన్సింగ్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు.

## శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో

### -ఘనంగా వార్షికోత్సవాలు పూర్తి..చైర్మన్ పోల కోటేశ్వర రావు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): స్థానికంగా ఉన్న శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వార్షికోత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, చండి హోమం, శివ కళ్యాణం వంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల భాగంగా సుమారు 800 మంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమాల నిర్వహణలో ఆలయ చైర్మన్ పొల కోటేశ్వర రావు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, సమన్వయంతో పనిచేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి, భక్తి గీతాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించ బడటం విశేషం. ఈ ఉత్సవాలు భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంతో పాటు సమాజ ఐక్యతకు వేదికగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కుటుంబతో పాటు వైశ్య సంగమ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మరుగుదొడ్లు, ప్రహరీ గోడల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ కె. హైమావతి




సిద్దిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ) సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మాణంలో ఉన్న పనులు మరియు ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులపై జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాలలో వీ+చీ=జు+జూ కింద చేపట్టిన అంగన్‌వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, సబ్ సెంటర్లు, గ్రామ మహిళా సమాఖ్య భవనాలు, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ గోదాములు, సీసీ రోడ్లు, పాఠశాలల ప్రహరీ గోడలు మరియు మరుగుదొడ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు.అన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు మరియు ప్రహరీ గోడల నిర్మాణాన్ని మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేసిన ఈజీఎస్ పనులను పూర్తి చేసి నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాబోయే 15 రోజులు అత్యంత కీలకమని, నిర్మాణ పనులను ప్రణాళిక ప్రకారం రోజు వారీగా పురోగతి సాధిస్తూ పూర్తి చేయాలని తెలిపారు. నిర్మాణం పూర్తైన వెంటనే మాస్టర్ జెనరేట్ చేసి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు.ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం, మండలం, గ్రామం వారీగా ప్రారంభాలకు సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పంచాయతీరాజ్ ఈఈ చిరంజీవి, ఏఈలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## హోలీ సందర్భంగా బోయినపల్లిలో గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ వేడుకలకు మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొనడం జరిగింది

ఈ వేడుకలలో జాలిగం రాకేష్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



కుత్బుల్లాపూర్ మార్చి 03 (లోకల్ గైడ్ ప్రతినిధి)హోలీ సందర్భంగా బోయిన్పల్లి టీంకు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ వేడుకలకు మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్యే మల్లారెడ్డి కలిసి ఆనందంగా పాల్గొనడం జరిగింది రంగుల పండుగ హోలీ ప్రజల అందరి మధ్య స్నేహం, ఐక్యత, సోదరభావాన్ని మరింత బలపరుస్తుంది. బోయిన్పల్లి టీమ్ చూపిన ఉత్సాహం అభినందనీయం. సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు సీనియర్ పార్టీ నాయకులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు జాలిగం రాకేష్ బిఆర్ఎస్ నాయకులు కుత్బుల్లాపూర్ పాల్గొన్నారు

## చేనేత అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

సిద్దిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ)మార్చి 04: సంత్ కబీర్ / జాతీయ చేనేత అవార్డ్స్2026 కోసం చేనేత కళాకారులు మరియు డిజైనర్ల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చేనేత జౌళి శాఖ అధికారులు తెలిపారు. ఆసక్తి గల అర్హులైన చేనేత నిపుణులు ఈ నెల 23వ తేదీ వరకు సిద్దిపేటలోని చేనేత జౌళి శాఖ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు వారు స్వయంగా మగ్గంపై తయారు చేసిన పూర్తి వస్త్రాన్ని నమూనాగా సమర్పించాలని తెలిపారు. ఇతరుల నుండి కొనుగోలు చేసిన వస్త్రాలు స్వీకరించబడవని అధికారులు స్పష్టం చేశారు.

## దేశ భద్రత కోసం నిరంతరం పోరాడే సైనికులకు వందనాలు

-జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు

-తెలిపిన శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు..పార్ నంది శ్రీకాంత్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దులలో కాపలా కాస్తున్న సైనికుల సేవలు అపారమని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పార్ నంది శ్రీకాంత్ పేర్కొన్నారు. నేడు జరుపుకుంటున్న జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా దేశ సైనికులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశం ప్రశాంతంగా, సురక్షితంగా ఉండటానికి మన సైనికుల త్యాగం, కర్తవ్యనిష్ఠ ప్రధాన కారణమని అన్నారు. మంచు కొండలలోనూ, ఎడారి ప్రాంతాల లోను, సముద్ర సరిహద్దుల లోను ఎలాంటి ప్రతికూల పరిస్థితులైనా ఎదుర్కొంటూ దేశాన్ని కాపాడుతున్న సైనికుల ధైర్యసాహసాలు ప్రతి భారతీయుడికి ఆదర్శమని తెలిపారు. సైనికుల కుటుంబాల త్యాగాన్ని కూడా గుర్తుచేస్తూ, వారి సేవలకు దేశం



ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని అన్నారు. యువత దేశభక్తి భావంతో ముందుకు సాగాలని, సైన్యంలో చేరి దేశసేవ చేయాలనే లక్ష్యంతో కృషి చేయాలని పార్ నంది శ్రీకాంత్ పిలుపునిచ్చారు. దేశ భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న సైనికులకు జాతీయ భద్రతా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలు చిరస్మరణీయమని ఆయన అన్నారు.

# ఆదర్శ ప్రజాప్రతినిధి మంచి కమ్యూనిస్టు చిన్నక్క

# సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

### 6 వ వర్ధంతి సందర్భంగా జెండా ఆవిష్కరించిన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్



చర్ల : లోకల్ గైడ్ : మాజీ వైస్ ఎంపీపీ, సీపీఎం మండల కమిటీ సభ్యురాలు, అమరజీవి కుంజ చిన్నక్క ఆశయాల సాధనకు ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం కుంజ చిన్నక్క 6 వ వర్ధంతి ఆర్ కొత్తగూడెం సెంటర్లో కారం నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు కుంజ చిన్నక్క స్మారక స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుంజ చిన్నక్క సీపీఎం పార్టీ నిర్వహించిన అనేక ప్రజా పోరాటాల్లో క్రియాశీలక పాత్ర పోషించారన్నారని, పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశారని అన్నారు. ఆర్ కొత్తగూడెం ఎంపీటీసీగా గెలుపొంది, చర్ల మండల ఉపాధ్యక్షురాలుగా, ఆదర్శవంతంగా, నీతి, నిజాయితీగా, ప్రజా సేవ చేసిన గొప్ప నాయకురాలని ఆయన కొనియాడారు. చిన్ననాటి నుంచి చిన్నక్కకు సీపీఎం పార్టీ పట్ల అమితమైన ప్రేమ, గౌరవం ఉండేదన్నారు. డబ్బుకు, పదవులకు లొంగని క్రమశిక్షణ కలిగిన నాయకురాలని, అనారోగ్యంతో ఆమెను కోల్పోవడం పార్టీకి, కుటుంబానికి తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. ఆమె మరణించినా చిన్నక్క ఆశయాలు అజరామరమని, ఆమె చూపిన మార్గంలో ఉద్యమాలు నిర్వహిండమే చిన్నక్కకిచ్చే ఘన నివాళి అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ గ్రామ, గ్రామాన ఆందోళనలు, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికులకు, రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదలందరికీ వ్యతిరేకంగా కొత్త చట్టాలను తీసుకువచ్చిందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని, నూతన విద్యుత్ చట్టాన్ని తీసుకువచ్చి ప్రజలపై భారాలు మోపుతుందన్నారని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఏకపక్షంగా రద్దు చేసి, కొత్తగా వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ (వీబీ జీ రామ్ జ) తీసుకు వచ్చిందని విమర్శించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కొత్త చట్టాలను కార్పోరేట్ల ప్రయోజనం కోసం తీసుకు వచ్చిందని విమర్శించారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని కేంద్ర కమిటీ పిలునిచ్చిందని, కార్యకర్తలంతా గ్రామాల్లో పర్యటించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా కనీస మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు కారం నరేష్, దొడ్డి హరినాగవర్మ, పొడుపుగంటి సమ్మక్క, బీ నవీన్, బందెల చంటి, వరలక్ష్మి, షారోని, అఖిల్, శ్వేత, కుంజ వెంకటేశ్వర్లు, మూర్తి, శ్యామల వెంకటేశ్వర్లు, కట్టం స్పందన తదితరులు పాల్గొన్నారు.

## కోటకొండ డబుల్ రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం ఎందుకు...?

అవస్థలు పడుతున్న వాహనదారులు వెంటనే పూర్తిచేయాలనీ డిమాండ్



నారాయణపేట మార్చి 4(లోకల్ గైడ్ తెలంగాణ) నారాయణపేట మండలం అప్పకి పల్లి నుండి కోయిల కొండ కు వెంటనే డబుల్ రోడ్డు పనులు ఏళ్ళు గడుస్తున్నా పూర్తి చేయక పోవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దాదాపు 4 ఏళ్లు అవుతున్నా ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఈ రోడ్డు 20 22 - 23 సంవత్సరంలో మంజూరు అయింది.అట్టి రోడ్డు పనుల్లో బొమ్మను పాడ్ నుండి బోయిలపల్లి వరకు రోడ్డు పనులు ఆపివేశారు. అలాగే కోట కొండ గ్రామ శివారులో ఫారెస్ట్ పర్మిషన్ రాలేదని పనులు కూడా నిలిపివేశారనీ తెలిపారు. అదేవిధంగా కోట కొండ గ్రామంలో కూడా ఎలాంటి రోడ్డు పని ఇంతవరకు ప్రారంభించలేదు. పనులు ఆపడం వలన రోడ్డుపై వెళ్ళే ప్రజలకు దుమ్ము , ధూళి తో పాటు ప్రయాణం నరక ప్రాయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు వైద్యం కోసం వెళ్ళడా నికి , అంబులెన్సు కూడా గ్రామాలకు రావడానికి ఎంతో ఇబ్బంది పడుతున్నారు. గత వర్షాకాలంలో రోడ్డు బుర దమ యమయ్యి బస్సులు రాక నారాయణ పేటకు వెళ్లే విద్యా ర్థులకు ఎంతో ఇబ్బంది పడ్డా రని వాపోతున్నారు .రోడ్డు పనులు వెంటనే పూర్తిచేయా లని చాలా సార్లు గ్రామస్తులు వివిధ పార్టీలు ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేయడం జరిగింది. ఇదే విషయమై కలెక్టర్,ఎమ్మెల్యే లకు ఎన్నిసార్లు తెలియ జేసిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని నేటికి ఎలాం టి పురోగతి లేదని అంటు న్నారు. కోటకొండ డబుల్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించి రోడ్డు ను పూర్తి చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని అప్రాంత ప్రజలు, వాహన దారులుహెచ్చరిస్తున్నారు.

## అధికారులు,పాలకుల నిర్లక్ష్యం తగదు.
## బిజెపి జిల్లా నాయకులు శ్రీనివాసులు

నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి నుంచి కోయిలకొండ వరకు జరుగుతున్న డబుల్ రోడ్డు నిర్మాణంలో అధికారులు,పాలకుల నిర్లక్ష్యం తగదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాసులు అన్నారు.కొన్నేళ్లుగా అధికారులకు పాలకులకు అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యం లో వినతులు చేస్తున్నా పట్టించుకోక పోవడం విచారకరం అన్నారు.అదే రోడ్డు పై బైఠాయించి ధర్నాలు , రాస్తారోకోలు నిర్వహిస్తామని, నిర్వహిస్తా మని హెచ్చరించారు.

## ఉల్లాసంగాజడ్జిలు,న్యాయవాదుల హోలీ సంబరాలు



నారాయణపేట మార్చి 4(లోకల్ గైడ్)నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా కోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులు,సీనియర్ సివిల్ జడ్జి వింద్యానాయక్ , ఎ డీజే లకు శుభాకాంక్షలు తెలిపి రంగులు పోశారు.అలాగే జడ్జిలు న్యాయవాదులకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం న్యాయవాదులు నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకుని మిఠాయిలు పంచుకోన్నారు.అందరి జీవి తాల్లో వసంతం రావాలని ఆకాంక్షించారు.ఈ ఉత్సవా లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులంతా ఉత్సా హంగా పాల్గొన్నారు.

## హోలీ ఉత్సవాల్లో జిల్లా ఎస్పీ



నారాయణపేట మార్చి 4(లోకల్ గైడ్)హోలీ పండుగ ఉత్సవాల్లో బుధవారం నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఉత్సాహంగా పాల్గొన్నారు.హోలీ పండుగ సందర్భంగా ఇస్కాన్ (హరే రామ హరే కృష్ణ) పూజారి అడ్మిద్ నరసింహ దాస్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ ను మర్యాదపూర్వకం గా కలసి, కలర్తో బొట్టు పెట్టి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.ఎస్పీ పూజారికి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా హోలీ పండుగను జరుపుకుంటా మని హోలీ పండుగను శాంతి, సామరస్యాల ప్రతీకగా భావించి ప్రతి ఒక్కరూ ఆనం దంగా, సురక్షితంగా జరుపు కోవాలని సూచించారు. సహజ సిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని, రసాయనిక రంగులను దూరంగా ఉంచాలని తెలిపారు. పండుగ సంద ర్భంగా ఎవరూ అనవ సరంగా ఇబ్బందులకు గురికాకుండా పరస్పర గౌరవంతో వ్యవ హరించాలని కోరారు.

## అప్పిరెడ్డిపల్లిలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్య లు



నారాయణపేట మార్చి 4(లోకల్ గైడ్)నారాయణపేట మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామం వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా పంచాయితీ పాలకవర్గం సర్పంచ్.పి.వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు చర్యలుతీసుకుంటున్నారు.అందులో భాగంగా బుధవా రం ప్రభుత్వ పాఠశాల, గ్రామంలోని వివిధ వార్డులలో నెలకొన్న నీటి సమస్యను తీర్చుటకై గ్రామ సర్పంచ్ పోలీస్ వెంకటరెడ్డితో పాటు వార్డు మెంబర్లు రాజమూర్ అంజి,జుట్టు బాలకిష్టప్ప,బల్ల అనిల్ గ్రామంలో పాడైపో యిన చేతిపంపులు, మోటార్ల ను మరమ్మతు చేయించారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాల లో ఉన్నటువంటి చేతిపంపు బోరు పాడవడం వల్ల అక్కడు న్న విద్యార్థులకు నీళ్ల ఇబ్బం ది ఉండడంవల్ల బోరు బాగు చేయించి సమస్య పరిష్క రించారు. ముఖ్యంగా గత కొన్ని నెలల నుండి ఏడవ వార్డులో నీటి సమస్య ప్రధానంగా ఉండడం వలన వార్డు మెంబర్ రాజమూరు అంజి గ్రామ సర్పంచ్ పోలీస్ వెంకట్ రెడ్డి కృషితో నూతన కనెక్షన్ ఇప్పించి నేటి సరఫరా అయ్యేటట్టు చేయడం జరిగింది.ఏడవ వార్డు సభ్యు లు రాజమూర్ అంజి మాట్లా డుతూ తనపై నమ్మకంతో వార్డు సభ్యునిగా గెలిపించిన ప్రజలకొరకై అహర్నిశలు పని చేస్తానని,వార్డు అభివృద్ధి కొరకై గ్రామ సర్పంచ్ వార్డు సభ్యుల సహకారంతో ఎల్ల వేళల కృషి చేస్తానని, వార్డు లో నెలకొన్న వివిధ సమస్య లను ఒకొక్కటి పరిష్క రిస్తామని అన్నారు.అలాగే గ్రామంలో ఏ రకమైన సమ స్యలైనా సరే గ్రామ ప్రజల సహకారంతో అందరం కలిసికట్టుగా పనిచేసి అప్పిరెడ్డిపల్లి గ్రామ అభి వృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని సర్పంచ్ పోలీస్ వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ బొంబాయి అంజిలమ్మ హనుమంతు,వార్డు సభ్యులు రాజమూర్ అంజి, జుట్టు బాలకిష్టప్ప,బల్ల అనిల్ అన్నారు.

## మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన బిప్రగతి ప్రణాళిక

### జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు
### అదనపు కలెక్టర్ ఫణీందర్ రెడ్డి




నారాయణపేట మార్చి 4(లోకల్ గైడ్):జిల్లాలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఫణీందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తారని, 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న కార్య క్రమాలపై బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణిందర్ రెడ్డి వివరించారు. బుధవారం కలెక్టరేట్ విసి హాల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ మార్చి 6 నుండి జూన్ 12 వరకు జరిగే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. ఈనెల 6 నుండి 15 వరకు అన్ని మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలలో శానిటేషన్ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాలకు నిర్వహణపై కమిషనర్ చైర్మన్ వైస్ చైర్మన్, సర్పంచ్ ,కౌన్సిలర్లు పాల్గొంటారని తెలిపారు. అలాగే ఫైల్స్ డిస్పోజల్ ఫైల్స్ క్లియరెన్స్ చేయాలన్నారు. మార్చ్ 16 నుండి 31 వరకు ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయాలన్నారు. జూన్ 2 వరకు ఇందిరమ్మ గృహ ప్రవేశాలు పూర్తి చేయాల న్నారు. ప్రతి మండలంలో ఒక మోడల్ హౌస్ నిర్మించాల న్నారు. విద్యుత్ శాఖ వారు సోలార్ ఎనర్జీ కార్యాలయా లలో స్కూళ్లలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకో వాలన్నారు. పోలీసు రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్, అలైవ్ కార్యక్రమాలు ఏప్రిల్ 13 నుండి 18 వరకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు. సంక్షేమ శాఖ వారు ఏప్రిల్ 20 నుండి 24 వరకు వారి కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ వారు నాలుగు మే నుండి 9 వరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఇతర పనులను చూడాలన్నారు. సంక్షేమ శాఖ మహిళలు అంగన్వాడి తదితర కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలె క్టర్ రెవిన్యూ శ్రీను జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే చట్టప్రకారం కఠిన చర్యలు: ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య



నారాయణపేట మార్చి 4:(లోకల్ గైడ్)జిల్లాలో మైనర్లు వాహనా లు నడపడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీ కృష్ణ చైతన్య హెచ్చరించారు. మైనర్లు వాహ నాలు నడిపితే రోడ్డు ప్రమాదా లు జరుగుతాయని, మైనర్లు వాహనాలు నడుపుతూ త్రిబుల్ రైడింగ్ నేపథ్యంలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపా రు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ 18 సంవత్స రాలు నిండక ముందే ద్విచక్ర వాహనాలు లేదా నాలుగు చక్రాల వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. మైనర్లు వాహనా లు నడిపితే కేవలం వారిపైనే కాకుండా తల్లిదండ్రులు, వాహన యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మోటార్ వాహనాల చట్టం ప్రకారం మైనర్ వాహనం నడిపితే వాహన యజమానికి భారీ జరిమానా విధించబ డుతుంది.సంబంధిత తల్లి దండ్రులు,గార్డియన్లపై కేసులు నమోదు చేయబడతాయనీ హెచ్చరించారు.వాహన రిజిస్ట్రేషన్ రద్దు చేయడం వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు.మైనర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ పొందడంపై నిర్దిష్ట కాలం పాటు అనర్హత విధించబ డుతుంది.యువత తాత్కా లిక ఉత్సాహంతో, సరైన అనుభవం లేకుండా వాహ నాలు నడపడం, త్రిబుల్ రైడింగ్ లో రాష్ గా వాహ నాలు నడపడం వల్ల ప్రాణ నష్టం, తీవ్ర గాయాలు సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమా లను కచ్చితంగా పాటించా లని సూచించారు. తల్లి దండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మైనర్ డ్రైవింగ్‌ను ప్రోత్స హించకూడదని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు కూడా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు.జిల్లాలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి తనిఖీలు చేపడతామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య స్పష్టం చేశారు.


## ‘మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్‘ సేవలు అజరామరం

### సామాజిక సేవా కార్యక్రమాలకు ఆర్యవైశ్యులే మార్గదర్శి
### రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ కిట్ల పంపిణి అభినందనీయం
### యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి. హమీద్ షేక్



మిర్యాలగూడ మార్చి 4 (లోకల్ గైడ్ తెలంగాణ) మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సేవలు అజరామరం అని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు ఆర్యవైశ్యులే మార్గదర్శి అని కొనియాడారు. రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు హమీద్ షేక్ చేతుల మీదుగా రైస్ మిల్లర్లు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మానవత్వానికి, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారని కొనియాడారు. సర్వమత సమానత్వాన్నీ, సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రతి ఏడాది పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలకు తమ వంతుగా సాయమందిస్తున్నారని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేసి ఆదుకున్నారని అన్నారు. విపత్కర పరిస్థితుల్లో సహృద్భావంతో, సేవానిరతితో అనేక మంది యువతలో ఆర్యవైశ్యులు స్ఫూర్తి నింపారని అన్నారు. తాజాగా, పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారని చెప్పారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పాలకమండలి తరఫున హమీద్ షేక్ ముస్లిం సోదరసోదరీమణులకు పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. భక్తి శ్రద్ధలతో ప్రతీ ఒక్కరూ నెలరోజుల పాటు రంజాన్ ఉపవాస దీక్షలను చేపట్టాలని, ప్రపంచ శాంతి కోసం అల్లాను ప్రార్థించాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకు శక్తివంచన లేకుండా సాయం అందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్నారైలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని హమీద్ షేక్ పిలుపునిచ్చారు. రంజాన్ కిట్ల పంపిణీ అనంతరం తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోళ్ళరామ్ శేఖర్, కార్యదర్శి బాబీ, పోలిశెట్టి ధనుంజయ, కోశాధికారి గందె రాముకు హమీద్ షేక్ హార్ధిక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రషీద్, ముర్తుజా, హాజీ, తదితరులు పాల్గొన్నారు.

## కొండపాక పిహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సిద్ధిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ) కొండపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్, ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించి పిహెచ్‌సీ పరిధిలోని గ్రామాల సబ్‌సెంటర్లలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. మెడికల్ ఆఫీసర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు సమయపాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని, ఆసుపత్రిలో మందులు మరియు వైద్య పరికరాలు అందుబాటులో ఉంచి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## కేజీబీవీలో భోజన నాణ్యతపై కలెక్టర్ ఆగ్రహం



సిద్ధిపేట జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ తెలంగాణ) కొమురవెల్లి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను పరిశీలించారు. భాగార అన్నం, ఆలుగడ్డ, టమాటా గుడ్డు, సాంబారు, పెరుగు వంటలను తనిఖీ చేసిన కలెక్టర్ భోజనం నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం



చేశారు. భాగార అన్నం వాసనగా, రుచికరంగా లేకపోవడం, ఆలుగడ్డ కూర పలచగా ఉండడంపై వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెను ప్రకారం వండకుండా నిర్లక్ష్యంగా వంటలు చేయడం సరికాదని హెచ్చరించారు.మెను పాటించినప్పటికీ వంట నాణ్యతగా చేయకపోవడంపై ఎస్ఓపై చర్యలు తీసుకోవాలని డీఈఓకు ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి చదువుల గురించి ఆరా తీశారు. గణిత సబ్జెక్ట్‌లో అదనపు తరగతులు నిర్వహిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు.గణితాన్ని సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాలని, అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యాలయంలో భోజనం, ఆరోగ్యం, వసతి, చదువు విషయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## హోలీ పండుగను ఘనంగా జరుపుకున్న బీజేపీ శేరిలింగంపల్లి..ఇంఛార్జి రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ మసీద్ బండ కార్యాలయంలో హోలీ సంబరాలను. ఈ కార్యక్రమంలో మియాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్ల నాయకులు, మసీద్ బండ గ్రామ మహిళలు, జిహెచ్ఎంసి కార్మికులు పాల్గొని రంగులు చల్లి ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ..వసంత ఋతువుకు స్వాగతం పలికే రంగుల పండుగే హోలీ అని తెలిపారు. చెడుపై మంచికి సంకేతంగా నిలిచే ఈ పండుగ సమతా, మమతలకు ప్రతీకమని అన్నారు. పేద-పెద్ద తారతమ్యాలు లేకుండా, కులమత భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఆనందాలు పంచుకునే పండుగ హోలీ అని పేర్కొన్నారు. ఈ హోలీ పండుగ తెలంగాణ రాష్ట్రం, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరి జీవితాలశ్రీశీ సుఖశాంతులు, ఐశ్వర్యం, సంతోషాలు నింపాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమణయ్య, సత్యనారాయణ రాజు, గుండె గణేష్ ముదిరాజ్, విష్ణుదత్, రాజు ముదిరాజ్, దేవేందర్ రావు, శ్రీను, శ్రీనివాస్ యాదవ్, రాము, అమర్నాథ్ రెడ్డి, కమలేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## విధేయతకు దక్కనున్న అరుదైన గౌరవం? కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ పాషాకు కో ఆప్షన్!



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : రాజకీయాల్లో పదవుల కంటే పార్టీ సిద్ధాంతాలకు, నాయకత్వ నమ్మకానికి విలువ ఇచ్చే నాయకులు అరుదుగా ఉంటారు. ఆ కోవకే చెందుతారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ పాషా. అధికారం ఉన్నా లేకపోయినా, కష్టకాలంలో పార్టీ జెండాను భుజాన మోసిన ఆయన, ఇప్పుడు అశ్వారావుపేట మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యునిగా బాధ్యతలు స్వీకరించేందుకు అర్హత కలిగిన బలమైన అభ్యర్థిగా నిలుస్తున్నారు. త్యాగం, క్రమశిక్షణ, గెలుపు గుర్రం!గత మున్సిపల్ ఎన్నికల్లో 10వ వార్డు నుండి పోటీ చేయాలని షేక్ పాషా ఆశించినప్పటికీ, పార్టీ ప్రయోజనాల దృష్ట్యా, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సూచన మేరకు తన అభ్యర్థిత్వాన్ని వెనక్కి తీసుకున్నారు. టికెట్ దక్కలేదన్న అసంతృప్తిని ప్రదర్శించకుండా, పార్టీ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా 11వ వార్డు ఇంచార్జ్ బాధ్యతలను స్వీకరించారు. అంతేకాకుండా, 11వ వార్డు అభ్యర్థి నార్లపాటి మహేష్ విజయం కోసం అహర్నిశలు శ్రమించి, 206 ఓట్ల భారీ మెజారిటీతో ఆయన గెలుపులో కీలక పాత్ర పోషించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ నుంచి మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యునిగా గెలుపొందిన పాషా, ఐదేళ్ల పాటు పాలకపక్షాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ గళం వినిపించారు. కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన ప్రతి ఉద్యమంలోనూ ముందుండి, పార్టీ ఉనికిని చాటారు. అశ్వారావుపేట రాజకీయాల్లో ఆయనకున్న పట్టు, ఐదేళ్ల కో-ఆప్షన్ సభ్యునిగా ఉన్న అనుభవం మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని స్థానిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎంపికలో తనకు అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మొగళ్లపు చెన్నకేశవరావు సమక్షంలో ఇచ్చిన మాట ప్రకారం పాషాకు అశ్వారావుపేట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నిక కానున్నట్లు తెలుస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నాయకత్వంలో నిజాయితీగా పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట ఇస్తే మడమ తిప్పరని కార్యకర్తలు భావిస్తున్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో ఇద్దరు కో-ఆప్షన్ సభ్యులకు అవకాశం ఉండగా ముస్లిం కోఆప్షన్ సభ్యులుగా షేక్ పాషాకు అరుదైన అవకాశం దక్కనుంది. ఏది ఏమైనా, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసిన పాషా వంటి నాయకులకు అవకాశం రావడం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన.. అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హోలీ పండుగ సందర్భంగా రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆనందంగా, ఐశ్వర్యాలతో జీవిస్తూ దేశ సార్వభౌమత్వం, అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కెమికల్స్‌తో తయారైన రంగులు కాకుండా సహజ రంగులతో హోలీ పండుగను జరుపు కోవాలని, పర్యావరణాన్ని కాపాడుతూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ స్నేహభావంతో, ఆనందోత్సాహా లతో హోలీ వేడుకలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ పాల్గొని రాష్ట్ర ప్రజలందరికీ రంగుల హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిన్నారి పుట్టినరోజు వేడుకలలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామానికి చెందిన పానుగంటి వేణుబాబు, సాహిత్య దంపతుల కుమారుడు లక్ష్మశ్రీ సాత్విక్ మొదటి పుట్టినరోజు వేడుకలు వినాయకపురం చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి సన్నిధానంలో అత్యంత అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకన్నబాబు, నాయకులు కాసాని పద్మ, చంద్రమోహన్ దంపతులు, వగెల పూజ, సోయం వీరభద్రం, డాక్టర్ భూక్యా ప్రసాద్, మండల మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, టౌన్ ప్రెసిడెంట్ సంపూర్ణ హాజరై చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు వేదాంతపురం మాజీ సర్పంచ్ ప్రసాద్, గుడవర్తి వెంకటేశ్వరావు, బిర్రం వెంకటేశ్వర్లు, చెన్నంశెట్టి లక్ష్మీనరసయ్య, మోటూరి మోహన్, బొల్లుకొండ చెన్నారావు, సత్యనారాయణ, కొనకళ్ళ శ్రీనివాస్, పానుగంటి చెన్నకేశవులు, నాగుల సాయి, జీవనరావు, నవీన్, పానుగంటి లక్ష్మణరావు, శ్రీకాంత్, జుజ్జురి సాయి తదితరులు పాల్గొని వేడుకలో సందడి చేశారు.

## హోలీ సందర్భంగా డాక్టర్ కూరపాట ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ వేడుకలు....

ఖమ్మం అర్బన్ లాకారం ఎన్టీఆర్ పార్క్ నందు హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించినారు..



ఖమ్మం మార్చి 04 (లోకల్ గైడ్):హోలీ సందర్భంగా ఈరోజు ట్యాంక్ బండి పై ఉన్న ఎన్టీఆర్ పార్క్ నందు హోలీ ఈవెంట్ ఘనంగా యువతి యువకులు వివిధ కాలేజీ నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు అలాగే వారి యొక్క పేరెంట్స్ కుటుంబ సభ్యులు ఈ హోలీ ను ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు..ఈవెంట్లో పిల్లల బ్రేక్ డాన్స్ తో గంతులు డ్యాన్స్ లు చేసినారు..అలాగే వెంకన్న కూడా డాన్సులతో స్టేజి దద్దరిలేటట్టు వేసినారు అలాగా పల్లారోజులేనా కార్పొరేటర్ పాల్గొన్నారు..విద్యార్థి విద్యార్థులు డాన్సింగ్ స్టెప్పులతో రంగ రంగ వైభవంగా ఈ హోలీ ఈవెంట్ ను జయప్రదం చేసినారు,పల్లా అబ్రహాము బ్రేక్ బ్రేక్ డాన్స్ కూరపాటి ప్రదీప్ కుమార్ తో డ్యాన్స్ చేసి రంగ రంగ వైభవంగా స్టేజికి వర్ని తెచ్చినారు,ఈ కార్యక్రమంలో యాంకర్స్ ఉత్సాహంగా గంతులు వేస్తూ ఈ హోలీ ని ఘనంగా జరిపుకున్నారు,ఈ కార్యక్రమం కూరపాటి ప్రదీప్ కుమార్,పల్లా అబ్రహం,కార్పొరేటర్ రోజులేనా,వెంకన్న తదితరులు,నాయకులు,పాల్గొన్నారు..

## గ్రంథాలయ ఏర్పాటుకు 40,000 ఆర్థిక సహాయం అందించి దాతృత్వం చాటిన గ్రామ నివాసులు



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో మాజీ రూరల్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండి జగదీష్,సర్పంచ్ బండి సతీష్ ,ఉప సర్పంచ్ షేక్ దావూద్ ఆధ్వర్యంలో ఆరెంపుల గ్రామ నివాసులైన మీసాల నాగేశ్వర్ రావు (రాష్ట్ర చిత్ర కారుల సంఘం గౌరవ అధ్యక్షుడు), మేడ సతీష్ (పోలీస్ డిపార్ట్మెంట్) కలిసి గ్రామంలో యువత మంచి మార్గంలో నడుచుకొని,చెడు వ్యసనాలకు లోను కాకుండా కాంపిటేటివ్ పరీక్షలు అలాగే మెయిన్స్,నీట్, గ్రూప్స్ నందు మెరిట్ సాధించేందుకు అవసరమయ్యే అన్ని పుస్తక సముదాయాల్ని గ్రంథాలయంలో ఉంచి వారికి తోడ్పాటు అందిస్తామని అందుకుగాను వారు ఇద్దరి భాగస్వామ్యంలో చెరో 20,000/- ల చొప్పున మొత్తం 40,000/- సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లకు చెక్ లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కన్న తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి చేసే సేవ మరువరానిది అని కొనియాడి ముమ్మందు గ్రంథాలయనికి ఎటువంటి సహకారాన్నైన అందిస్తామని,గ్రామ అభివృద్ధిలో ముందు వరసలో ఉంటామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఏర్పాటు చేయబోయే గ్రంథాలయ అభివృద్ధి కొరకు గ్రామంలో రాజకీయ వ్యాపార ఉద్యోగ అన్ని రకాల ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. విద్యార్థినీ విద్యార్థులు మరియు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేవారు ఈ గ్రంథాలయాన్ని సక్రమంగా వినియోగించుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్,గ్రామ పెద్దలు పప్పుల రమణ,పెరుమాళ్లపల్లి రమేష్ బాబు,ప్రాథమిక పాఠశాల,ప్రైమరీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆమంచి సత్యనారాయణ, నాగుల్ మీరా మరియు సీనియర్ జర్నలిస్ట్ పప్పుల వేణుగోపాల్,శంకర్, ఫణి కుమార్, ముత్తయ్య, రవీందర్, ధర్మేంద్ర, కన్ని తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహిళల హక్కులను కాలరాస్తున్న విబి-జీ రామ్ జీ పథకాన్ని ఎండగట్టండి

పని గంటల పెంపుతో వెట్టిచాకిరీలోకి నెట్టడమే ప్రభుత్వ లక్ష్యం

అశ్వారావుపేటలో పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సు



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :మహిళల ఆర్థిక స్వావలంబనకు, ఉపాధికి గొడ్డలిపెట్టుగా మారిన కేంద్ర ప్రభుత్వ విబి-జీ రామ్ జీ పథకానికి వ్యతిరేకంగా మహిళా లోకం పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ కార్యదర్శి తోడం దుర్గమ్మ పిలుపునిచ్చారు. బుధవారం అశ్వారావుపేట మండల కేంద్రంలోని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కార్యాలయంలో గోకినపల్లి గంగ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా తోడం దుర్గమ్మ మాట్లాడుతూ 1908లో మహిళా కార్మికులు తమ పని గంటల తగ్గింపు కోసం, వేతనాల పెంపు కోసం ప్రాణాలకు తెగించి పోరాడి సాధించుకున్న హక్కులను నేటి ప్రభుత్వాలు హరిస్తున్నాయని విమర్శించారు. మోడీ ప్రభుత్వం 2025 డిసెంబర్లో ప్రవేశపెట్టిన ఈ పథకం మహిళల ఉపాధిని దెబ్బతీస్తోందని అన్నారు. 125 రోజుల పని అని ఆశ చూపి, తీరా వ్యవసాయ సీజన్లో 60 రోజులు మినహాయింపు ఇవ్వడం వల్ల కూలీలకు డిమాండ్ తగ్గి, తక్కువ వేతనాలకే పని చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని దినాన్ని 10 నుండి 12 గంటలకు పెంచడం అన్యాయమని, రాత్రి వేళల్లో ప్రమాదకర చోట్ల మహిళలతో పని చేయించకూడదనే నిబంధనను తొలగించడం దారుణమని ధ్వజమెత్తారు. దీనివల్ల మహిళలు శారీరకంగా, మానసికారోగ్య పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఈ సదస్సులో పాల్గొన్న సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, పీవైఎల్ మండల కార్యదర్శి కుంజా అర్జున్ మాట్లాడుతూ మహిళా వివక్ష, పురుషాధిక్యత ఇంకా కొనసాగుతున్నాయని, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నాయకురాళ్లు కంగాల భూలక్ష్మి, కొమరం చిన్న లక్ష్మి, వీరమ్మ, దుర్గ, లక్ష్మి, వార్డు మెంబర్ శ్యామల, సావిత్రి, సైదమ్మ, మంగతాయారు, మునమ్మ, నాగమణి, గంగమ్మ, సుక్కమ్మ, భూదేవి, విజయ, జ్యోతి, మంగమ్మ, ముత్తమ్మ, రాజమ్మ, గీత, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల భూదాన భూమి బాధితులకు ఇండ్లు లేని పేదలకు అక్కడే పక్కా భవనాలను నిర్మించి ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం : బీసీ ఎస్సి ఎస్టి జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : బీసీ ఎస్సి ఎస్టి జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వెలుగుమట్ల భూదాన భూమి బాధితుల సమస్యలపై పలు డిమాండ్ల మీద వినతి పత్రాన్ని అందజేశారు . వెలుగుమట్లలోని 147 , 148 , 149 సర్వే నెంబర్లలోని భూదాన్ ట్రస్ట్ 62 ఎకరాలలో ఉన్న ఇండ్లు కూల్చబడి నిరాశ్రయులైన ప్రజలకు మరియు ఇండ్లు లేని ఇతర పేదలకు అక్కడే పక్కా భవనాలను నిర్మించి ఇవ్వాలి , భూదాన్ ట్రస్ట్ వారి 62 ఎకరాల భూమి ఉండగా కేవలం 31 ఎకరాలను మాత్రమే నిర్ధారించటం పై వివరణ ఇవ్వాలి బాధితులకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా ఇండ్లను కూల్చడం అప్రజాస్వామికము దీనిపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలి ఈ సమస్య పరిష్కారం అయ్యేవరకు బాధితులందరికీ సరైన పునరావాసకేంద్రలలో పౌష్టికరమైన భోజన ఏర్పాట్లు , వైద్య సౌకర్యం , విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించగలరు , బయో టాయిలెట్స్ ఏర్పాట్లు మరియు పరిసరాల పరిశుభ్రతపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పోడకంటి రాంబాబు , జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వరావు , కో కన్వీనర్ కొర్లపాటి రాఘవులు , కటకం వెంకటలక్ష్మి , జిల్లా కమిటీ మెంబర్ అనిక నాగేశ్వరరావు యాదవ్ , నర్ల శేషయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు .

## ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు నిర్వహించనున్న




లోకల్ గైడ్ :"ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం సందర్భంగా మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్న దృశ్యం.

## ప్రజాపాలనలో పేదోడి కల సాకారం

మార్కెట్ చైర్మన్ సదాశివారెడ్డి



నారాయణపేట మార్చి 4:లోకల్ గైడ్ :కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదోడి సొంతింటి కల నెరవేరుతున్నదని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి అన్నారు.ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణపేట మండలంలోనీ వందర్ గుట్ట తండా, బండ గుండా గ్రామం లో ఇందిరమ్మ ఇళ్లను మార్కె ట్ చైర్మన్ శివారెడ్డి ప్రారంబిం చారు.ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల ఆకాంక్ష నెరవేరుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయ కుడు చిట్టెం మాధవ రెడ్డి నాయకులు జనార్దన్ గౌడ్, ఎండి గౌస్ మాజీ . కృష్ణ నాయక్, శ్రీను నాయక్ ,సుదర్శన్ గౌడ్. సాయి రెడ్డి. యాదయ్య. కృష్ణ నాయక్. బాలు నాయక్. రాములు నాయక్. హనుమమ్మ. శ్రీను నాయక్. చందర్ నాయక్ బండ గుండ సర్పంచురామచందర్,అంజలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లాయిగూడెంలో మిన్నంటిన ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు సంబరాలు

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

గణతంత్ర పరేడ్ వాలంటీర్ కావ్యకు ఘన సన్మానం




అశ్వారావుపేట, లోకల్ గైడ్ :మండలంలోని మల్లాయిగూడెం గ్రామంలో వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం బుధవారం ఘనంగా ముగిసింది. కళాశాల అసోసియేట్ డీన్ డా. హేమంత కుమార్ పర్యవేక్షణలో సాగిన ఈ శిబిరం ముగింపు వేడుకలకు అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ తాను కూడా గతంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్గా పనిచేసిన రోజులను గుర్తుచేసుకున్నారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలి. సేవ చేయాలనే తపన ఉన్నప్పుడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని ఆయన కొనియాడారు. అనంతరం, ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్లో పాల్గొని కళాశాల పేరు నిలబెట్టిన వాలంటీర్ కావ్యను ఎమ్మెల్యే ప్రత్యేకంగా సన్మానించారు. వారం రోజుల పాటు విద్యార్థులు మల్లాయిగూడెంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి తాగునీరు, విద్య,



ఆరోగ్యం మరియు వ్యవసాయ పరిస్థితులపై సమగ్ర సమాచారాన్ని సేకరించారు. పాఠశాల విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై, గ్రామస్తులకు బాల్య వివాహాల నిరోధం మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సేంద్రీయ వ్యవసాయం, మట్టి పరీక్షల ప్రాముఖ్యతపై స్టాల్స్ ఏర్పాటు చేసి రైతులకు వివరించారు. మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకం గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. అసోసియేట్ డీన్ డా.హేమంత కుమార్ శిబిరంలో గుర్తించిన గ్రామ సమస్యల నివేదికను ఎమ్మెల్యేకు అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, మల్లాయిగూడెం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగం వెంకటమ్మ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి. స్రవంతి, డా. ఝాన్సీ రాణి, డా. శ్రీజన్, కళాశాల సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ గ్రామంలో సేవలు అందించిన విద్యార్థులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంబరాన్నంటిన హోలీ సంబరాలు.

స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా హోలీ సంబరాలు.




జడ్చర్ల మార్చ్ 4 లోకల్ గైడ్ :జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని కుత్నే పల్లి - బోడ గుట్ట గ్రామపంచాయతీలో ప్రజలు ఉత్సాహంగా హోలీ పండుగను జరుపుకున్నారు. యువకులు భారీగా పాల్గొని ఆటపాటలతో ఉత్సాహంగా రంగులు చల్లుకున్నారు. చిన్న పెద్ద, యువతి, యువకులు తేడా లేకుండా అందరూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడిపారు. కుత్నేపల్లి బోడగుట్ట గ్రామపంచాయతీలో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. బోడాగుట్ట తండాలో సర్పంచ్ సౌభాగ్య లక్ష్మి ఇంటి ఆవరణలో డీజే లతో ఆడుతూ హోలీ పండుగను సంతోషంగా జరుపుకున్నారు. అలాగే కుత్నేపల్లి గ్రామ యువకులు అంగరంగ వైభవంగా హోలీ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, శ్రీలు,పురుషులు చిన్నలు,పెద్దలు అందరూ కలిసి హోలీ పండుగను జరుపుకున్నారు.

## వేదాంతపురం విద్యుత్ కష్టాలకు త్వరలో విముక్తి

విద్యుత్ ఏఈకి సర్పంచ్ విన్నపం

సమస్యల పరిష్కారానికి అధికారుల హామీ



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :మండలంలోని వేదాంతపురం గ్రామపంచాయతీ పరిధిలో దీర్ఘకాలంగా వేధిస్తున్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎన్పీడీసీఎల్ అధికారులు సానుకూలంగా స్పందించారు. బుధవారం గ్రామ సర్పంచ్ తోట వెంకటమ్మ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధుల బృందం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఏఈ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులు, లో-వోల్టేజ్ సమస్యలు మరియు పాతబడిన విద్యుత్ తీగలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వ్యవసాయం మరియు గృహ అవసరాలకు విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని కోరారు. సర్పంచ్ విన్నపంపై ఏఈ సానుకూలంగా స్పందించారు. గ్రామ పరిధిలోని విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, తక్షణమే పరిష్కరించాలని సంబంధిత లైన్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందిని ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధుల కోసం వెంటనే ఎస్టిమేట్లు సిద్ధం చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. తద్వారా త్వరలోనే పనులు ప్రారంభించి గ్రామానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట వెంకటమ్మతో పాటు మాజీ సర్పంచ్ సోమిని శివ శంకర ప్రసాద్, ఉపసర్పంచ్ సంగీత వీర్రాజు పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు గణప వెంకటలక్ష్మి, గద్దం మహాలక్ష్మి, తోట వెంకటస్వామి, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధుల చొరవతో విద్యుత్ సమస్యలు తీరనుండటంతో వేదాంతపురం గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శ్లోక పాఠశాలకు ఉత్తమ రక్తదాన శిబిర మోటివేటర్ పురస్కారం అందజేత్

తలసేమియా వ్యాధి చిన్నారుల రక్తదాన శిబిరాలకు సహకరిస్తున్నందుకు గాను

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు




కామారెడ్డి జిల్లా లోకల్ గైడ్ :కేంద్రంలోని శ్లోక పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ జలిగామ శ్రీకాంత్ కు ఉత్తమ రక్తదాన శిబిర మోటివేటర్ పురస్కారం -2026 ను ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలకు శ్లోక పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ జలిగామ శ్రీకాంత్ సహకరించడం జరుగుతుందని,పాఠశాల అంటే కేవలం విద్య మాత్రమే కాదని విద్యతో పాటుగా సామాజిక సేవలో విద్యార్థులను భాగస్వాములుగా చేయడం ఎంతగానో అభినందనీయమని అన్నారు.రక్తదాన శిబిరం నిర్వహించాలంటే చాలామంది సహయ, సహకారాలు అవసరం అవుతాయని,రక్తదాన శిబిరాలకు సహకరిస్తున్న వారందరికీ అవార్డులను అందజేయడం జరుగుతుందని అన్నారు.తల సేమియా బాధిత చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉందని అలాంటి చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి రాబోయే రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు.ఈ శిబిరాలను విజయవంతం చేయడానికి సామాజిక సేవకులు,రక్తదాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## వార్డు ప్రజలతో ఘనంగా హోలీ సంబరాలు.

- రంగులు చల్లుకుంటున్న మహిళలు, పిల్లలుతో వేడుకలు.



లోకల్ గైడ్/ తాండూర్: రంగుల పండుగ హోలీని తాండూర్ పట్టణంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ప్రధాన చౌరస్తాల్లో, పలు కాలనీల్లో చిన్నారులు, మహిళలు, ఉద్యోగులు, వ్యాపారులు, రాజకీయ నాయకులు అందరు. రంగుల్లో మునిగారు. ముఖ్యంగా తాను కౌన్సిలర్ గా గెలిచిన నేపథ్యంలో పట్టణంలోని ఏడో వార్డు ప్రజలతో కౌన్సిలర్ ఇర్షాద్ హోలీ వేడుకలను రంగులు చల్లుతూ ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.

## బాల్య వివాహాలు నిరోధించాలి.

- చిన్న పిల్లలను విధుల్లో చేర్పిస్తే చర్యలు తప్పవు.

- గొట్లపల్లి గ్రామ సర్పంచ్ ఎండి .సలాం.



లోకల్ గైడ్/తాండూర్: బాల్య వివాహాలను నిరోధించాల్సిన బాధ్యత తల్లి దండ్రులు,అధికారులు ప్రతి ఒక్కరి పైన ఉంటుందని గొట్లపల్లి గ్రామ సర్పంచ్ ఎండి.సలాం అన్నారు. బుధవారం గ్రామ సర్పంచ్ సలాం ఆధ్వర్యంలో వివాహాలు,బాల కార్మికుల గురించి అవగాహన కల్పించారు. ఈ పలువురు మాట్లాడుతూ... బాల్య వయసులో వివాహాలు చేయడం వల్ల గర్భధారణ సమస్యలు తలెత్తుతాయని అన్నారు. అంతే కాకుండా శిశువులకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. రక్తహీనత, పోషకాహార లోపం, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు పెరుగుతాయి అని స్పష్టం చేశారు.చిన్న వయసులోనే కుటుంబ బాధ్యతలు భరించాల్సి రావడం వల్ల మానసిక ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలు వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ మేనేజర్ శివయ్య,సీసీలు,,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై రెవిన్యూ,పోలీస్ వేట



నారాయణపేట మార్చి 4లోకల్ గైడ్ :నారాయణపేట జిల్లా మాగనూర్ మండలంలో అక్రమ ఇసుక రవాణాపై రెవిన్యూ పోలీస్ అధికారులు వేట ముమ్మరం చేశారు. అక్రమ ఇసుక రవాణా పై పోలీసులు,రెవిన్యూ అధికారులు రెండు రోజులుగా ముమ్మర దాడులు నిర్వహించారు..మంగళవారం 5 ట్రాక్టర్లు,ఒక టిప్పర్ పట్టుకున్న పోలీసులు బుధవారం కూడా వేట సాగించారు.బుధవారం అమ్మపల్లి గ్రామ శివారులో సుమారు 10 ట్రాక్టర్ల ఇసుక ను మైన్స్ ఇన్స్పెక్టర్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ,పోలీస్ సిబ్బంది సంక్షములో సీజ్ చేయడం జరిగింది.అక్కడ అనుమా నస్పదంగా ఆగి ఉన్న ఖాళీ ట్రాక్టర్ ను మాగనూరు పోలీస్ స్టేషన్ లొ ఉంచారు .ఈ విషయము పై అధికారులకు నివేదిక సమర్పించారు.కాగా రాత్రి వేళలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారంతో రాత్రివేళ జి పి ఓ,ఎస్ ఆర్ ఏ లను విధుల్లో నియమించారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com



# ఆనందోత్సవాల మధ్య హోలీ పండుగ సందడి..



దేవరకద్ర,మార్చి 4మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆనందోత్సవాల మధ్య హోలీ పండుగను జరుపుకున్నారు. రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ సందర్భంగా చిన్నారులు స్వయంగా సహజరంగులు తయారు చేసుకుని ,ఆనంధోత్సవాలతో వేడుకలు జరుపుతున్నారు. పూలతో, కుంకుమతో, పసుపుతో, రంగులు సిద్ధం చేసుకుని ఒకరిపై ఒకరు చల్లుకుంటూ హర్షతిరేఖాలతో ఆడిపాడారు. రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ పండుగను మండల కేంద్రంలో చిన్నారులు ఘనంగా నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందోత్సవాలతో సంబరాలు చేసుకున్నారు. చిన్నారుల నవ్వులు కేరింతలతో వాతావరణం కళకళలాడింది. పెద్దలు కూడా వారితో కలిసి, పాల్గొని పండగ ఉత్సవాన్ని రెట్టింపు చేశారు. ప్రకృతి స్నేహపూర్వక రంగులతో జరుపుకున్న ఈ హోలీ పండుగ అందరికీ ప్రత్యేక అనుభూతిని అందించింది. దేవరకద్ర, మండలాలతో పాటు వివిధ అన్ని గ్రామాలలోని యువకులు, చిన్నారులు, ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గల్లీలలో, వార్డులలో, కేకలు కొడుతూ సంతోషంగా హోలీ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దమయతి గోవర్ధన్ రెడ్డి, సుదర్శన్ హరికాంతు రఘు గిరిశంకర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ వాసవి వనిత క్లబ్ హోలీ సంబరాలు



మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 4 వసంతంలో పాల్గొణ నాడు ప్రకృతిలో కొత్త చిగుల్లులతో పాటు, రంగు రంగుల కలర్లు ఒకరిపై ఒకరు చల్లుకునే ఉత్సాహభరితమైన వేడుకే వసంత కేలి రంగుల హోలీ చెడుపై మంచి సాధించిన విజయనికి చినంగా దేశవ్యాప్తంగా హోలీ సంబరాలు జరుపుకుంటారు.నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. రకరకాల రంగులు ఒకరిపై ఒకరు చల్లుకుంటూ చిన్న పెద్ద తేడా లేకుండా ఆనందోస్తాలతో సంబరాలు జరుపుకున్నారు. ఏడాదికి ఒక్కసారి వచ్చే ఈ హోలీ పండుగను ప్రకృతి స్నేహపూర్వక రంగులతో ఉత్సాహంతో కేరింతలు చేస్తూ హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు కల్వాల్ ప్రసన్న, సెక్రెటరీ కౌకుంట్ల నందిని, ఆర్యవైశ్య మహిళలు జయశ్రీ, రూప,జ్యోతి, లక్ష్మి, లావణ్య,పద్మజ, రేఖ, నిర్మల, సుష్మ,త్రివేణి, వాణి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో ఘనంగా హోలీ పండుగ వేడుకలు..



దేవరకద్ర మార్చ్ 4 : మండల పరిధిలోనివివిధ గ్రామాల్లో ప్రజలు యువకులు మహిళలు పిల్లలు బుధవారము హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం చంద్రగ్రహణం ఉండడంవల్ల ప్రజలు హోలీకి దూరంగా ఉన్నారు. బుధవారం ఉదయం నుంచి పిల్లలు యువకులు మహిళలు వివిధ రంగు బాటలతో తీసుకొని ఒకరిపై ఒకరు రంగులు వేసుకున్నారు. గతంలో లేనివిధంగా ఈసారి హోలీ పండుగ అంతంత మాత్రమే కొనసాగింది. మొత్తం మీద హోలీ పండుగ వేడుకల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

# బాధత కుటుంబాన్ని పరామర్శించిన ప్రదీప్ గౌడ్..





దేవరకద్ర మార్చ్ 4 దేవరకద్ర మున్సిపల్ కేంద్రంలో శాలి వెంకటన్న మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ బుధవారం వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాందాస్, జెట్టి నరసింహ రెడ్డి, పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రము ప్రారంభము



(కథలాపూర్ మార్చ్ 4): గ్రామ స్వరాజ్యా స్వచ్చందా సేవ సంస్థ ఆధ్వర్యంలో కథలాపూర్ మండల కేంద్రం లో కుట్టు శిక్షణ కేంద్రం బుధవారం రోజున కథలాపూర్ సర్పంచ్ న్యావనంది శేఖర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారుసంస్థ జిల్లా ఇంచార్జ్ చిగుర్ల స్వప్న మాట్లాడుతూ మహిళలకు గ్రామ స్వరాజ్య సంస్థ




ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు శిక్షణ నెలరోజుల పాటు నేర్పడం జరుగుతుంది అలాగే శిక్షణ పూర్తయిన తర్వాత సంస్థ ద్వారా సర్టిఫికెట్ కూడా ఇవ్వబడును కావున కథలాపూర్ మహిళలు సద్వినియోగం చేసుకోగలరని అన్నారు ఈ కార్యక్రమంలో ం సర్పంచ్ న్యావనంది శేఖర్ , ఉప సర్పంచ్ చెట్ పల్లి పల్లి ప్రసాద్ మరియు వార్డ్ మెంబర్లు శ్రీకాంత్, దేవేందర్ మరియు సంస్థ మండల ఇంచార్జ్ మౌనిక,సంస్థ సభ్యులు పాల్గొన్నారు

# కౌటల మండలంలో ఎంపిడిఓ కార్యాలయంలో ఆర్టీఐ దరఖాస్తు సంచలనం

**8 ఏళ్ల నిధుల లెక్కలు తేల్చండిడ ఎంబి రికార్డులు**

**బయటపెట్టండిడ గ్రామ కార్యదర్శులు ఎక్కడ ఉంటున్నారు?**

**బీపీఎల్ దరఖాస్తుదారుడి ఘాటు ప్రశ్నలు**

కౌటల మార్చ్ 04కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: కౌటల మండలంలో పరిపాలనపై భారీ ప్రశ్నార్థక చిహ్నం ఉంచుతూ ఒక బీపీఎల్ దరఖాస్తుదారు దాఖలు చేసిన ఆర్టీఐ వినతి మండలవ్యాప్తంగా సంచలనానికి దారి తీసింది. 2018 నుండి 2026 వరకు ఎనిమిదేళ్ల నిధుల వినియోగం, గ్రామాభివృద్ధి పనులు, సీసీ రోడ్ల ఖర్చులు, ఎంబి రికార్డులు, ఉపాధి హామీ మాస్టర్ రోల్స్, గ్రామ కార్యదర్శుల నివాసాలపై సమగ్ర వివరాలు ఇవ్వాలని మండల ఎంపీడీవో అధికారిని ప్రశ్నల వర్షంతో ముంచెత్తారు.ప్రజాప్రయోజనాల పేరిట సమర్పించిన ఈ దరఖాస్తు అధికార వర్గాల్లో కలకలం రేపుతోంది. “నిధులు ఎక్కడ ఖర్చయ్యాయి? పనులు నిజంగానే జరిగాయా? లేక కాగితాలకే పరిమితమా?” అన్న అనుమానాలు గ్రామస్థుల్లో చర్చనీయాంశమవుతున్నాయి.

## చట్టాల పేరుతో గట్టి డిమాండ్

దరఖాస్తుదారు సమాచార హక్కు చట్టం 2005లోని సెక్షన్ 2(ఎఫ్), 6(1), 7(1), 4(4), 5(3), 6(2) తదితర నిబంధనలను స్పష్టంగా ప్రస్తావిస్తూ, కోరిన ప్రతి సమాచారాన్ని తెలుగు భాషలో ప్రతి పేజీని ధృవీకరించి గడువులోగా అందించాలని గట్టిగా డిమాండ్ చేశారు.“సమాచారం అడగడం నా హక్కుడ ఎందుకు అడుగుతున్నావు అని ప్రశ్నించే హక్కు అధికారులకు లేదు” అని సెక్షన్ 6(2)ను ఉదహరిస్తూ స్పష్టం చేశారు.ఆర్టీఐ రూల్స్ 2012 ప్రకారం బీపీఎల్ దరఖాస్తుదారుడికి ఫీజులు, జిరాక్స్ ఖర్చులు మినహాయింపునకు అర్హత ఉందని తెలుపుతూ, తాను తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నానని పేర్కొన్నారు.

## ఎనిమిదేళ్ల నిధులపై లెక్కలు చెప్పండి




కౌటల మండలంలోని 20 గ్రామపంచాయతీలకు 20182026 మధ్య స్టేట్ ఫైనాన్స్, జనరల్ ఫండ్స్, సెంట్రల్ ఫండ్స్ కింద ఎన్ని చెక్కులు డ్రా చేశారో పూర్తి వివరాలు ఇవ్వాలని కోరారు.ఏ గ్రామానికి ఎంత నిధి?ఏ సంవత్సరంలో ఎంత ఖర్చు?ఎన్ని పేజీల రికార్డులు ఉన్నాయి?“మొత్తం కలిపి చెప్పొద్దుడ ఒక్కో పాయింట్‌కు వేరువేరుగా పేజీల సంఖ్య చెప్పాలి” అంటూ స్పష్టంగా షరతులు విధించారు.అభివృద్ధి పనులపై కఠిన ప్రశ్నలుఇంకుడు గుంతలు మరుగుదొడ్లు20182026 మధ్య ఎన్ని ఇంకుడు గుంతలు, ఎన్ని మరుగుదొడ్లు మంజూరు చేశారో, వాటి ఆమోద పత్రాలు, బిల్లులు, ఖర్చుల వివరాలు సమగ్రంగా ఇవ్వాలని కోరారు.సీసీ రోడ్ల నిర్మాణం కాగితాలకే పరిమితమాగ్రామాల్లో వేసిన సీసీ రోడ్లపై ఘాటు ప్రశ్నలు:ఎన్ని ట్రిప్పుల కంకర వాడారు?ఎన్ని సిమెంట్ బస్తాలు ఖర్చయ్యాయి?రోడ్ల పొడవు, వెడల్పు, ఎత్తు ఎంత?ఎంబి రికార్డులు ఎక్కడ?సంబంధిత అంచనాలు, బిల్లులు, కొలతల పుస్తకాలు అన్నీ ధృవీకరించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎంబి రికార్డులు ఉపాధి హామీ మాస్టర్లు బయటపెట్టాలి20182026 మధ్య అన్ని ఎంబి (మేజర్‌మెంట్ బుక్) రికార్డులు, ఉపాధి హామీ పథకంలో తీసిన మాస్టర్ రోల్స్ పూర్తి కాపీలను అందించాలని కోరారు. “పనులు జరిగాయా? లేక కేవలం రికార్డులకే పరిమితమా?” అన్న అనుమానం గ్రామాల్లో వినిపిస్తోంది.గ్రామ కార్యదర్శులు విధుల్లోనా? లేక ఇతరచోట్లా?పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 43(8) ప్రకారం గ్రామ కార్యదర్శులు విధులు నిర్వహించే గ్రామంలోనే నివసించాలి. ప్రస్తుతం ఎంతమంది కార్యదర్శులు తమ గ్రామాల్లోనే ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నారు? లేక బయట నుంచి వస్తున్నారా?నివాసం లేకపోతే అధికారులు తీసుకున్న నిర్ణయాలకు కారణాలు తెలపాలని సెక్షన్ 4(1)(సి)(డి) ప్రకారం డిమాండ్ చేశారు.అదేవిధంగా సమీపంలోని సిర్పూర్ టి మండలం పరిధిలోని గ్రామపంచాయతీల పరిస్థితి పై కూడా వివరాలు కోరినట్లు సమాచారం.చట్టపరమైన హెచ్చరిక రూ.25,000 జరిమానా!సెక్షన్ 21(1) ప్రకారం తప్పు, అసంపూర్తి, దారి తప్పించే సమాచారం ఇస్తే సంబంధిత అధికారులపై రూ.25,000 వరకు జరిమానా విధించవచ్చని దరఖాస్తులో స్పష్టం చేశారు.సమాచారం తమ వద్ద లేకపోతే సెక్షన్ 6(3) ప్రకారం సంబంధిత శాఖకు బదిలీ చేయాలని సూచించారు. గత సంవత్సరాల సమాచారాన్ని కూడా సెక్షన్ 8(3) ప్రకారం ఇవ్వవచ్చని పేర్కొన్నారు.అలాగే ఆర్టీఐ కార్యకర్తలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం సరికాదని న్యూఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ, ప్రజాహక్కుల కోసం పోరాడేవారిపై దావాలు వేయరాదని గుర్తుచేశారు ప్రజల్లో ఉత్కంఠ నిజాలు బయటపడతాయా?ఈ విస్తృత ఆర్టీఐ దరఖాస్తు కౌటల మండలంలో చర్చలకు తావిస్తోంది. “నిధులు నిజంగా అభివృద్ధికే ఖర్చయ్యాయా? లేక కాగితాలపై మాత్రమేనా?” అనే ప్రశ్నలు ప్రజల్లో గుబులు రేపుతున్నాయి.మండల అధికారులు చట్టపరమైన గడువులో సమాధానం ఇస్తారా? లేక ఈ వ్యవహారం అప్పీల్ దశకు చేరుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.ప్రజాప్రయోజనాల పేరిట దాఖలైన ఈ ఆర్టీఐ దరఖాస్తు, కౌటల మండల పరిపాలనలో పారదర్శకతకు కొత్త మలుపు తిప్పుతుందా? లేక మరొక ఫైల్‌గా అల్మారాలో మూలన పడిపోతుందా? అన్నది కాలమే నిర్ణయించాలి.ఇప్పుడే చూపించాల్సింది లెక్కలుడ రికార్డులుడ నిజాలు!

# ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో పింఛన్ పంపిణీపై ఆరోపణలు

**“బుక్‌లో 2016 చేతిలో మాత్రం 2000 మాత్రమే” అని వృద్ధులు, వికలాంగుల ఆవేదన**




ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మార్చ్ 04 :ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పింఛన్ పంపిణీ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. జిల్లాలోని పలు గ్రామాల్లో వికలాంగులు, వృద్ధులు, ముసలమ్మలు, తాతలు తమకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న నెలసరి పింఛన్ మొత్తం పూర్తిగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత బిపిఎం పోస్టుమాన్‌ల వద్ద పింఛన్ తీసుకునేందుకు వెళ్లినప్పుడు పింఛన్ పుస్తకంలో ₹2016గా నమోదు చేసి, చేతికి మాత్రం 2000 మాత్రమే ఇస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఒక్కొక్కరికి 16 చొప్పున ఇవ్వకుండా మిగిల్చుతున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి.గ్రామాల్లో వెల్లువెత్తుతున్న ఫిర్యాదులుఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నెలా పింఛన్ తీసుకునేందుకు వృద్ధులు, వికలాంగులు పోస్టుమాన్‌ల వద్దకు వెళ్లడం ఆనవాయితీ. అయితే, ఇటీవల కాలంలో కొంతమంది బిపిఎం పోస్టుమాన్‌లు పింఛన్ బుక్‌లో పూర్తి మొత్తం నమోదు చేసి, నగదుగా మాత్రం తక్కువ ఇస్తున్నారని పింఛన్ దారులు చెబుతున్నారు. “పుస్తకంలో ₹2016 అని రాస్తున్నారు. కానీ మాకు ₹2000 మాత్రమే ఇస్తున్నారు. మిగిలిన ₹16 అడిగితే సరైన సమాధానం ఇవ్వడం లేదు” అని పలువురు బాధితులు వాపోతున్నారు.ఒక్కొక్కరికి ₹16 చిన్న మొత్తం అనిపించినా, జిల్లాలో వేలాది మంది పింఛన్ దారులు ఉన్న నేపథ్యంలో ఇది పెద్ద మొత్తంగా మారుతుందని వారు పేర్కొంటున్నారు. నెలకు ఒక్కొక్కరికి ₹16 చొప్పున ఇవ్వకపోతే, అది కలిపి లక్షల్లోకి వెళ్లే అవకాశముందని సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వికలాంగులు, వృద్ధుల ఆవేదనప్రతినెలా వచ్చే పింఛన్‌తోనే జీవనం సాగిస్తున్న వృద్ధులు, వికలాంగులు ఈ ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందులు కొనుగోలు చేయడానికి, నిత్యావసరాలు తీర్చుకోవడానికి ఈ పింఛన్‌నే ఆధారంగా చేసుకుంటున్నామని వారు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చిన్న మొత్తమైనా కోత వేయడం తమకు భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.“మేము చదవలేము. పుస్తకంలో ఏమి రాస్తున్నారో కూడా అర్థం కాదు. వాళ్లు ఎంత ఇస్తే అంతే తీసుకుంటున్నాం. ఇప్పుడు తెలిసింది ₹2016 రాసి ₹2000 మాత్రమే ఇస్తున్నారని” అని ఓ వృద్ధ మహిళ పేర్కొన్నారు. మరికొందరు వికలాంగులు కూడా ఇదే తరహా ఫిర్యాదులు చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలుఈ అంశంపై ఇప్పటికే కొన్ని గ్రామాల్లో ప్రజలు మౌఖికంగా ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇంకా స్పష్టమైన చర్యలు తీసుకోలేదని బాధితులు అంటున్నారు. జిల్లా స్థాయి అధికారులు, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పింఛన్ బుక్‌లో నమోదు చేసిన మొత్తాన్ని పూర్తిగా చెల్లించని బిపిఎం పోస్టుమాన్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.సంబంధిత అధికారుల పర్యవేక్షణలో పింఛన్ పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, ప్రతి పింఛన్ దారుడికి రశీదు లేదా స్పష్టమైన నమోదు ఇవ్వాలని సామాజిక సంస్థలు సూచిస్తున్నాయి. అవసరమైతే గ్రామ సభల ద్వారా అవగాహన కల్పించి, పింఛన్ మొత్తంపై స్పష్టత ఇవ్వాలని సూచిస్తున్నారు.పారదర్శకతకు డిమాండ్ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పింఛన్ పథకం లక్ష్యం నిజంగా లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో చేరాలని ప్రజలు కోరుతున్నారు. పింఛన్ పంపిణీలో ఎటువంటి అక్రమాలు చోటు చేసుకోకుండా పర్యవేక్షణ బలోపేతం చేయాలని, గ్రామస్థాయిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని పింఛన్ దారులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి, ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకుంటేనే పింఛన్ దారులకు న్యాయం జరుగుతుందని బాధితులు స్పష్టం చేస్తున్నారు. పింఛన్ రూపంలో అందే ప్రతి రూపాయి తమ జీవనాధారమని, దానిలో ఎలాంటి కోతలు అస్సలు సహించబోమని వారు హెచ్చరిస్తున్నారు.

# పుట్టగొడుగు లాగా పెరుగుతున్న వాటర్ ప్లాంట్లు... పట్టించుకోని అధికారులు...! లక్షల్లో ఆదాయం..!



పాలేరు మార్చి 04. పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి :ఈ కాలంలో నీళ్లు అంటేనే పెద్ద వ్యాపారం అయిపోయింది. ఎక్కువమంది ప్రజలు మినరల్ వాటర్ కు ఆకర్షితులు అవ్వడంతో మినరల్ వాటర్ కు భారీగా డిమాండ్ పెరిగింది. మినరల్ వాటర్ తాగే మనిషుల సంఖ్య అదికంగా ఉండడంతో ప్రతి వీధిలో పుట్టగొడుగుల వాటర్ ప్లాంట్లు పుట్టుకొస్తున్నాయి. ఇక పలు ప్రాంతాల్లో మాత్రం బోరు, నల్లా నీటి శుద్ది చేసి మినరల్ వాటర్ గా అమ్ముతూ మినరల్ వాటర్ ప్లాంట్ వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ రోజులలో మినరల్ వాటర్ తాగని మనిషి లేనన్నది లేదు.పోటా పోటీనా ప్రతి వీధికి మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తూ వ్యాపారస్తులు



సొమ్ముచేసుకుంటున్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ల పర్మిషన్ల పై కూడా అధికారులు కన్నెత్తి చూడరు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే స్థానిక అధికారుల పర్మిషన్ తప్పనిసరి. కాగా అధికారుల నిర్లక్ష్యం వల్ల వ్యాపారస్తులు ఇష్టానుసారంగా మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

## ఒక వ్యాపారి మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలంటే..

తప్పనిససరిగా ఐఎస్ఐ( మార్క్ సర్టిఫికేట్ తీసుకోవాలి. ప్రతి ఒక్క వాటర్ ప్లాంట్ కు ఒక ల్యాబ్ ఉండాలి. నేలకొండపల్లిలో ఉన్న ఒక్క వాటర్ ప్లాంట్ కి కూడా ల్యాబ్ లు లేవు ఆ వాటర్ ప్లాంట్ నడిపించే వ్యాపారి మినరల్ వాటర్ ప్లాంట్ పై అవగాహన కలిగి ఉన్న వ్యక్తులు తప్పని సరిగా ఉండాలి. నీటిలో మినరల్స్ ఎంత శాతం ఉన్నాయో ఫార్మాసిస్ నిర్ధారణ చేయాల్సి ఉంటుంది. ఫిల్టర్ చేసిన నీటిని బయటికి అమ్మాలంటే అందులో సరైన మొతాదు లా లవణాలు, ఖనిజాలు ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా ప్లాట్ లో పని చేసే ఉద్యోగినికి, వ్యాపారస్తుడి కి ఎలాంటి రోగాలు లేకుండా ఉండేలా చూస్తూ, ఏడాదికి రెండు సార్లు వైద్య పరీక్షలు( మెడికల్ టెస్ట్) చేయించాలి.

## అడుగంటి పోతున్న భూగర్బ జలాలు.

నీటి వ్యాపారం అధికంగా మారిపోవడం తో భూగర్బ జలాలు అడుగంటి పోతున్నాయి ( గ్రౌండ్ వాటర్‌ప్లాంట్ లేని ఊరు లేదు. ఆ వాటర్ ప్లాంట్ నడిపేందుకు బోర్ల నుండి నీటిని బాగా వాడుకోవాల్సి వస్తుంది. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల,100 శాతం నీరు ఉంటే అందులో 50శాతం నీరు ఫిల్టర్ అయి మినరల్ వాటర్‌గా,తయారవుతుందిమిగతా 50 శాతం నీరు కెమికల్,తో కూడుకొని వృదా గా వదిలేస్తారు. ఉదాహరణ కు బోరు నుండి ఒక లీటర్ వాటర్‌ను తీస్తే అందులో ఫిల్టర్ చేసిన వాటర్ 500 గ్రాములు కాగా మిగతా 500 గ్రాముల వాటర్ వృదాగా బయటికి పంపించివేస్తారు. భూగర్బ జలాలు అడుగంటి పోవడంతో బోర్ల నుండి నీరు రాక చెరువులు కుంటల నుండి నీటిని ట్యాంకర్ల ద్వారా తీసుకువచ్చి వాటర్ ప్లాంట్‌ల కు వాడుతారు.

## మినరల్ వాటర్ తాగితే ఈ సమస్యల భారిన పడాల్సిందే

ఇప్పుడు ప్రతి ఒక్కరూ మినరల్ వాటర్ నే ఎక్కువ గా తాగుతుంటారు. ప్రజలు ప్రయాణించేప్పుడు, ఇంటి అవసరాలకు, ఎలాంటి కార్యాలు చేసినా మినరల్ వాటర్ వాడుతున్నారు. మినరల్ వాటర్ లో పోటాషియం, మెగ్నేషియం, కాల్షియం వంటి అవసరమైన ఖనిజాలు ఉంటాయి. మంచి రుచికరంగా నీరు ఉండాలని వీటిని మొతాదు ను మించి వాడుతారు. మొతాదు ను మించి కెమికల్స్‌ను వాడడం వల్ల నీరు రుచికరంగా ఉంటాయి కాని మనిషి ఆరోగ్యం మాత్రం నాశనం కావడం ఖాయం. ఈ నీటిని తాగిన మనిషి శరీరంలో అనేక సమస్యలు వస్తుంటాయి. వీటి వల్ల మనిషి కండరాల తిమ్మిరి, అలసట, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి. తాగే నీటి లో ఉప్పు, కాల్షియం, సోడియం, బోరాన్ వంటి మూలకాలు ఉండాలి. అయితే ఈ అన్‌బ్రాండెడ్ కార్బా నీటిలో అలాంటివి ఉండవు.

ఈ తరహా నీటి ని తాగడం వల్ల నీటి ద్వారా వచ్చే వ్యాధులు, 12 లోపం, కిడ్నీ ఎఫెక్ట్, లివర్ సైడ్ ఎఫెక్ట్, క్యాన్సర్ తదితర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

## రాజ్యసభ స్థానాల్లో మాదిగలకు అవకాశం కల్పించాలి

### మంథని సామ్యేల్ మాదిగ డిమాండ్

తెలంగాణలో త్వరలో ప్రకటించనున్న రెండు రాజ్యసభ స్థానాల్లో మాదిగలకు అవకాశం కల్పించాలని మంథని సామ్యేల్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తమ తప్పులను సరిదిద్దుకుని చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు మూడు లోక్‌సభ స్థానాల్లో ఒక్క అవకాశం కూడా ఇవ్వలేదని, ఇటీవల జరిగిన ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో కూడా మాదిగలకు ప్రాతినిధ్యం కల్పించలేదని విమర్శించారు. ఇది సామాజిక న్యాయానికి విరుద్ధమని పేర్కొన్నారు. సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితంగా సాధించిన ఎస్సీ వర్గీకరణ హక్కులను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తెలంగాణలో 11 శాతం జనాభా ఉన్న మాదిగలకు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలో కేవలం 9 శాతం మాత్రమే కేటాయించారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణలో తామే ముందున్నామని సభల్లో చెప్పడం మానుకుని, రాజ్యాంగబద్ధంగా మాదిగలకు హక్కులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రకటించనున్న రాజ్యసభ స్థానాల్లో అధికార పార్టీ నుంచే మాదిగలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

## అంబురాన్నంటిన హోలీ సంబురాలు..!

పాలేరు మార్చి 04. నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పంచాయతీ వార్డు సభ్యులు రాయపూడి రోహిత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాజస్థాన్ కు చెందిన యువత ఆటా, పాటలతో సందడి చేశారు. రంగులు చల్లుకుంటూ కేరింతలో ఉత్సహం నడుమ వేడుకలు నిర్వహించారు. మంగాపురం, పైనంపల్లి, ఆజయతండా, రాజేశ్వరపురం, బోదులబండ తదితర గ్రామాలలో యువత, మహిళలు, చిన్నారులు హోలీ వేడుకలు ఉత్సాభరితంగా నిర్వహించారు. యువత బైక్ విన్యాసాలు చేశారు. రంగులు చల్లుకుంటూ శు భాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు. బచ్చలకూరి నాగరాజు లు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి..

దేవరకద్ర ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి అని ఆటో యూనియన్ నాయకులు కోరారు. బుధవారం వారు నిరసనలు వ్యక్తం చేశారు.ప్రస్తుతం జరగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆటోకు బడ్జెట్ కేటాయించి ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలి. కే0గూరి రాము. అధ్యక్షులు .. దేవరకద్ర. మున్సిపాలిటీ మండల్ ఆటో యూనియన్. సభ్యులు రాజు.శేఖర్. నవీన్. కొండారెడ్డి. భీమా చారి.డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ప్రత్యేక ఆటో బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి 30 లక్షల ఆటో కుటుంబాల ఓట్లు వేయించుకొని అధికారశీలోకి వచ్చిందని మూడు సంవత్సరాలు గడుస్తున్నా కానీ ఇప్పటివరకు ఆటో డ్రైవర్లకు న్యాయమ్ చేయలేదని, ప్రస్తుతం16తారీకు నుంచి జరగబోవు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆటో డ్రైవర్లకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆటో డ్రైవర్ల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## సైబర్ నేరాలపై అవగాహన

కరీంనగర్ జిల్లా,శంకరపట్నం మండలం కాచాపూర్ రైతు వేదికలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్ రెడ్డి వార్డు సభ్యులకు సైబర్ మోసాల గురించి వివరించారు."సైబర్ జాగ్రత్త దివస్" కార్యక్రమంలో భాగంగా హోటల్ బుకింగ్, హాలిడే ప్యాకేజీ మోసాలు, సెల్ టవర్ మోసాలు, ప్రభుత్వ ప్రాజెక్ట్ పేరుతో జరిగే మోసాలు, నకిలీ కస్టమర్ కేర్ కాల్స్, సైబర్ స్టాకింగ్ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ప్రజలు అపరిచిత కాల్స్, సందేశాలు, లింకులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఏదైనా సైబర్ మోసం లేదా అనుమానాస్పద ఘటన గమనించిన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంలో నిబంధనలు పట్టించుకోని కాంట్రాక్టర్, అధికారులు

### రోడ్డు మధ్య కరెంట్ స్తంభాలు తొలగించకపోవడంపై ప్రజా సంఘాల ఆగ్రహం

:మంథని మండల కేంద్రంలో చేపడుతున్న నూతన రోడ్డు నిర్మాణ పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం చోటుచేసుకుంటోందని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. బుధవారం మంథనిలోని పాత పెట్రోల్ బంక్ ప్రాంతం వద్ద కొనసాగుతున్న రోడ్డు పనులను డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ ప్రజా సంఘాల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంథని నుంచి పెద్దపల్లి, కాటారం వెళ్లే ప్రధాన రహదారిపై నూతన రోడ్డు నిర్మాణం కొనసాగుతుండగా, రోడ్డుకు మధ్యలో ఉన్న కరెంట్ స్తంభాలను తొలగించకుండా పనులు చేపట్టడం వల్ల ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇది ఆర్అండ్‌బి శాఖతో పాటు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రోడ్డు మధ్యలో కరెంట్ స్తంభాలు ఉండటం ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఆ కరెంట్ పోల్‌ను తొలగించి రాకపోకలకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, కేవీపీఎస్ జిల్లా నాయకులు మంథని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## లైన్మెన్ దివాస్ సందర్భంగా లైన్మెన్లకు ఘన సన్మానం.

: అశ్వాపురం మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం వద్ద బుధవారం లైన్మెన్ దివాస్ సందర్భంగా విద్యుత్ శాఖలో సేవలందిస్తున్న లైన్మెన్లకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఏఈ మణిదీప్ పాల్గొని లైన్మెన్ల సేవలను కొనియాడారు. ఎండలు, వానలు, తుఫానులు అనే తేడా లేకుండా ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో లైన్మెన్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. విద్యుత్ అంతరాయాల సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసే లైన్మెన్ల సేవలు అమూల్యమని అన్నారు. వారి కష్టాన్ని గుర్తించి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లైన్మెన్లు మాట్లాడుతూ, ప్రజల సహకారంతో మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ శ్రీనివాస్ లైన్మెన్లు సాదిక్ మియా, రహీముద్దీన్, శ్రీనివాస్, చేకూరి శ్రీనివాస్, గుర్రం కృష్ణ, యోగి, కుమార్, సుబ్బారావు, శేఖర్, రాజు విద్యుత్ శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

## రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడు?

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంలో ఎంపీ ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు సాంబశివుడు అన్నారు. ఆయన బుధవారం ఆర్టిఐ న్యూస్ తో మాట్లాడారు. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో రైల్వే కింద అండర్పాస్ రోడ్డు నిర్మాణం చేస్తామని ప్రస్తుత ఎంపీ డీకే అరుణ డిసెంబర్లో ప్రకటించారు ఫిబ్రవరి చివరి నాటికి టెండర్ కాల్ ఫర్ చేస్తామని స్పష్టంగా చెప్పారు కానీ నేటి వరకు ఈ పనులపై అనగా దేవరకద్ర లైన్ కింద అండర్పాస్ రోడ్డు నిర్మాణం కోసం ఎటువంటి టెండర్లను ఈరోజు వరకు పిలవలేదు పనులు ప్రారంభించలేదు ప్రస్తుతం దేవరకద్ర వర్తకులు ప్రజలు గతంలో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ఈ విషయంలో ఫ్లై ఓవర్ అయ్యే సమయమున దేవరకద్ర ప్రజలంతా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించడంతో గత ఎంపీ ఎమ్మెల్యే ప్రస్తుతం ఎమ్మెల్యే ప్రస్తుత ఎంపీ సీరియస్ గా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు కానీ దేవరకద్ర మున్సిపల్ ఎన్నికలు అయిపోయిన వెంటనే దీని మర్చిపోయి దేవరకద్ర ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేస్తా ఉన్నారు కావున ఈ యొక్క అండర్ ప్రాస్ రోడ్డు నిర్మాణం చేయకుంటే దేవరకద్ర ప్రజల చేత పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.

## పిల్లల పోషకాహారంపై దృష్టి అంగన్వాడి సెంటర్‌ను సందర్శించిన తుర్రం వారి గూడెంసర్పంచ్ కుంజా జాను

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ప్రతినిధి న్యూస్:అశ్వాపురం మండలంలోని తుర్రం వారి గూడెం గ్రామపంచాయతీ కొమ్ముగూడెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం సర్పంచ్ కుంజా జాను సందర్శించి చిన్నారులకు అందిస్తున్న పోషకాహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న భోజన మెనూ, గుడ్లు, పాలు మరియు ఇతర పౌష్టికాహార పదార్థాల నాణ్యతపై ఆరా తీశారు. అంగన్వాడి టీచర్లు, సిబ్బందితో మాట్లాడి పిల్లల ఆరోగ్య పరిస్థితి, హాజరు వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం సక్రమంగా అందించాలని, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సర్పంచ్ కుంజా జాను సూచించారు. కేంద్రంలో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణను కూడా పరిశీలించిన సర్పంచ్, అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఎదగాలంటే అంగన్వాడి సేవలు కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హర్ష నాయక్, పంచాయతీ కార్యదర్శి రాణా ప్రతాప్ ఆశా వర్కర్ సుభద్ర గ్రామ పెద్ద బొజ్జ కృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేంపేట కు చెందిన సుప్రియ రెండు ఉద్యోగాలు సాధించి యువతకు ఆదర్శంగా నిలిచారు

జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం మార్చి 4 జగిత్యాల జిల్లా వేంపేట గ్రామంలో ఇప్ప జలంధర్ కుమార్తె సుప్రియ బ్యాంకింగ్ రంగంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్లర్క్ మరియు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో పీఓ గా రెండు ఉద్యోగాలు సాధించిన సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి శాలువా కప్పి సన్మానించి మిఠాయిలు తినిపించారు రెండు ఉద్యోగాలు సాధించి గ్రామంలో

## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రము ప్రారంభము

గ్రామ స్వరాజ్యా స్వచ్ఛందా సేవ సంస్థ ఆధ్వర్యంలో కథలాపూర్ మండల కేంద్రం లో కుట్టు శిక్షణ కేంద్రం బుధవారం రోజున కథలాపూర్ సర్పంచ్ న్యావనంది శేఖర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు సంస్థ జిల్లా ఇంచార్జ్ చిగుర్ల స్వప్న మాట్లాడుతూ మహిళలకు గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు శిక్షణ నెలరోజుల పాటు నేర్పడం జరుగుతుంది అలాగే శిక్షణ పూర్తయిన తర్వాత సంస్థ ద్వారా సర్టిఫికెట్ కూడా ఇవ్వబడును కావున కథలాపూర్ మహిళలు సద్వినియోగం చేసుకోగలరని అన్నారు ఈ కార్యక్రమంలో ం సర్పంచ్ న్యావనంది శేఖర్ , ఉప సర్పంచ్ చెట్ పల్లి పల్లి ప్రసాద్ మరియు వార్డ్ మెంబర్లు శ్రీకాంత్, దేవేందర్ మరియు సంస్థ మండల ఇంచార్జ్ మౌనిక,సంస్థ సభ్యులు పాల్గొన్నారు

## చక్కెర, టెంకాయలు రూ.5,55,000 లకు వేలం.....

నార్పల మండలం గూగూడు గ్రామంలో బుధవారం శ్రీ కుళ్లాయిస్వామి దేవాలయంలో జరిగిన చక్కెర & టెంకాయలు అమ్ముకొను హక్కునకు బహిరంగ వేలం వేయగా ఎం .రాజశేఖర్ రూ : 5,55,000 లకు పాట పాడుకున్నారు. సంబంధిత సప్లయర్స్ వేలం పాట వాయిదా వేసినట్లు కార్య నిర్వహణాధికారి సాకేతపురం శోభా తెలిపారు. సప్లయర్ వేలం తేదిని ఈనెల 12 కూ వాయిదా వేశమన్నారు.మని ఆలయ కార్యనిర్వాహనాధికారి తెలిపారు. ఈకార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఒన్నూరుస్వామి, గ్రామస్తులు రాజన్న, నరసింహులు, జాఫర్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు...

## బండ్లపల్లిలో పట్టదారు పసుపుస్తకాలు పంపిణీ...

) నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో బుధవారం రెవెన్యూ అధికారులు పట్టాదారు పసుపుస్తకాలు పంపిణీ చేసారు. గతంలో బండ్లపల్లిలో రీసర్వే కార్యక్రమం జరిగింది. సందర్భంగా 714 మంది రైతులకు పెట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో రిసర్వే డీటీ నిరోషా, సర్వేయర్ అనిల్, వీఆరోఓ దాదాఫిరా, విరోఓ లు, వీఏస్ ఏ లు సర్పంచ్ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం కుమారిని వివాహ వేడుకకు జగన్ రాకతో అరకు జనసముద్రంగా మారింది

### నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

అల్లూరి జిల్లా అరకు నియోజకవర్గం వైయస్ఆర్సీపీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం అరకులోయలో జరిగిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం కుమారుడు చాణిక్య , అశ్విని ల వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆహ్వానం మేరకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా అరకులోయకు చేరుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రత్యేక హెలికాప్టర్ లో అరకులోయ కు చేరుకున్న జగన్మోహన్ రెడ్డి అక్కడ నుండి వివాహ వేదిక వద్దకు చేరుకుని నూతన దంపతులైన చాణిక్య, అశ్విలను ఆశీర్వదించారు. అనంతరం ప్రజలకు, వైసిపి నాయకులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ తిరిగి పయనమయ్యారు. అంతకు ముందు హెలిప్యాడ్ వద్ద మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం వైసిపి నాయకులు తో కలిసి ఘన స్వాగతం పలికారు. కాగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అరకులోయ కు విచ్చేస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న వైసిపి శ్రేణులు కార్యకర్తలు వివాహ వేదిక వద్దకు అధిక సంఖ్యలో చేరుకున్నారు . తమ ప్రియతమ నాయకుడు జగన్మోహన్ రెడ్డిని తిలకించి జై జగన్ జై జై జగన్, కాబోయే సీఎం జగన్ అంటూ నినాదాలు చేశారు. ఇదిలా ఉండగా వైయస్ జగన్ అరకులోయ పర్యటన సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు .

## లేటరైట్ అనుమతుల పేరిట ఆదివాసి గిరిజనుల పొట్ట కొట్టొద్దు.

### ప్రజాభిప్రాయ సేకరణలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ.

అడవి తల్లిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసి బిడ్డల పొట్ట కొట్టొద్దని, అదే క్రమంలో వారు సాగు చేస్తున్న విలువైన పంటలు నాశనం అయ్యేందుకు కారణం అవుతున్న లేటరైట్ అనుమతులను ప్రభుత్వాలు వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన నిలిచి ఉద్యమిస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అన్నారు. డోకులూరు గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణతో కలిసి విచ్చేసిన ఆయన ప్రజలకు నష్టం కలిగించే లేటరైట్ అనుమతులకు వ్యతిరేకంగా ఆ ప్రాంత ప్రజలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణకు వ్యతిరేకంగా లేటరైట్ అనుమతులు ఇవ్వడం అన్యాయం అన్నారు. ఈ అనుమతుల వలన స్థానిక గిరిజనులకు అపార నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. వారు పండించే వాణిజ్య పంటలైన కాఫీ, మిరియాలు, పసుపు, రాజ్మా వంటి పంటలు, సేకరించే అటవీ ఉత్పత్తులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. అదే క్రమంలో భూగర్భ జలాలు అంతరించిపోయే ప్రమాదం లేకపోలేదన్నారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. మన్య ప్రాంతంలో ఇప్పటికే అభివృద్ధి పేరిట అటవీ సంపదను నాశనం చేయడం వలన సకాలంలో వర్షాలు కురవని పరిస్థితి తలెత్తిందన్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వాలు మరలా ఒకవైపు లేటరైట్, మరోవైపు బాక్సైట్ అనుమతుల పేరుతో మన్య ప్రాంతంలో గిరిజనులను ఆందోళనకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రజాభిప్రాయ సేకరణకు విచ్చేసిన పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిని తిరుమణి శ్రీ పూజ కు లేటరైట్ అనుమతులను రద్దు చేసేందుకు కృషి చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.

## జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వం పై వాటి యొక్క ప్రయోజనాలను చాటి చెబుతున్న జనసేన నాయకులు చెక్క రాజు ..

తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామంలో జనసేన నాయకులు చెక్క రాజు ఆధ్వర్యంలో ఉద్యమి సాదక్ ప్రధాత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉద్యమి సభ్యత్వం నమోదు కార్యక్రమం జిల్లా నాయకులు ఆదేశాలతో ఉద్యమంగా ఉద్యమి సభ్యత్వాలు ఇంటింటికీ తిరుగుతూ జన సేన పార్టీ యొక్క విధి విధానాలు ఉద్యమి సభ్యత్వ లక్ష్యంగా పెట్టుకొని వాటి యొక్క ఉపయోగాలు ప్రజలకి తెలియజేస్తూ చేస్తున్న జనసేన నాయకులు చెక్క రాజు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీలో సభ్యత్వం కలిగించడంలో ఎంతో ముందుందని దాని వల్ల కలిగే ప్రయోజనాలు మన కుటుంబానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా కు అడ్డుకట్ట వేయండి..

దేవరకద్ర మార్చ్4 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ : దేవరకద్ర మండలంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డు కట్టవేయాలని బుధవారము స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాహా సిల్దార్ దీపికకు మాజీ మండల బి ఆర్ఎస్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. మండల పరిధిలోని వెంకటాయపల్లి గురకొండ వాగులో నుంచి ప్రతిరోజు జోరుగా ఇసుక రవాణా జరుగుతుందని ఎవరు కూడా పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. అధికార పార్టీ నాయకుల అండ దండలతో జోరుగా ఇసుక రవాణా జరుగుతుందని దానికి అధికారులు కూడా వారికే వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రోజు రోజుకు అధికార పార్టీ నాయకులు ఆగడాలు మితిమీరి పోతున్నాయని దానివల్ల ఇసుక రావా ణకు అడ్డు అదుపు లేకుండా పోతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసి భూగర్భ జలాలు ఎండిపోకుండా చూడాలని ఆయన కోరారు. లేనిపక్షంలో తామే స్వయంగా ఆందోళన కార్యక్రమానికి దిగుతామని ఆయన హెచ్చరించారు.

## మణుగూరులో తాగునీటి కష్టాలు: ప్రజల నిరసన

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం గ్రామంలో గత వారం పది రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో, ఖాళీ బిందెలతో మహిళలు నిరసన తెలిపారు. శివలింగాపురం వాసులు త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంపులు రాకపోవడంతో ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నారు. వేసవి ప్రారంభంలోనే ఈ పరిస్థితి నెలకొనడంతో, భవిష్యత్తులో నీటి కష్టాలు మరింత తీవ్రమవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై సంబంధిత అధికారులను సంప్రదించగా, పైప్‌లైన్ మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని, అయితే మెటీరియల్ సరఫరాలో జాప్యం కారణంగా పనులు ఆలస్యమవుతున్నాయని తెలిపారు. ఈ నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ, స్థానిక మహిళలు ఖాళీ బిందెలతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో దీ=హా పార్టీ యువజన అధ్యక్షులు బోశెట్టి రవిప్రసాద్ కూడా పాల్గొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, అధికారులు తక్షణమే స్పందించి, నీటి సరఫరా సమస్యను పరిష్కరించాలని కోరడమైనది. ఈ నిర్లక్ష్యంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలు చేయాలి: బోయిని నారాయణ

మంథని మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు శ్రీరామ్ నగర్‌లో మున్సిపల్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు బోయిని నారాయణ డిమాండ్ చేశారు.శ్రీరామ్ నగర్ గ్రామంలోని రామాలయం దేవాలయంలో ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారని, అయితే ఆలయం వద్ద స్థలం సరిపోవడం లేదని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో తమను గెలిపిస్తే ఎస్ఆర్ఎస్‌పీ కాలువపై సిమెంట్ ఫ్లోరింగ్ పనులు చేపడతామని కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కొద్ది రోజుల్లో శ్రీరామనవమి పండుగ ఉండటంతో, ఈ ఏడాది సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని మంథని మున్సిపల్ పరిధిలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని చెప్పారు. అందుకే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు శ్రీరామ్ నగర్ గ్రామ ప్రజల తరఫున తమ డిమాండ్‌ను వెల్లడిస్తున్నామని బోయిని నారాయణ తెలిపారు. ఆయన మున్సిపల్ 5వ వార్డు నుంచి కాంటెస్టెడ్ కౌన్సిలర్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేశారని పేర్కొన్నారు.

## హోలీ వేడుకల్లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్: పోలీసు సిబ్బందితో కలిసి స్టెప్పులేసిన వైనం

హోలీ పండుగ సందర్భంగా కొత్తగూడెంలో జరిగిన వేడుకల్లో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) రోహిత్ రాజ్, పోలీస్ సిబ్బందితో కలిసి నృత్యం చేసి అందరినీ ఆకట్టుకున్నారు. నిత్యం ఒత్తిడితో కూడిన విధుల్లో ఉండే పోలీసు సిబ్బందికి ఈ కార్యక్రమం ఆహ్లాదాన్ని పంచింది. కొత్తగూడెంలో హోలీ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, తన సిబ్బందితో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వేసిన నృత్య భంగిమలు, స్టెప్పులు అక్కడున్న వారిని ఎంతగానో అలరించాయి. డాన్సర్లను సైతం మైమరిపించేలా ఎస్పీ ప్రదర్శన ఉందని పలువురు ప్రశంసించారు. సాధారణంగా తీవ్రమైన ఒత్తిడితో కూడిన విధుల్లో నిమగ్నమై ఉండే పోలీసు సిబ్బందికి, ఇలాంటి ఉత్సవాలు, సరదాలు వారికి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు పలువురు ఉన్నతాధికారులు, కానిస్టేబుల్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. వారు రంగులు చల్లుకుంటూ, పాటలకు నృత్యం చేస్తూ ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ, పండుగల సందర్భంగా ప్రజలందరూ శాంతియుతంగా, సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజల భద్రతే తమ ప్రథమ కర్తవ్యమని ఆయన పునరుద్ఘాటించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంపై తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎస్పీతో కలిసి ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం తమకు మరింత ఉత్సాహాన్నిచ్చిందని, విధి నిర్వహణలో మరింత అంకితభావంతో పనిచేయడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ఈ వేడుకలు పోలీసుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించడానికి కూడా సహాయపడ్డాయి.

## ఘనంగా రజిని సాయిచందు జన్మదిన వేడుకలు

ఆత్మకూరు మండల ప్రతినిధి/వనపర్తి జిల్లా అమరచింత ముద్దుబిడ్డ గిడ్డంగుల సంస్థ దివంగత మాజీ చైర్మన్ సాయి చందు సతీమణి రజిని సాయిచందు పుట్టినరోజు వేడుకలలో భాగంగా అమరచింతలోని సాయి చందు విగ్రహం దగ్గర కేక్ కటింగ్ కార్యక్రమం అనంతరం అమరచింత జడ్పీహెచ్ఎస్ స్కూల్ లోని పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు అందించడం జరిగింది. విద్యార్థులు పరీక్షలలో అత్యధిక మార్కులతో అమరచింతకు పేరు తీసుకురావాలని కోరారు. అలాగే డిఎంఆర్ఎం హాస్పిటల్ లోని పేషెంట్స్ కు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరచింత రాజేందర్ సింగ్, భూషణం గౌడ్, ఎస్సే రాజు, జై సింహ రెడ్డి, బాలరాజు, బిఎస్ రాజ్ కుమార్ మున్సిపల్ కౌన్సిలర్స్ హర్ష, వెంకటేష్, తిరుమలేష్, డి.శేఖర్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూలమల్ల మీదుగా బస్సులు నడపాలని పాలమూరు రీజినల్ మేనేజర్ కు వినతి

ఆత్మకూరు మండల ఆత్మకూరు మండల కేంద్రం నుండి మూలమల్ల గ్రామం మీదుగా బస్సులను నడపాలని పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ రెకమెండు లెటర్ తో బుధవారం మహబూబ్ నగర్ రీజనల్ మేనేజర్ ని కలిసి లెటర్ ను అందజేయడం జరిగింది. ఈ విషయమై గద్వాల్ నుండి మూలమల్ల వయా ఆత్మకూరు బస్సు రావడం కొరకు అలాగే గతంలో

# రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్.. 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ..




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ప్రతినిధి మార్చి 04 ఆర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ :రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే వేసవి కాలం దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది.ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని రాష్ట్రాలకు కేంద్ర పౌర సరఫరాల శాఖ లేఖలు రాసింది. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తీసుకుంది.

### సన్న బియ్యం నిల్వల సామర్థ్యంపై ఆందోళన:

దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల సంఖ్య పెరిగింది. దాదాపు కోటికి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా ఇవ్వాలని కేంద్రం సూచించడంతో ఆ మేరకు సరిపడా బియ్యం కోటా నిలువలు, సాధ్యాసాధ్యాలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది.

### సమస్యలు:

ఒకేసారి మూడు నెలల కోటా పంపిణీ చేయాలని కేంద్రం యోచిస్తుండగా గత అనుభవాల దృష్ట్యా అనేక సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతేడాది వర్షాకాలంలో ఒకే దఫా మూడు నెలల కోటాను పంపిణీ చేశారు. ఆ సమయంలో ఇటు లబ్ధిదారులు, రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు నెలల బియ్యం కోటా ఒకేసారి పంపిణీ చేయడం ద్వారా రవాణా ఛార్జీల ఖర్చు తగ్గనుండటంతోపాటు.. డీలర్లు, హమాలీ కూలీ కలిసొచ్చే అవకాశముంది. కానీ ఆ బియ్యం నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో అది డీలర్లకు సమస్యగా మారింది. ఇక మూడు నెలలకు సంబంధించి మూడు ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉంది. దీనికి తోడు సర్వర్ సమస్యలతో ఒక్కో కార్డుకు దాదాపు 15-20 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సమస్యలను అధికారులు పరిష్కరించాల్సి ఉంది

## వాట్సప్‌చాట్ ఆధారంగా విడాకులు మంజూరు చేయలేం



ముంబయి : జీవితభాగస్వామికి ఖండించే అవకాశం కూడా లేకుండా కేవలం వాట్సప్‌చాట్‌ల్లో క్రూరత్వం ఆధారంగా విడాకులు మంజూరు చేయలేమని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. కుటుంబ కోర్టు ఉత్తర్వును సవాలు చేస్తూ, హైకోర్టును ఆశ్రయించిన మహిళ పిటిషన్‌పై ధర్మాసనం పైవిధంగా స్పందించింది. తన వాదనను వినిపించేందుకు లేదా వ్యతిరేకించేందుకు తనకు అవకాశం ఇవ్వలేదని ఆ మహిళ పిటిషన్‌లో పేర్కొంది. భర్త సమర్పించిన సాక్ష్యాలను (వాట్సప్ చాట్‌లను) తోసిపుచ్చడానికి భార్యకు అవకాశం ఇవ్వడంలో కుటుంబకోర్టు విఫలమైందని జస్టిస్ భారతి దాంగ్రే, జస్టిస్ మంజుషా దేశ్ పాండేలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. కేవలం వాట్సప్ చాట్ మీద ఆధారపడి, విడాకులను మంజూరు చేయలేమని నాసిక్ జిల్లా కుటుంబ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను గతవారం ధర్మాసనం కొట్టివేసిన సంగతి తెలిసిందే. భార్య వాదనలు వినిపించడానికి, సాక్ష్యాలను సమర్పించడానికి అవకాశం కల్పించడానికి ఈ కేసును తిరిగి కుటుంబ కోర్టుకు అప్పగించాలని ధర్మాసనం ఆదేశించింది. మధ్యవర్తిత్వం ద్వారా కేసును పరిష్కరించేందుకు గత అవకాశాలను కూడా పరిశీలించాలని ధర్మాసనం పేర్కొంది. విడాకులు కోరుతూ మహిళ భర్త తమ వాట్సప్ చాట్‌ను కుటుంబ కోర్టుకు సమర్పించారు. మహిళ తమ నివాసాన్ని నాసిక్ నుండి పూణెకు మార్చాలని, విడిగా ఉండాలని డిమాండ్ చేసిందని పేర్కొన్నారు. ఆమె తన అత్తగారు మరియు వదినపై అవమానకరమైన వ్యాఖ్యలు చేసినట్లు తెలిపారు. ఆ మహిళ తన వాట్సప్ చాట్‌లో భర్తపై ఒత్తిడి తీసుకువచ్చిందని, భావోద్వేగంతో బ్లాక్‌మెయిల్ చేసిందని, అసభ్యకరమైన భాషను వినియోగించిందని .. దీంతో భర్తపై క్రూరత్వం చూపినందున అతను విడాకులకు అర్హుడని కుటుంబ కోర్టు తీర్పునిచ్చింది.ం

## క్రియాశీల రాజకీయాల్లోకి నితీష్ కుమారుడు



పాట్నా : బీహార్ సీఎం నితీష్ కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్ త్వరలో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించే అవకాశముందని పార్టీ సీనియర్ నేత, మంత్రి శ్రావణ్ కుమార్ తెలిపారు. "హోలీ సందర్భంగా నిశాంత్ త్వరలో రాజకీయాల్లోకి రానున్నారు" అని ఆయన మీడియాకు చెప్పారు. అధికార ఎన్డీఏ మిత్రపక్షమైన జనతాదళ్ (యునైటెడ్) నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు సభ్యుల పదవీకాలం ఏప్రిల్ 9న ముగియనుంది. వీరిలో రాజ్యసభ ఉపాధ్యక్షుడిగా కూడా ఉన్న హరివంశ్ నారాయణ్ సింగ్, కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి రామ్ నాథ్ ఠాకూర్ ఉన్నారు. మార్చి 16న జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు మార్చి 5 నామినేషన్ల గడువు నేపథ్యంలో మంత్రి శ్రావణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీహార్ నుంచి మొత్తం 16 రాజ్యసభ స్థానాల్లో ఐదు స్థానాలు ఖాళీ అవుతున్నాయి. వీటిలో జేడీయూ నుంచి ఇద్దరు, మిత్రపక్షం రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) చీఫ్ ఉపేంద్ర కుష్వాహా ఒకరు, ప్రతిపక్ష రాష్ట్రీయ జనతా దళ్ నుంచి ప్రేమ్ చంద్ గుప్తా, అమరేంద్ర ధరి సింగ్ పదవీకాలం ముగుస్తోంది. 243 సభ్యుల అసెంబ్లీలో 202 మంది ఎమ్మెల్యేల మద్దతుతో ఎన్డీఏ సులభంగా నాలుగు స్థానాలు గెలుచుకునే స్థితిలో ఉంది. ఐదో స్థానంపై ఎన్డీఏ, మహాఘటబంధన్ మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. జేడీయూ నుంచి నిశాంత్ కుమార్ పేరుతో పాటు రామ్ నాథ్ ఠాకూర్ పేరు కూడా చర్చల్లో ఉంది. అయితే హరివంశ్ నారాయణ్ సింగ్‌కు ఈసారి అవకాశం దక్కకపోవచ్చని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.ం

## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



పశ్చిమాసియా : పశ్చిమాసియాలో బాంబుల వర్షం కురుస్తోంది. మరోవైపు ప్రపంచ ఇంధన సరఫరాకు జీవనాడి అయిన హర్మూజ్ జలసంధిని ఏ నౌక దాటాలని చూసినా నిప్పుపెడతామని ఇరాన్ చేసిన హెచ్చరికలతో చమురు ధరలు పెరుగుతున్నాయి. ఈ అంతర్జాతీయ పరిణామాలు రానున్న రోజుల్లో దేశీయంగా ఎలాంటి ప్రభావం చూపుతాయో తెలియని అనిశ్చితి మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీస్తోంది. దీంతో బుధవారం దేశీయ మార్కెట్లు భారీ నష్టాల్లో ప్రారంభమయ్యాయి. ట్రేడింగ్ ప్రారంభంలో సెన్సెక్స్ 1,700 పాయింట్ల మేర క్షీణించింది. నిఫ్టీ 24,400 దిగువన కదలాడుతోంది. ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 1,670 పాయింట్ల మేర పతనమై 78,565 వద్ద ఉంది. నిఫ్టీ 513 పాయింట్లు కోల్పోయి 24,351 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ సూచీలో ఇన్ఫోసిస్, కోల్ ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టీసీఎస్, ఓఎన్‌జీసీ షేర్లు లాభాల్లో ఉండగా.. లార్సెన్, టాటా స్టీల్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, శ్రీరామ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాల్లో కదలాడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు కూడా భారీ నష్టాల్లో ఉన్నాయి. మంగళవారం అమెరికా మార్కెట్లు నష్టాల్లో ముగియగా.. నేటి ట్రేడింగ్‌లో ఆసియా మార్కెట్లు కూడా అదే బాటలో ఉన్నాయి. దక్షిణ కొరియా కొస్పి 12 శాతం మేర పడిపోయింది. దాంతో ట్రేడింగ్‌ను నిలిపివేయాల్సిన పరిస్థితి తలెత్తింది. కాగా.. భారత్ చమురు అవసరాల్లో 85 శాతం దిగుమతుల వల్లే తీరుతున్నాయి. ఇప్పటికే పశ్చిమాసియాలో ఘర్షణలు మొదలై ఐదు రోజులు అవుతుండగా.. ఇంకా ఎన్ని రోజులు కొనసాగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. యుద్ధం తీవ్రమవుతుండటంతో ముడిచమురు ధరలు పెరుగుతున్నాయి. ఇవన్నీ మదుపర్లను అనిశ్చితిలోకి నెట్టేస్తున్నాయి. భారత్‌లో ద్రవ్యోల్బణం, ఆర్థికవృద్ధిపై ఈ ప్రభావం గురించి ఆందోళనలు నెలకొన్నాయి. యుద్ధం ముదురుతూ ఉంటే.. వాణిజ్యలోటు పెరుగుతుందని, రూపాయి బలహీనపడుతుందని, కార్పొరేట్ ఆదాయాలపై ఒత్తిడి ఉంటుందని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్‌లో చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్స్ స్ట్రాటజిస్ట్ వీకే విజయ్ కుమార్ అంచనా వేశారు. ట్రేడింగ్ ప్రారంభంలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీలో లార్సెన్ అండ్ టర్బో స్టాక్ 7 శాతం మేర కుంగింది. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ 3.5 శాతం క్షీణించింది. వార్ ఎఫెక్ట్‌తో అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి క్షీణించి, జీవనకాల కనిష్ఠాలకు పడిపోయింది. నేటి సెషన్‌లో 69 పైసలు కోల్పోయి, ఏకంగా 92.18 మార్క్‌ను తాకింది.ం

## ఉపాధి పథకాన్ని రద్దు చేసే కుట్ర బిజెపి చేస్తుంది



చీరాల (బాపట్ల) : పేదలకు అనుకూలంగా ఉపాధిపరంగా ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రను కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చేస్తుంది అని రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి విమర్శించారు. బుధవారం ఇంకొల్లు సినిమా హాల్ సెంటర్ లో ఉపాధి హామీ పథకం గురించి నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సభలో పాల్గొన్న ఉపాధి హామీ కూలీలు పలువురితో ముందుగా వారి అభిప్రాయాలన్ని బహిరంగంగా తెలిపారు. సభలో వారు చెప్పిన సమస్యలు విన్న అనంతరం షర్మిలా మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ .... కాంగ్రెస్ హయాంలో పేదల కోసం ఉపాధి కోసం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్ర కొనసాగిస్తుందని విమర్శించారు. అందులో భాగంగా ముందుగా మహాత్ముని పేరు తొలగించి విబి జి రాంజీ ఉపాధి హామీ పథకం అని నామకరణం చేశారన్నారు. తదుపరి ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టే విధంగా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని 125 రోజులకు పొడిగించామన్నారు. గతంలో వందరోజులకే పని కల్పించిన ఈ పథకాన్ని పేరుకు 125 రోజులు పని దినాలు కల్పించాము అని చెబుతున్నప్పటికీ అందులో చిత్తశుద్ధి లేదన్నారు. గతంలో గ్రామంలో పేద ప్రజలే తమకు పనిలేదని ఉపాధి కోసం గ్రామంలో పెద్దలను అధికారులను సంప్రదిస్తే వారికి ఉపాధి చూపించేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించేవారన్నారు. అయితే ప్రస్తుత నూతన విధానంతో అందుకు అవకాశం లేదన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఎంతో మంచి గొప్ప పథకాన్ని తొలగించే ప్రయత్నం బిజెపి చేస్తుందని అన్నారు. పథకాన్ని గుండు సున్నా చుట్టేలా చేస్తుందన్నారు. ఇది బిజెపికి డబ్బులు వచ్చే పథకం కాదని అందువలన తొలగించారని అన్నారు.

# భారీ జీతంతో సమ్తృప్తే!

## ఐటీ జాబ్ మార్కెట్లో భిన్నమైన పరిస్థితి ఆసక్తి కలిగిస్తున్న 'బ్లైండ్'యాప్ నివేదిక

భారీ జీతం అందుకోవాలి. వృత్తిపరంగా ఎదగాలి. ప్రపంచస్థాయిలో గుర్తింపు రావాలి. ఇదీ ఓ సగటు భారతీయ టెకీ మనసులో మాట. ఇందుకోసం అంతర్జాతీయ దిగ్గజ టెక్ కంపెనీల్లో పనిచేయాలని ఆకాంక్షిస్తుంటారు. అయితే అధిక వేతనం ఎల్లప్పుడూ పని ప్రదేశంలో సంతృప్తిని, వృత్తిపరమైన ఎదుగుదలను అందించలేదని ఒక నివేదిక వెల్లడించింది. ప్రధాన సంస్థలలో పని వాతావరణాన్ని అంచనా వేయడానికి 40,686 మంది ఉద్యోగుల రేటింగ్స్, జీతాల డేటాను విశ్లేషించిన అమెరికాకు చెందిన ప్రొఫెషనల్ కమ్యూనిటీ యాప్ 'బ్లైండ్'ఓ నివేదికను రూపొందించింది. పని ప్రదేశంలో సంతృప్తి, వృత్తిపరమైన ఎదుగుదల అవకాశాలు, మేనేజ్‌మెంట్ పనితీరును విశ్లేంచింది. మన దేశంలో టెకీలు కోరుకుంటున్న ప్రధాన కంపెనీల జాబితా ఒకటైతే.. భారత్‌లో పనిచేయడానికి ఉత్తమ సంస్థలుగా పేరొందిన సంస్థల జాబితా వేర్వేరుగా ఉండటం ఆసక్తికరం.

### భారీ వేతనం ఉంటే..

పోటీతత్వంతో కూడిన నేటి ఉద్యోగ మార్కెట్‌లో సరైన పని ప్రదేశాన్ని ఎంచుకోవడం మునుపటి కంటే ఇప్పుడు చాలా కీలకంగా మారింది. చాలామంది నిపుణులు కేవలం జీతంపైనే కాకుండా వృత్తిపరమైన ఎదుగుదల, పని సంస్కృతి, దీర్ఘకాలిక స్థిరత్వంపై కూడా



దృష్టి సారిస్తున్నారు. పని--జీవిత సమతుల్యత ఉద్యోగుల సంతోషాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుందని తేలింది. కెరీర్‌ను మార్చుకోవాలనుకునే నిపుణులకు జీతం ఇప్పటికీ ప్రధాన ఆకర్షణగా ఉంది. అంటే భారీ వేతనం ఉంటే కెరీర్ మారేందుకు సిద్ధం అన్నమాట.

### టాప్--15లో లేవు..

భారత్‌లో టెకీలు, జాబ్ మార్కెట్లోకి అడుగుపెట్టేవారు అత్యధికంగా కోరుకునే సంస్థల జాబితాను బ్లైండ్ రూపొందించింది. ఇందులో అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, అట్లాసియన్, ఫ్లిప్‌కార్ట్, జీటా, ఇన్‌మోబి, టెకియన్ కార్ప్, ఉబర్, వాల్‌మార్ట్, సేల్స్‌ఫోర్స్, ఎడోబ్, మెటా, ఒరాకిల్, షేర్‌చాట్ ముందు వరుసలో ఉన్నాయి. బ్లైండ్ బెస్ట్ వర్క్‌ప్లేసెస్ జాబితాలో అత్యుత్తమ రేటింగ్ పొందిన టాప్--10 కంపెనీల్లో ఎన్విడియా, గూగుల్, యాపిల్, అకామాయ్ టెక్నాలజీస్, వీఎమ్‌వేర్, ఎడోబ్, టార్గెట్, క్రెడ్, నోకియా, థాట్‌వర్క్స్ ఉన్నాయి. గూగుల్, ఎడోబ్ మాత్రమే ఈ రెండు జాబితాల్లోనూ నిలిచాయి. అమెజాన్, మైక్రోసాఫ్ట్, మెటా వంటి భారీ వేతనాలు ఇచ్చే కంపెనీలు టాప్--15 బెస్ట్ వర్క్‌ప్లేసెస్‌లో చోటు సంపాదించుకోలేకపోయాయి. ఎన్విడియా, యాపిల్, అకామాయ్ టెక్నాలజీస్ వంటి అత్యుత్తమ రేటింగ్ పొందిన సంస్థలకు అత్యధికంగా కోరుకునే కంపెనీల జాబితాలో స్థానం దక్కలేదు.

### ఉద్యోగుల సెంటిమెంట్..

అధిక జీతాలు ఎల్లప్పుడూ ఉద్యోగ సంతృప్తితో సంబంధం కలిగి ఉండవని ఈ అధ్యయనం ద్వారా వెల్లడైంది. అత్యధిక జీతాలు ఇచ్చే కంపెనీలలో మూడో వంతు కంటే తక్కువ మాత్రమే అత్యుత్తమ రేటింగ్ పొందిన పని ప్రదేశాల జాబితాలో ఉన్నాయి. ఆర్థిక ప్రోత్సాహకాలు ప్రతిభను ఆకర్షించినప్పటికీ ఉద్యోగులను నిలుపుకోవడంలో, వారిని ఉత్సాహపరచడంలో పని సంస్కృతి, నాయకత్వం కీలక పాత్ర పోషిస్తాయని నిరూపితమైంది. ఉద్యోగుల సంతృప్తి అనేది కేవలం జీతంపై మాత్రమే కాకుండా ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుందని నివేదిక స్పష్టం చేసింది. ఉద్యోగి ఏదేని కంపెనీలో దీర్ఘకాలం కొనసాగాలంటే నాయకత్వ నాణ్యత, వృత్తిపరమైన అభివృద్ధి, పని సంస్కృతి ఇప్పటికీ కీలకమైనవి. ఆర్థిక ప్రోత్సాహకాలతోపాటు సహాయక వాతావరణాన్ని సమతుల్యం చేసే సంస్థలు మాత్రమే నైపుణ్యం కలిగిన నిపుణులను నిలుపుకోగలవు, బలమైన ఖ్యాతిని నిర్మించుకోగలవని తెలిపింది.

### ఏడాదిలో భారత్‌లోని నిపుణులు వెతికిన కంపెనీలు, పదాలు...

అత్యధికంగా వెతికిన కంపెనీల పేర్లు: మైక్రోసాఫ్ట్, గూగుల్, ఉబర్, అమెజాన్, సేల్స్‌ఫోర్స్, మెటా, అట్లాసియన్, యాపిల్, క్వాల్‌కామ్, ఈబే. తరచూ సెర్చ్ చేసిన పదాలు: లేఆఫ్, ఆఫర్, హెచ్--1బీ, మెటా ఇండియా, గూగుల్ ఇండియా, మెటా లండన్.

# రంగుల పండుగ... హోలీ



ప్రకృతి వర్ణభరితంగా ఉంటుంది. వసంతాగమన వేళ చెట్లు చేమలు హరితహాసాలు చిందిస్తాయి. చెట్లకు, మొక్కలకు పూచే పువ్వులు రకరకాల రంగులతో కనువిందు కలిగిస్తాయి. నేల మీద మట్టిలోనూ రకరకాల వన్నెలు కనిపిస్తాయి. ప్రతిరోజూ పొద్దుపొడుపు నుంచి పొద్దుగూకే లోపు నీలాకాశం కూడా వన్నెలు మారుతూ ఉంటుంది. నింగిలో ఎగిరే పక్షులు, నేల మీద సంచరించే జీవులు నానా రంగుల్లో ఉంటాయి. వర్షర్తువులో ఆకాశంలో మెరిసే ఇంద్రచాపం సప్తవర్ణాలతో అలరిస్తుంది. దేశదేశాల్లోని మనుషుల్లోనూ వర్ణవైవిధ్యం కనిపిస్తుంది. జీవవైవిధ్యమే కాదు, అందులోని వర్ణవైవిధ్యమూ ప్రకృతి సహజ లక్షణం. నేలకూ నింగికీ నడుమ కనిపించే వన్నెచిన్నెలే ప్రకృతి చేవ్రాలు. ఒకవేళ రంగులే లేకుంటే, ప్రకృతి ఎంత నిస్సారంగా ఉండేది! ఒకవేళ అన్నీ ఏకవర్ణంలోనే ఉంటే, ప్రకృతి ఎంత నిర్లిప్తంగా ఉండేది! వర్ణహీనత అయినా, ఏకవర్ణ పరివ్యాప్తి అయినా ప్రకృతికి స్వభావ విరుద్ధాలు. వర్ణవైవిధ్యాన్ని పండుగ చేసుకోవడానికి వసంతోత్సవం లాంటి వేడుకలు మొదలయ్యాయి. ఒకరి మీద మరొకరు రంగులు చల్లుకోవడం ఒక సామూహిక వినోదమే కాదు, వైవిధ్యానికి ఆమోదం కూడా! రుతువులు మారినప్పుడల్లా ప్రకృతి తన వర్ణాలను మార్చుకుంటుంది. ప్రకృతి తన భావోద్వేగాలను వర్ణలిపిలో వ్యక్తం చేస్తుంది. 'రంగులు కూడా స్వభావాల మాదిరి గానే భావోద్వేగాలను అనుసరిస్తాయి' అన్నాడు ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు పికాసో. రంగుల మర్మం చిత్రకారులకెరుక, కవులకెరుక! 'కాలమనియెడు చిత్రకారుండు గీచినవి / ఆరు ఋతువుల శబల చిత్రాల వృత్త / నర్తనమ్మిది ఋతువైభవ శ్రేణి దీప్త / లలర చక్రమాగక నిరతము తిరుగుచుండు' అన్నారు సాంధ్యశ్రీ. వైవిధ్యం ప్రకృతి స్వభావం. వైవిధ్యం ప్రజాస్వామిక లక్షణం. 'వైవిధ్యంతోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. నిరంకుశత్వం వైవిధ్యాన్ని వ్యతిరేకిస్తుంది' అని అమెరికన్ దౌత్యవేత్త సామ్ బ్రౌన్‌బ్యాక్ అన్నారు. ప్రకృతిలో మనుషులూ భాగమే! ప్రకృతిలోని వైవిధ్యమంతా మనుషుల్లోనూ ఉంటుంది. అందుకే ప్రపంచంలో లెక్కకు మిక్కిలి భాషలు ఉన్నాయి; రకరకాల సంస్కృతులు ఉన్నాయి; మనుషులు సృష్టించిన కళలలో అనేకానేక శైలీభేదాలు ఉన్నాయి. వైవిధ్యమే లేకుంటే, మానవ సృజనకు ఆస్కారమెక్కడ? వైవిధ్యమే లేకుంటే మన జీవితాలు ఎంత నిస్సారంగా మారిపోతాయో ఊహించు కోగలమా? అనాదిగా మానవాళి వైవిధ్యాన్ని ఆమోదిస్తూనే ఉంది. అందుకు నిదర్శనమే హోలీ వంటి వసంతోత్సవాలు. హోలీ పండుగ గురించిన పురాణగాథలు ఎలా ఉన్నా, ఇది వైవిధ్యాన్ని వేడుక చేసుకునే రంగుల పండుగ. హోలీ వంటి పండుగలు ఇతర దేశాల్లోనూ ఉన్నాయి. గ్రీస్ దేశంలో జరుపుకొనే 'ఫ్లోర్ వార్' తీరు దాదాపు హోలీ మాదిరిగానే ఉంటుంది. ఈ వేడుకలో జనాలంతా వీథుల్లోకి చేరి, రంగులు కలిపిన పిండిని ఒకరిపై ఒకరు చల్లుకుంటారు. ఇరాన్‌లో జరుపుకొనే 'చహార్‌శంబే సూరీ' పండుగలో కూడా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటారు. గ్రీస్, ఇరాన్ దేశాల్లో కూడా ఈ రంగుల పండుగలను వసంతారంభంలోనే జరుపుకొంటారు. ప్రకృతిలోనే వైవిధ్యం ఉన్నప్పుడు మనుషుల్లోని వైవిధ్యాన్ని ఆమోదించడానికి శషభిషలు పడటంలో అర్థంలేదు. అయినా, కొందరికి వైవిధ్యం నచ్చదు. ప్రపంచమంతా తమ తీరులోనే ఉండాలనే మంకుపట్టు వారిది. ఇలాంటి మొండిశిఖండులకు దేశాధి కారం చేతికొస్తే, ప్రజలకు నిత్యనరకం తప్పదు. ఉదాహరణకు ఉత్తర కొరియానే తీసు కుందాం. కిమ్ జాంగ్ ఉన్ పాలనలో అక్కడ నెత్తిమీద జుట్టు కత్తిరించుకునే తీరుకూ పరిమితులు ఉన్నాయి. ప్రభుత్వామోదానికి భిన్నమైన తీరులో నెత్తిమీద జుట్టు పెంచుకుంటే, అక్కడ అంతే సంగతులు! వైవిధ్య వ్యతిరేక ధోరణులు ఇప్పుడు ప్రపంచ మంతటా ప్రబలుతున్నాయి. ఆహార, ఆచార, ఆలోచనా వైవిధ్యాలను విభేదాలుగా పరిగణించి, అసహనానికి ఆజ్యంపోసే శక్తులు కల్లోలాలను రెచ్చగొడుతున్నాయి. జీవ వైవిధ్యాన్నే కాదు, మానవాళిలోని సమస్త వైవిధ్యాలను కాపాడుకుంటేనే అది అసలైన వసంతోత్సవం కాగలదు; అదే అసలైన రంగుల పండుగ కాగలదు.

# పశ్చిమాసియా మంటలు!

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూల బాధ్యతారహిత చర్యతో ఒక్కసారిగా పశ్చిమాసియా నిప్పులకొలిమైంది. శనివారం ఉదయం ఒక పథకం ప్రకారం ఇజ్రాయెల్, అమెరికా సైనిక బలగాలు ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా అనేక నగరాలు, పట్టణాలపై బాంబులతో, క్షిపణులతో విరుచుకుపడి ఆరంభంలోనే ఇరాన్ మత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీతోపాటు ఆయనతో చర్చిస్తున్న కీలకమంత్రులు, రక్షణరంగ బాధ్యులతో సహా దాదాపు 30 మందిని హత మార్చాయి. పర్యవసానంగా యుద్ధం ఆరంభమైన మూడో రోజుకే ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియా దేశాలన్నీ భగ్గున మండుతున్నాయి. అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా సాగుతున్న ఈ దాడులతో కోట్లాదిమంది ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టు కుని ఉన్నారు. మంగళవారం విమాన రాకపోకలు మొదలెడతామని దుబాయ్ అంటు న్నది. సాధ్యాసాధ్యాలపై సంశయాలున్నాయి. సాధారణంగా యుద్ధం తొలి దశలో దేశాధినేతలు, ఇతర కీలక బాధ్యుల జోలికి పోరు. చర్చలకు రప్పించటం, రాజీ తప్ప మరే మార్గమూ లేదన్న అభిప్రాయం కలిగించడం దీని వెనకుండే వ్యూహం. కానీ ట్రంప్, నెతన్యాహూల దుందుడుకుతనం ఆ అవ కాశానికి శాశ్వతంగా తలుపులు మూసింది. అందుకే యుద్ధం ఎడతెగకుండా సాగుతుందన్న అభిప్రాయం బలపడుతోంది. బాలలపై లైంగిక నేరాలకు పాల్పడ్డ ఎప్‌స్టీన్‌తో ఉన్న నీతిబాహ్య సంబంధాలు బట్టబయలు కావటం, స్వీయ తప్పిదాలతో అమెరికా ఆర్థిక వ్యవస్థ దివాలా స్థితికి చేరుకుని సాధారణ ప్రజానీకం దుర్భరమైన స్థితిలో బతుకీడ్వటంవంటి పరిణామాల నేపథ్యంలో వచ్చే నవంబర్ మధ్యంతర ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలిసి ట్రంప్ ఈ దుస్సాహసానికి తెగించారు. అటు పీకల్లోతు అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయి పదవీభ్రష్టత్వం, జైలు తప్పవని బెంగటిల్లుతున్న నెతన్యాహూ సరిజోడీ అయ్యారు. ఇద్దరికిద్దరూ ప్రపంచాన్ని ప్రమాదపుటంచుల్లోకి నెట్టారు. అంతక్రితం మాటెలా ఉన్నా పశ్చిమాసియాకు సంబంధించి అమెరికా మూడున్నర దశాబ్దాలుగా కట్టుకథలతో కాలక్షేపం చేస్తోంది. అకారణంగా దాడులకు దిగుతూ, జనహననానికి పాల్పడుతూ తప్పుడు సాకులు వెదుకుతోంది. మొదట ఇరాక్--కువైట్‌ల మధ్య చిచ్చురగిల్చి, ఆ



తర్వాత ఇరాక్‌ను అదుపు చేయడానికంటూ 1990--91లో 'ఆపరేషన్ డిజర్ట్ స్టార్మ్' పేరిట అమెరికా విరుచుకుపడింది. కనీసం అప్పుడు భద్రతా మండలి అనుమతి తీసుకుంది. 35 దేశాలను తోడుతెచ్చుకుంది. అసత్యాలే చెప్పినా దేశ ప్రజలనుద్దేశించి సీనియర్ బుష్ నాలుగు దఫాలు ప్రసంగించారు. కానీ చివరకు అదంతా అమెరికా మాయోపాయం వల్లే జరిగిందని ఆలస్యంగా గ్రహించిన చాలా దేశాలు సీనియర్ బుష్ కుమారుడు జార్జి డబ్ల్యూ బుష్ ఆధ్వర్యంలో సాగిన 2003 నాటి 'ఆపరేషన్ ఇరాకీ ఫ్రీడమ్' యుద్ధానికి మొహం చాటేశాయి. 'జీవ రసాయన ఆయుధాల' సాకుతో జరిపిన ఆ యుద్ధానికి బ్రిటన్, పోలెండ్, ఆస్ట్రేలియాలు మాత్రమే సహకరించాయి. భద్రతామండలి ఆమోదం దక్కలేదు. 2015 నాటికి 'జీవ రసాయన ఆయుధాలు' కూడా బూటకమని తేలింది. అందుకే కావొచ్చు... ట్రంప్ భద్రతామండలి సంగతలా ఉంచి, కనీసం చట్ట ప్రకారం అమెరికా ప్రతినిధుల సభ అనుమతి సైతం తీసుకోకుండా ఇప్పుడు చిచ్చు రగిల్చారు. ప్రపంచంలో జరిగే ఏ యుద్ధంలోనూ తలదూర్చబోనని హామీ ఇచ్చి ట్రంప్ గద్దెనెక్కారు. తీరా అందుకు విరుద్ధమైన పోకడలుపోతున్నారు. వాస్తవానికి అమెరికా--ఇరాన్‌లు ఒప్పందానికి చేరువలోవున్నాయని మధ్యవర్తి ఒమన్ ప్రకటించింది. కానీ 24 గంటలు గడవకుండానే ఏకపక్షంగా ట్రంప్ ఈ దుస్సాహసానికి తెగబడ్డారు. ఇరాన్‌తో స్నేహం నటిస్తూనే సౌదీ ద్రోహం చేసిందనీ, ఖమేనీపై దాడి వెనక దాని పాత్ర ఉన్నదనీ మీడియా కథనం. తమ సైనిక స్థావరాలుంటే ఇరుగుపొరుగు కన్నెత్తి చూడరని చెబుతూ 80వ దశకం నుంచి గల్ఫ్ దేశాలన్నిటా అమెరికా వాటిని నెలకొల్పింది. ఇరాన్ ప్రతీకార దాడులు అదంతా భ్రమగా తేల్చాయి. ఇప్పుడు హోర్మూజ్ జలసంధి మూతబడింది. ట్రంప్-- నెతన్యాహూ ద్వయం కదిలించిన ఈ తేనెతుట్టె ఇంకెన్ని పరిణామాలకు దారి తీస్తుందో,ఎంత జన నష్టానికీ, విధ్వంసానికీ కారణమవుతుందో చూడాల్సి ఉంది.

# రోబో సలహాలు.. మంచివే!

**దేశంలో వేగంగా పెరుగుతున్న రోబో అడ్వైజర్లు**
**ఇన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ మొత్తం ఆటోమేటిక్‌గానే...**
**తక్కువ వ్యయాలతో సలహా, నిర్వహణ సేవలు**
**యాప్‌లతో ఈజీ కావటంతో ఆకర్షితులవుతున్న యువత**
**తొలిసారిగా ఇన్వెస్ట్ చేసే వారు, బిజీగా ఉండే ప్రొఫెషనల్స్‌కి బెటర్**

మీరుఇన్వెస్ట్ చేయాలనుకుంటున్నారా? సలహాదారులను ఆశ్రయిస్తున్నారా? వారికి చెల్లించాల్సిన ఫీజు ఎక్కువగా ఉందని ఆలోచిస్తున్నారా? సలహాదారులు ఎందుకులే... అనుకుంటూ మీకు తోచినట్లు ఇన్వెస్ట్‌మెంట్లు చేసి చేతులు కాల్చుకుంటున్నారా? పోనీ సలహాదారులు చెప్పినట్లే చేసినా కూడా వారి ఫీజులు పోను పెద్దగా రిటర్న్లు రావటం లేదా? 'నేను పెట్టేది తక్కువ మొత్తమే కదా! ఆర్థిక సలహాదారులు ఎందుకులే' అని అనుకుంటున్నారా? ఇలాంటి వాటన్నిటికీ సమాధానమే కొత్తతరం రోబో అడ్వైజర్లు. చౌకగా పోర్టుఫోలియోలను నిర్వహించుకోవటమే కాదు... ఆకర్షణీయమైన లాభాలూ సొంత చేసుకోవచ్చు. ఈ తరం ఎక్కువగా ఆసక్తి చూపుతున్న రోబో అడ్వైజర్ల గురించి సమగ్రంగా చెప్పేదే ఈ 'వెల్త్ స్టోరీ'... దశాబ్దాలుగా ఇన్వెస్టింగ్ చేయడమంటే ఆర్థిక సలహాదారును కలవడమే కాదు. చాంతాడంత ఫారాలూ నింపాల్సి వచ్చేది. అడ్వైజరీ ఫీజులు ఎక్కువే. దీంతో ఇదంతా చాలా పెద్ద వ్యవహారంగా ఉంటూ వస్తోంది. కానీ ఇప్పుడు కొత్త టెక్నాలజీలు రోబో అడ్వైజర్లను తెచ్చాయి. వీటి సాయంతో అత్యంత చౌకగా పోర్ట్‌ఫోలియోలను నిర్మించుకోవటమే కాదు. నిర్వహణ పనులు కూడా అవే చేసిపెడుతున్నాయి.



## ఎవరీ రోబో అడ్వైజర్లు..

రోబో అడ్వైజర్లంటే మరెవరో కారు..(కావు). అల్గోరిథమ్‌లను ఉపయోగించి పోర్ట్‌ఫోలియోలను రూపొందించడంతో పాటు నిర్వహణ సేవలూ అందించే ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫారాలు. పోర్ట్ ఫోలియో నిర్వహణకు సంబంధించి ఇవి ప్రధానంగా ఇన్వెస్టర్ రిస్కు సామర్థ్యాలను తెలుసుకునేందుకు కొన్ని ప్రశ్నలు వేస్తాయి. వాటి సమాధానాలను బట్టి ఏ సాధనానికి ఎంత కేటాయించాలనేది వివిధ మోడల్స్‌ని బట్టి సూచిస్తాయి. అలాగే పెట్టుబడి వ్యయాలు తక్కువగా ఉండే సాధనాలను ఎంపిక చేస్తాయి. ఆటోమేటిక్‌గా రీబ్యాలెన్స్ చేస్తాయి.

అంతర్జాతీయంగా చూస్తే... బెటర్‌మెంట్, వెల్త్‌ఫ్రంట్, ఫిడిలిటీ గో, సోఫైలాంటి ప్లాట్‌ఫామ్‌లు ఈ విధానాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చాయి. ఈ మోడల్‌లో తమ ఆదాయం, లక్ష్యాలు, రిస్కు సామర్థ్యాల్లాంటి ప్రశ్నలకు ఇన్వెస్టర్లు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. వాటి ఆధారంగా ఈ రోబో వ్యవస్థ ఒక డైవర్సిఫైడ్ పోర్ట్‌ఫోలియోను సిఫార్సు చేస్తుంది. ఈ ప్రక్రియలో మనిషి జోక్యం చాలా తక్కువ. అంతా సిస్టం చూసుకుంటుంది. అందుకే ఖర్చు తక్కువగా ఉంటుంది.

## అసలెలా పని చేస్తాయి..

ఈ రోబో అడ్వైజర్లు ముందుగా రిస్క్ ప్రొఫైలింగ్ చేస్తాయి. ఈ దశలో మీరు ఎంతకాలం ఇన్వెస్ట్ చేయదల్చుకుంటున్నారు? ఒకవేళ మార్కెట్ గానీ 10 శాతం పడితే మీరెలా స్పందిస్తారు? మీ ఆదాయం ఎంత మేర స్థిరంగా ఉంటుంది? వంటి ప్రశ్నలు వేస్తాయి. మీరిచ్చే సమాధానాలను బట్టి మీ రిస్కు సామర్థ్యాన్ని అంచనా వేస్తాయి. మీరు ఎక్కువగా రిస్కు తీసుకోవడానికి ఇష్టపడతారా? లేక ఒక మోస్తరుగా తీసుకోగలరా? లేక రిస్క?కకు దూరంగా ఉంటారా? అనేది అర్థం చేసుకుంటాయి.

## పోర్ట్‌ఫోలియో నిర్మాణం ఇలా...

మీరు ఓకే చేశాక... రెండో దశలో అల్గోరిథం మీ రిస్కు సామర్థ్యాలకు అనుగుణంగా ఈక్విటీ, డెట్, కొన్ని సందర్భాల్లో బంగారం లేదా అంతర్జాతీయ అసెట్స్‌లాంటి సాధనాలకు ఎంతెంత కేటాయించవచ్చనేది నిర్ణయిస్తుంది. ఆ తర్వాత ఒకవేళ ఈక్విటీ మార్కెట్లు పెరిగి, మీరు నిర్దేశించిన స్థాయికన్నా కేటాయింపులు పెరిగిపోతే, సిస్టం ఆటోమేటిక్‌గా రీబ్యాలెన్స్ చేస్తుంది. చాలా మటుకు ప్లాట్‌ఫామ్‌లు మీ లక్ష్యాలను ట్రాక్ చేసే విధంగా పని చేస్తాయి. రిటైర్మెంట్, పిల్లల చదువులు, ఇంటి కొనుగోలు ఇలాంటి లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుబడిని నిర్వహిస్తాయి. తద్వారా ఆర్థిక విషయాల్లో స్పష్టతనిచ్చేందుకు ప్రయతి?నస్తాయి.

## కొత్త వారికి లాభాలెన్నో..

తక్కువ వ్యయాలు: సంప్రదాయ అడ్వైజరీ సర?వసులందించే సంస్థలు ఏటా 1-- 2 శాతం చార్జీలు లేదా లావాదేవీలకింత కమీషన్ చొప్పున వసూలు చేస్తుంటాయి. అంతా ఆటోమేటెడ్‌గానే ఉంటుంది కాబట్టి రోబో--అడ్వైజర్ల ఫీజులు చాలా తక్కువ ఉంటాయి. ఇలా ఫీజులు తక్కువగా ఉండటం వల్ల దీర్ఘకాలంలో మరింత ఎక్కువగా రాబడులు వచ్చే అవకాశం ఉంటుంది.

క్రమశిక్షణ: సాధారణంగా ఇన్వెస్ట్ చేసేటప్పుడు భావోద్వేగాలు మనల్ని ప్రభావితం చేస్తుంటాయి. భయం వల్ల కావచ్చు లేదా అత్యాశ వల్ల కావచ్చు, రిటైల్ ఇన్వెస్టర్లు సర్వసాధారణంగా ఎక్కువ రేటులో కొని, తక్కువ రేటుకు అమ్మేస్తుంటారు. ఆటోమేటెడ్ సిస్టంలలో ఇలాంటి భావోద్వేగాలు ఉండవు. వాటి తాలూకా తప్పిదాలూ ఉండవు. డేటా ఆధారిత అలొకేషన్ నిబంధనలను ఇవి పాటిస్తాయి. తద్వారా తీవ్ర హెచ్చుతగ్గులకు లోనైనా ఇన్వెస్టర్ల పెట్టుబడులు కొనసాగేలా చూస్తాయి.

సరళత్వం: రోబో అడ్వైజర్లు దన్నుగా ఉంటే డజన్ల కొద్దీ మ్యూచువల్ ఫండ్లను విశ్లేంచుకోవాల్సిన పనిగానీ... ప్రతి రోజూ మార్కెట్ న్యూస్‌ని ట్రాక్ చేస్తూ ఉండటం గానీ చేయనక్కర్లేదు. డైవర్సిఫికేషన్ రీబ్యాలెన్సింగ్ అంతా కూడా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామే చూసుకుంటుంది.

అందుబాటు స్థాయిలో: సాధారణంగా చాలా తక్కువ మొత్తాలతో కూడా పెట్టుబడిని ప్రారంభించవచ్చు. సంపాదన అప్పుడప్పుడే మొదలుపెట్టినవారికి ఇది ఎంతో అనుకూల అంశంగా ఉంటుంది.

మన దగ్గర ఇలాంటి సాధనాలున్నాయా?

భారత్‌లోను ఇప్పుడిప్పుడే ఇలాంటి సర?వసులు అందుబాటులోకి వస్తున్నాయి. జెరోధా, గ్రో లాంటి డిస్కౌంట్ బ్రోకరేజీలు, ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌లు.. లక్ష్యాల ఆధారిత ఇన్వెస్టింగ్ సాధనాలు, ఇన్వెస్టర్ల అవసరాలకు తగ్గట్లుగా తీర్చిదిద్దిన పోర్ట్‌పోలియోలను అందిస్తున్నాయి. కొన్ని ప్లాట్‌ఫాంలు మోడల్ పోర్ట్‌ఫోలియోలను రూపొందిస్తున్నాయి. అర్థయంత్ర, కువేర, ఇండ్‌మనీ, స్క్రిప్‌బాక్స్, ఫండ్స్ ఇండియా లాంటివి వివిధ ప్రొఫైల్స్‌కి తగ్గట్లుగా సర?వసులు ఇస్తున్నాయి. ప్రస్తుతం దేశీయంగా సుమారు 140 రోబో--అడ్వైజరీ స్టార్టప్స్ ఉన్నట్లు అంచనా. కాకపోతే ఇంకా దేశీయంగా పూర్తి స్థాయిలో అమెరికా మాదిరి ఆటోమేట్ చేసిన ఈటీఎఫ్ ఆధారిత రోబో ప్లాట్‌ఫాంలు అందుబాటులో లేవు. హైబ్రిడ్ మోడల్స్ మాత్రం వస్తున్నాయి. ఇవి లక్ష్యాల ఆధారిత మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టింగ్, పెట్టుబడులకు ముందు డిజిటల్‌గా రిస్క్ ప్రొఫైలింగ్ చేయడం, ఆటోమేటిక్‌గా సిప్‌లను సరి చేయడంలాంటివి చేస్తున్నాయి. దేశీయంగా ఫిన్‌టెక్ వినియోగం, సిప్ పెట్టుబడులు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, రాబోయే రోజుల్లో రోబో--అడ్వైజరీ సర?వసులు మరింత విస్తరిస్తాయనేది సుస్పష్టం.

## ఇవి ఎవరికి అనువంటే...

**తొలిసారిగా ఇన్వెస్ట్ చేస్తున్నవారికి**
**బిజీగా ఉండే ప్రొఫెషనల్స్‌కి**
**మార్కెట్‌పై పరిమిత స్థాయి పరిజ్ఞానం ఉన్న వారికి**
**దీర్ఘకాలంలో సంపదను పెంచుకోవాలనుకునేవారికి**
**అయితే, అత్యంత సంపన్న వర్గాల వారికి, సంక్లిష్టమైన విధంగా పన్నులు కట్టాల్సిన వారికి మాత్రం వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా మనుషులు అందించే అడ్వైజరీ సర?వసులే అవసరం కావచ్చు.**

## ఇప్పుడిదే ట్రెండు..

యువ ఇన్వెస్టర్లు ఇప్పుడు పేపర్ వర్క్, సేల్స్‌మెన్ బాదరబందీని కాకుండా సింపుల్‌గా ఉండే యాప్‌ల వైపు మొగ్గు చూపుతున్నారు. రోబో--అడ్వైజర్లు సరిగ్గా ఇందుకు సరిపోతాయి. సాధారణంగా చాలా మటుకు ఇండియన్స్ పెట్టుబడి అంటే అదేదో బ్రహ్మపదార్థమనే భావనతో ఇన్వెస్టింగ్‌ని వాయిదా వేస్తుంటారు. రోబో అడ్వైజరీ సాధనాలు ఇలాంటి అపోహలను పోగొట్టి.. పెట్టుబడి పెట్టడాన్ని చాలా సులభతరం చేస్తున్నాయి.

## గుర్తుంచుకోవాల్సిన విషయాలు..

పెట్టుబడులు పెట్టడం మీకు కొత్తయినా, ఎలా మొదలెట్టాలో తెలియకపోయినా, రిస్క్ ప్రొఫైలింగ్ టూల్‌తో మొదలుపెట్టండి. వైవిధ్యమైన, తక్కువ ఖర్చులు ఉండే ప్రోడక్టులను ఎంచుకోండి. స్వల్పకాలిక గందరగోళం ప్రభావంలో పడకుండా దీర్ఘకాలిక లక్ష్యాలపై ఫోకస్ చేయండి. ముఖ్యంగా రోబో--అడ్వైజర్లంటే మ్యాజిక్ చేసేసి, సంపదను సృష్టించే సాధనాలేమీ కాదు. క్రమశిక్షణతో, తక్కువ ఖర్చుతో ఇన్వెస్ట్ చేసేందుకు ఉపయోగపడే శక్తివంతమైన సాధనాలుగా మాత్రం చూడొచ్చు. అడ్వైజర్లతో గంటల తరబడి, రోజుల తరబడి చర్చిస్తూ కూర్చోడం కన్నా సింప్లిసిటీని కోరుకునే బిగినర్స్.. మార్కెట్లలోకి తొలి అడుగు వేసేందుకు ఇది స్మార్ట్ మార్గంగా ఉపయోగపడొచ్చు.

# నమో డ్రోన్ దీదీ స్కీమ్ గురించి తెలుసా?

**మహిళా స్వయం సహాయక సంఘాలకు డ్రోన్ల పంపిణీతో**
**సేద్యానికి టెక్నాలజీ దన్ను**
**వ్యవసాయ ఉత్పాదకత పెంపుదలకు, జీవనోపాధి మెరుగుదలకు దోహదం**

గత రెండు దశాబ్దాల్లో డ్రోన్ సాంకేతికత ప్రపంచవ్యాప్తంగా ఒక శక్తిమంతమైన సాధనంగా ఎదిగింది. మన దేశం కూడా ఈ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తోంది. వ్యవసాయం, పాలన, అభివృద్ధి రంగాల్లో డ్రోన్ల వినియోగాన్ని వేగంగా విస్తరిస్తోంది. తొలుత ప్రయోగాత్మకంగా డ్రోన్ల వాడకం చిన్నగా ప్రారంభమైనా ఇప్పుడు ప్రభుత్వ సేవలు, మౌలిక సదుపాయాల నిర్వహణ, వ్యవసాయం, జాతీయ భద్రత వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చే స్థాయికి చేరుకుంది. నమో డ్రోన్ దీదీ కార్యక్రమం కింద 1,094 డ్రోన్‌లను మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించారు. ఇది వ్యవసాయ ఉత్పాదకతను, జీవనోపాధిని మెరుగుపరుస్తోంది. న్యూఢిల్లీలో ఏఐ సమ్మిట్ జరుగుతున్న సందర్భంగా డ్రోన్ల హవాపై ఫోకస్... మన దేశంలో ప్రస్తుతం ఆధునిక వ్యవసాయంతో పాటు భూమి, ఆస్తి సర్వేలు, మౌలిక సదుపాయాల తనిఖీ, విపత్తు నిర్వహణ, రైల్వే, హైవేల పర్యవేక్షణ వంటి పనుల కోసం డ్రోన్లను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. డ్రోన్ల తయారీదారులు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, శిక్షణ సంస్థలు, అంకుర సంస్థలు, పరిశోధన సంస్థలు, ధ్రువీకృత పైలట్‌ల కృషితో డ్రోన్ల వినియోగం ప్రభుత్వ నిబంధనలకు లోబడి నానాటికీ విస్తరిస్తోంది. కేంద్ర ప్రభుత్వ తాజా గణాంకాల ప్రకారం.. ఫిబ్రవరి 2026 నాటికి దేశంలో 38,500కు పైగా నమోదిత డ్రోన్‌లు(యూఐఎన్) వాడుకలో ఉన్నాయి. 39,890 డీజీసీఏ--ధ్రువీకృత పైలట్లు సేవలందిస్తున్నారు. 244 శిక్షణా సంస్థలు డ్రోన్ సంబంధిత నైపుణ్యాలను అందిస్తున్నాయి. స్వమిత్వ పథకం కింద డ్రోన్‌లను ఉపయోగించి 3.28 లక్షల గ్రామాలను సర్వే చేశారు. 31 రాష్ట్రాల్లోని 1.82 లక్షల గ్రామాలకు సంబంధించి 2.76 కోట్ల ఆస్తి కార్డులను రూపొందించారు. సరళీకృత విధాన నిర్ణయాలు డ్రోన్ వ్యవస్థ విస్తరణకు దోహదపడుతున్నాయి. ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాల వల్ల ఈ రంగం ఇంతగా అభివృద్ధి చెందింది. సరళీకృతమైన డ్రోన్ నియమాలు, 'డిజిటల్ స్కై' సింగిల్ విండో ప్లాట్‌ఫారమ్, తయారీదారులకు ఇచ్చే ప్రోత్సాహకాలు, లక్షిత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, డ్రోన్ వినియోగాన్ని సామాన్యులకు కూడా అందుబాటులోకి తీసుకువచ్చాయి. ప్రభుత్వ పథకాల్లో డ్రోన్‌లను చేర్చడం వల్ల పనులు మరింత వేగంగా, పారదర్శకగా జరుగుతున్నాయి.




## నమో డ్రోన్ దీదీ సేవలు

నవంబర్ 2023లో ప్రారంభించిన 'నమో డ్రోన్ దీదీ' కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం. ఆధునిక వ్యవసాయ పద్ధతులకు మద్దతుగా మహిళా స్వయం సహాయక సంఘాలకు(ఎస్‌హెచ్‌జీ) డ్రోన్లను అందించడం ఈ పథకం లక్ష్యం. వ్యవసాయ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, పంట ఉత్పాదకతను పెంచడం, పెట్టుబడి ఖర్చులను తగ్గించడం, మహిళలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలను కల్పించడం దీని ప్రధాన ఉద్దేశ్యాలు. డ్రోన్ దీదీ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ప్రముఖ ఎరువుల కంపెనీల ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు 1,094 డ్రోన్లు పంపిణీ అయ్యాయని గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో నమో డ్రోన్ దీదీ పథకం కింద అందించినవి 500కు పైగా డ్రోన్లు ఉన్నాయి. నమో డ్రోన్ దీదీ పథకం శ్రమతో కూడిన పాత పిచికారీ పద్ధతులకు స్వస్తి చెప్పి.. కచ్చితమైన ఫలితాలు సాధించే కృషి దిశగా వ్యవసాయంలో గణనీయమైన మార్పునకు శ్రీకారం చుట్టింది. ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్‌కు చెందిన ఒక డ్రోన్ దీదీ మాట్లాడుతూ డ్రోన్ శిక్షణ తనను శక్తివంతం చేసిందన్నారు. స్వయం సహాయక సంఘం తరపున నానో ఎరువులు, పురుగు మందుల పిచికారీ సేవలను అందిస్తూ ఆదాయం పొందుతున్నానని వివరించారు.

## డ్రోన్ల నిబంధనలు మీకు తెలుసా?

దేశంలో డ్రోన్ల వినియోగం వేగవంతంగా విస్తరిస్తోంది. డ్రోన్ల తయారీ, వినియోగాన్ని వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సమగ్ర విధానపరమైన, ఆర్థిక చట్రాన్ని ఏర్పాటు చేసింది. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, నిబంధనల అమలును సులభతరం చేయడానికి, స్వదేశీ డ్రోన్ల ఉత్పత్తిని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంది. డ్రోన్ రూల్స్ 2021ను 2022, 2023లలో సవరించారు. ఈ సవరణలు మన దేశ డ్రోన్ వ్యవస్థను సరళీకరించాయి. నియంత్రణ విధానాలు సులభతరమయ్యాయి. ఫారమ్‌ల సంఖ్యను 25 నుంచి 5కి తగ్గించారు. అనుమతుల అవసరాలను 72 నుంచి కేవలం 4కు తగ్గించారు. ఫీజుల హేతుబద్ధీకరణ జరిగింది. డ్రోన్ పరిమాణంతో సంబంధం లేకుండా ఫీజుల నిర్ణయం జరిగింది. పౌర డ్రోన్ కార్యకలాపాల్లో 500 కేజీల బరువు వరకు ఉన్న డ్రోన్ల వాడకానికి అనుమతి లభించటంతో వాణిజ్య, పారిశ్రామిక అవసరాల కోసం వినియోగం పెరిగింది. గగనతలంలో దాదాపు 90%ను గ్రీన్ జోన్‌గా ప్రకటించారు. 400 అడుగుల ఎత్తు వరకు డ్రోన్లను ప్రభుత్వం అనుమతిస్తున్నది. 'సాంప్రదాయ పైలట్ లైసెన్స్'కు బదులుగా డీజీసీఏ జారీ చేసే 'రిమోట్ పైలట్ సర్టిఫికేట్'ను ప్రవేశపెట్టారు. పాస్‌పోర్ట్ అవసరం లేదు. ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఐడీ, అడ్రస్ ప్రూఫ్ ఉంటే డ్రోన్లను నడపడానికి సరిపోతుంది. మొత్తంగా ఈ సంస్కరణలు డ్రోన్ రంగంలోకి ప్రవేశించాలనుకునే వారికి గల అడ్డంకులను గణనీయంగా తగ్గించాయి. డ్రోన్ సేవల అందుబాటును గ్రామాల్లో పెంచడానికి దోహదపడుతున్నాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. డ్రోన్లు, డ్రోన్ విడిభాగాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించటానికి పీఎల్ఐ పథకానికి కేంద్రం రూ.120 కోట్లు కేటాయించింది. అంకుర సంస్థలు, ఎంఎస్ఎంఈలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి, దేశీయ డ్రోన్ తయారీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఈ పథకం వీలు కల్పిస్తోంది. సెప్టెంబర్ 2025లో డ్రోన్లపై జీఎస్టీని ఏకరీతిగా 5 శాతానికి తగ్గించారు. అంతకుముందు 18%, 28% పన్ను రేట్లు ఉండేవి. డ్రోన్ రిజిస్ట్రేషన్, రిమోట్ పైలట్ సర్టిఫికేషన్, టైప్ సర్టిఫికేషన్, ఆర్టీపీఓ అధికారాల వంటి నియంత్రణ సేవలు డిజిటల్ స్కై ప్లాట్‌ఫారమ్ నుంచి ఈజీసీఏకి మార్చారు. విమాన ప్రణాళిక, ఎయిర్‌స్పేస్ మ్యాప్ వంటి కార్యాచరణ సేవలు డిజిటల్ స్కై ప్లాట్‌ఫారమ్‌తో అనుసంధానితమై కొనసాగుతున్నాయి. మన దేశంలో డ్రోన్ వ్యవస్థ పైలట్ ప్రాజెక్టుల స్థాయి నుంచి ఆవిష్కరణ--ఆధారిత ప్రధాన స్రవంతి రంగంగా ఎదిగింది. మహిళా సాధికారత, గ్రామీణ సదుపాయాలు, దేశీయ తయారీకి మద్దతు ఇచ్చే కార్యక్రమాలతో ప్రభుత్వం సాంకేతిక ఆవిష్కరణలను, విస్తృత డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. డ్రోన్లు ఇప్పుడు వ్యవసాయం, భూమి, ఆస్తి సర్వేలు, మౌలిక సదుపాయాల పర్యవేక్షణ, విపత్తు అంచనా, పౌర సేవల పంపిణీ వంటి కీలక రంగాలలో భాగమయ్యాయి.

## పంట నష్టాల సేకరణ సులువు

దేశంలో అనేక రంగాల్లో డ్రోన్లు వివిధ రంగాలలో సామాజిక--ఆర్థిక అభివృద్ధి ఫలితాలను అందిస్తున్నాయి. వ్యవసాయంలో వీటి వినియోగం మహిళా రైతులకు సాధికారత కల్పించడమే కాకుండా పంట నష్టాల అంచనా పనులను మెరుగుపరిచింది. మౌలిక సదుపాయాలు, పట్టణ ప్రణాళికలో ఇవి చురుకైన పర్యవేక్షణ, మెరుగైన వనరుల నిర్వహణకు వీలు కల్పించాయి.

## భూ వివాదాల పరిష్కారానికి డ్రోన్లు


సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రువైజ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్(స్వమిత్వ) పథకంలో డ్రోన్ సాంకేతికత ప్రధాన భూమిక పోషిస్తోంది. ఈ పథకాన్ని ఏప్రిల్ 2020లో ప్రారంభించారు. దీన్ని పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు, సర్వే ఆఫ్ ఇండియా సంయుక్తంగా అమలు చేస్తున్నాయి. భూ వివాదాలను పరిష్కరించడానికి, బ్యాంకు రుణాలు పొందడాన్ని సులభతరం చేయడానికి గ్రామీణ ప్రాంతాల్లో డ్రోన్ ఆధారిత మ్యాపింగ్ చేపట్టారు. డిసెంబర్ 2025 నాటికి 3.28 లక్షల గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తయింది. 31 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 1.82 లక్షల గ్రామాలకు సంబంధించి 2.76 కోట్ల ఆస్తి కార్డులు సిద్ధమయ్యాయి.నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్ హెచ్ఏఐ) అన్ని హైవే ప్రాజెక్టుల కోసం ప్రతి నెలా డ్రోన్--వీడియో రికార్డింగ్‌లను తప్పనిసరి చేసింది. విపత్తు నిర్వహణ, అత్యవసర సేవలకు కూడా డ్రోన్లను విస్తృతంగా వినియోగిస్తున్నారు. రైల్వే ట్రాక్‌లు, వంతెనలు, ఇతర మౌలిక సదుపాయాల పర్యవేక్షణ, నిర్వహణ కోసం రైల్వే మంత్రిత్వ శాఖ యూఏవీలు/డ్రోన్లను ఉపయోగిస్తోంది. అదేవిధంగా, దేశ రక్షణలో డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

## మణుగూరులో అక్రమ ఇసుక నిల్వలు సీజ్:
# 60 ట్రాక్టర్ల ఇసుక స్వాధీనం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ప్రతినిధి మార్చి 04 మణుగూరు మండలం కొండాయిగూడెం వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 60 ట్రాక్టర్ల ఇసుకను అధికారులు గురువారం సీజ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలించి, నిల్వ చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు రెవెన్యూ, పోలీసు అధికారులు సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు. కొండాయిగూడెం ప్రాంతంలో భారీ మొత్తంలో ఇసుక అక్రమంగా నిల్వ చేశారనే సమాచారంతో అధికారులు అక్కడికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా సుమారు 60 ట్రాక్టర్ల ఇసుకను అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించారు. వెంటనే ఆ ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణా, నిల్వల విలువ సుమారు లక్షల్లో ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారులు లోతుగా ఆరా తీస్తున్నారు. ఎవరు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు అనే దానిపై విచారణ జరుగుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, సీజ్ చేసిన ఇసుకతో పాటు అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ దాడుల నేపథ్యంలో అక్రమ ఇసుక రవాణాదారుల్లో అలజడి నెలకొంది. అధికారులు నిరంతరం నిఘా ఉంచి, అక్రమ రవాణాను అడ్డుకుంటామని తెలిపారు.

## రెవెన్యూ కార్యాలయంలో ఆర్ఓఆర్‌ల మాయాజాలం.




నాయుడుపేట, మార్చి 4, :ఆర్ఓఆర్ నమోదు, సవరణల పేరుతో నాయుడుపేట మండల రెవెన్యూ కార్యాలయంలో కొందరు విలేజ్ రెవెన్యూ అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారన్న తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూమి విలువను బట్టి రేటు నిర్ణయించి, దరఖాస్తుదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సర్వేలు జరుగుతున్నాయని ముందుగానే సమాచారం ఇచ్చి, ఇప్పుడే సమస్య చెప్పండిడ రికార్డుల్లో సర్దుబాటు చేస్తాం అంటూ కొందరు వీఆర్వోలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. రికార్డుల్లో పేరుమార్పులు, సరిహద్దుల సవరణలు, పాత ఎంట్రీల తొలగింపులు ఒకే మంత్రంగా మారి, దానికి ధర కూడా నిర్ణయించినట్లు ప్రచారం సాగుతోంది. ఇప్పటికే కొన్ని గ్రామాల ప్రజలు తమ పనులు పూర్తిచేయించుకోవడానికి భారీ మొత్తాలు చెల్లించాల్సి వచ్చిందని గ్రామస్థుల మధ్య చర్చ జరుగుతుండడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. “డబ్బు ఇస్తే పని వేగంగాడ ఇవ్వకపోతే ఫైల్ ఆగిపోతుంది” అన్న భావన ప్రజల్లో బలపడుతోందని స్థానికులు వాపోతున్నారు. రైతుల భూముల భద్రతకు కంచుకోటగా ఉండాల్సిన ఆర్ఓఆర్ వ్యవస్థే అక్రమాల అడ్డాగా మారిందా అన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి, మండల వ్యాప్తంగా గత రెండు నెలల నుండి జరిగిన భూ రికార్డుల మార్పులపై పూర్తిస్థాయి విచారణ జరిపితే విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తుంది.

## నెలబల్లి చెరువు ఆక్రమణలపై తీవ్ర ఆరోపణలు




నెలబల్లి, మార్చి 4, :దొరవారి సత్రం మండలం, నెలబల్లి చెరువును కబ్జా చేసి మట్టిని భారీగా తరలిస్తున్న మాఫియా దందాపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువు భూమిని కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో ఆక్రమించి, రాత్రివేళల్లోనే లారీల ద్వారా భారీగా మట్టిని తరలిస్తున్నప్పటికీ, మండల రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజా ఆస్తి అయిన చెరువును రక్షించాల్సిన అధికారులు మౌనంగా ఉండటం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా లేక అక్రమాలకు అధికారులే భాగస్వాములా అనే అనుమానాలు బలపడుతున్నాయి. రెవెన్యూ యంత్రాంగం అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సింది పోయి, చూస్తూ ఉండటం ప్రజాస్వామ్యానికి అవమానమని ప్రజలు మండిపడుతున్నారు. చెరువు పరిరక్షణపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూనే, భూమి దోపిడీని అడ్డుకోలేకపోవడం తీవ్ర వైఫల్యంగా అభివర్ణిస్తున్నారు. అక్రమ మట్టితవ్వకాలపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు తప్పవని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి చెరువును రక్షిస్తుందా లేక మాఫియా దందాకు మౌన అనుమతి ఇస్తుందా అన్న ప్రశ్నలు ప్రజల్లో బలపడుతున్నాయి

## ఏపీయూడబ్ల్యూజే ఐజేయు
## ప్లీనరీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి..



తుగ్గలి ఈనెల 14, 15, 16 తేదీలలో వరుసగా మూడు రోజులు పాటు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పాత్రికేయులకు సంబంధించి ఏపీయూడబ్ల్యూజే ప్లీనరీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలలో ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్ట్ యూనియనుకు సంబంధించిన పాత్రికేయ మిత్రులందరు పాల్గొని జయప్రదం చేయాలని ఏపీయూడబ్ల్యూజే మండల గౌరవ అధ్యక్షుడు మురలీమోహన్ రెడ్డి, అధ్యక్షుడు విజయ్, కార్యదర్శి ఇమాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు మిత్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐజేయు ప్లీనరీ రాష్ట్ర మహాసభలలో అన్ని విషయాలపై సుదీర్ఘంగా చర్చించడం జరుగుతుందని. ఈకార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారని అలాగే దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన పాత్రికేయ సంఘాలకు సంబంధించిన కీలక నేతలు కూడా హాజరవుతారన్నారు. తద్వారా పాత్రికేయ మిత్రులు ఏపీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర మహాసభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, గౌరవ సలహాదారుడు రాజు, ఉపాధ్యక్షుడు శేఖర్ బాబు, సహాయ కార్యదర్శి హరిచంద్రరెడ్డి, కోశాధికారి భార్గవ్, కమిటీ సభ్యులు హనుమంతు, లక్ష్మన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు
## భోగాపురం మండలంలో వైఎస్ఆర్
## సిపి కమిటీల ఏర్పాటు కార్యక్రమం ఘనంగా నిర్వహణ



)2026 మార్చి 04:వైఎస్ఆర్ సిపి జాతీయ అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కమిటీలు, గ్రామ మరియు గ్రామ అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటు కార్యక్రమం భోగాపురం మండలంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా 20 మంది కంప్యూటర్ ఆపరేటర్ల నియామకం కూడా చేపట్టారు.నేడు భోగాపురం మండలంలోని బైరెడ్డిపాలెం, చేపలకంచెరు, ముక్కం, కొండ్రాజపాలెం, రామచంద్రపేట గ్రామాల్లో పర్యటించిన నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడు సమీక్షా సమావేశాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయిలో పార్టీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువ కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు మరియు ఎంపిపి ప్రతినిధి ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, జడ్పీటీసీ ప్రతినిధి పడాల బానుప్రకాష్, ఎక్స్ జడ్పీటీసీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బైరెడ్డి యర్రప్పలనారాయణ, మండల యువజన అధ్యక్షులు శీరపు గురునాథ్ రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు మరియు ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## లోకం నాగ మాధవి సమక్షంలో పూసపాటిరేగకు
## సి పి ఆక్వాకల్చర్ సంస్థ సీఎస్ఆర్ సామగ్రి అందజేత




మార్చి 04:నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి క్యాంప్ కార్యాలయంలో ఎం/ఎస్ సి పి ఆక్వాకల్చర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్య ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కంపెనీ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం కింద పూసపాటిరేగ మండల అభివృద్ధి అధికారి (ఎంఢీవో)కు అందజేస్తున్న ప్రజా సంక్షేమ సామగ్రి వివరాలను వెల్లడించారు.సీఎస్ఆర్ చొరవ 2026లో భాగంగా అందజేస్తున్న సామగ్రి:పూసపాటిరేగ మండలంలోని గ్రామాలలో వెలుగులు నింపేందుకు 10 సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేయడం.పరిసరాల శుభ్రత, క్రిమిసంహారక చర్యలు మరియు దోమల




నివారణ కోసం 4 బ్యాటరీతో పనిచేసే స్ప్రే యంత్రాలు అందజేయడం.ప్రజారోగ్య పరిరక్షణ కోసం 9 లీటర్ల క్రిమిసంహారకాలు మరియు వాహక నియంత్రణ రసాయనాలు అందించడం.గ్రామాల్లో మౌలిక వసతులు మరియు ప్రజారోగ్య పరిస్థితులు మెరుగుపడేలా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సంస్థ సామాజిక బాధ్యతతో చేపట్టిన ఈ చర్య ప్రజలకు మేలు చేకూరుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ప్రజా శ్రేయస్సు కోసం ప్రభుత్వం మరియు స్థానిక యంత్రాంగంతో సమన్వయం కొనసాగిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## జిల్లా యువ మోర్చా వైస్ ప్రెసిడెంట్ సింహాద్రి కళ్యాణ్
## పృధ్విరాజ్ ను సత్కరించిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు..






పోలవరం మండలం గూటాల గ్రామానికి చెందిన అడ్వకేట్ సింహాద్రి కళ్యాణ్ పృధ్విరాజ్ ను బిజెపి ఏలూరు జిల్లా యువ మోర్చా వైస్ ప్రెసిడెంట్ గా బిజెపి అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా గూటాల ఆర్యవైశ్య సంఘం సభ్యులు బుధవారం బిజెపి ఏలూరు జిల్లా యువ మోర్చా వైస్ ప్రెసిడెంట్ గా నియమితులైన సింహాద్రి కళ్యాణ్ పృధ్విరాజ్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. అడ్వకేట్ గా పృధ్విరాజ్ తండ్రి కిషోర్ కుమార్ ఎన్నో సేవలందించారని తండ్రి మాదిరిగానే ఆయన కుమారుడు పృధ్విరాజ్ అడ్వకేట్ గా సేవా అందిస్తున్నారని అటువంటి వ్యక్తికి బిజెపి అధిష్టానం బిజెపి ఏలూరు జిల్లా యువ మోర్చా వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం అభినందనీయమని ఆర్యవైశ్య సంఘం సభ్యులుఅన్నారు. రాజకీయంలోనూ సింహాద్రి కళ్యాణ్ పృధ్విరాజ్ ప్రజలకు మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ ఆదినారాయణ, సంఘం సభ్యులు కే రాజా, ఎస్ రాజా, ఎస్ వెంకట్రావు, ఎస్ శ్రీనివాస్, కే వాసు, పి వీరబాబు, ఎస్ సుమంత్, ఎన్ బిరజ్, పి సత్తులు, పలువురు ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొని సింహాద్రి కళ్యాణ్ పృధ్విరాజ్ ను సత్కరించి అభినందనలు తెలిపారు.

## శ్రీరామ్ రెడ్డి తాగునీరు గ్రామాల్లోకొస్తాయి
## సింగల్ విండో అధ్యక్షుడు గణేష్,
## జడ్పిటిసి స్వారక్క నరసింహామూర్తి



అమరాపురం మండల కేంద్రంలో ఉన్న శ్రీరాంరెడ్డి తాగునీటి పథకం సంపు ను సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, జడ్పిటిసి స్వారక్క నరసింహామూర్తి అకాస్మితంగా తనిఖీ చేసి పరికరాలను పరిశీలించారు. అనంతరం విధుల్లో ఉన్నటువంటి సిబ్బందిని అడిగి మోటర్లు ఇతర యంత్రాల గురించి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సగృహంలో ఆర్డబ్ల్యూఎస్, శ్రీ రామ్ రెడ్డి తాగునీటి పతాకం అధికారులతో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమీక్ష సమావేశం జరిగినాది విధితమే. కావున అతి త్వరలో మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు శ్రీరామ్ రెడ్డి తాగునీరు సరఫరా చేయాలని ఇబ్బందులకు తెలియజేశారు. తద్వారా తాగునీటి సమస్య తగ్గుతుందని వారు పేర్కొన్నారు. ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్య ఉండరాదు అని శ్రీరామ్ రెడ్డి తాగునీటి సిబ్బందికి వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ రెడ్డి పైప్ లైన్ సూపర్వైజర్ స్వామి, సిబ్బందులు మహేష్, సిద్దేసప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఘనంగా లంక సేవ...



మండల పరిధిలోని పెరవలి గ్రామం నందు వెలసిన శ్రీ దేవి భూదేవి సమేత రంగనాథ స్వామి ఆలయంలో బుధవారం వైభవంగా లంక సేవ నిర్వహించారు. ఆలయ ఈవో రెబ్బ వీరయ్య, చైర్మన్ పారా రవి కుమార్, ప్రధాన అర్చకులు రంగనాథ ఆచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా లంకోత్సవం నిర్వహించారు. ఈ విశేష సేవను వీక్షించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య రక్షణ కల్పించడం
# చారిత్రాత్మక నిర్ణయం : గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ



విజయవాడ 04 మార్చ్ 2026:ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య రక్షణ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయం అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు . బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఆరోగ్య శాఖపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) మోడల్‌ను సమర్ధించారు. కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల వరకు ఆరోగ్య రక్షణ కల్పించాలనే యూనివర్సల్ హెల్త్ కవరేజ్ నిర్ణయం చారిత్రాత్మకమని ఆయన కొనియాడారు. కేవలం ఇన్సూరెన్స్ పథకాలే కాకుండా, నాణ్యమైన వైద్యులు, అత్యాధునిక ఆసుపత్రులు, సమర్థవంతమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉన్నప్పుడే ప్రజలకు నిజమైన భరోసా లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. 2019-24 మధ్య కాలంలో 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేశామని గొప్పలు చెప్పుకున్న వైసీపీ, కేవలం పేపర్ మీద ప్రకటనలకే పరిమితమైందని ధ్వజమెత్తారు. కాలేజీల నిర్మాణం కోసం 8,480 కోట్లు అవసరమని అంచనా వేసి, కేవలం 1550 కోట్లు మాత్రమే ఖర్చు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మిగిలిన 6,152 కోట్లు ఖర్చు చేయకుండా కాలేజీలను గాలికి వదిలేసి, మరోవైపు సలహాదారులకు 650 కోట్ల రూపాయలు, రిషికొండ ప్యాలస్ నిర్మాణానికి వందల కోట్లు ఖర్చు చేయడం వారి ప్రాధాన్యతలను తెలియజేస్తోందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిచిపోయిన మెడికల్ కాలేజీల అభివృద్ధి కోసం 787 కోట్లు విడుదల చేసిందని, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిబద్ధతకు నిదర్శనమని వెంకట్రావ్ పేర్కొన్నారు. పక్క రాష్ట్రమైన తెలంగాణలో 2019-24 మధ్య 5,500 కోట్లు ఖర్చు చేసి 17 మెడికల్ కాలేజీలను ఆపరేషన్‌లోకి తెచ్చారని, ఫైనాన్షియల్ సస్టైనబుల్ మోడల్‌ను వారు అనుసరించారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో మిగిలిపోయిన 11 వైద్య కళాశాలలను పూర్తి చేయడానికి 11,000 కోట్లు, వాటి వార్షిక నిర్వహణ కోసం ఏటా 2700 కోట్లు అవసరమవుతాయని, పదేళ్ల కాలంలో దాదాపు 27,500 కోట్లు వెచ్చించే ఆర్థిక పరిస్థితి రాష్ట్రానికి లేనందునే దూరదృష్టితో పీపీపీ మోడల్‌ను ఎంచుకున్నామని ఆయన వివరించారు. పీపీపీ మోడల్ అనేది కొత్తదేమీ కాదని, మణిపాల్ కస్తూరిభాయ్ మెడికల్ కాలేజ్, రామచంద్ర మెడికల్ కాలేజ్, అమృత ఇన్స్టిట్యూట్ వంటి ప్రముఖ సంస్థలు దశాబ్దాలుగా ఇదే పద్ధతిలో నడుస్తున్నాయని తెలిపారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి ఎన్నో రాష్ట్రాలు ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నాయని, అవగాహన లేకుండా వైసీపీ నేతలు సంతకాల సేకరణ చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. పీపీపీ విధానంలో భూమి ప్రభుత్వం వద్దే ఉంటుందని, సీట్ల కేటాయింపు, ఫీజు నియంత్రణ, రిజర్వేషన్ పాలసీలు అన్నీ ప్రభుత్వ పర్యవేక్షణలోనే జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ విధానం వల్ల ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, పనుల్లో వేగం పెరిగి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చివరగా తన నియోజకవర్గం లో రోడ్డు ప్రమాదాల బారిన పడి అనేక మంది మరణిస్తున్నారని వారిని ఆదుకోవడానికి ఒక ట్రామా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, అలాగే ఒక డయాలిసిస్ సెంటర్‌ను కేటాయించాలని మంత్రిని కోరారు.తన నియోజక వర్గంలో 65 వేల మందికి సిహెచ్సి పిహెచ్సి సెంటర్ ల ఆధ్వర్యం లో ఇంటి వద్దే రక్త పరీక్షలు నిర్వహించమని అలానే రాష్ట్ర వ్యాప్తంగా ఇంటి వద్దే రక్త పరీక్షలు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు.

లోకల్ గైడ్ తెలంగాణ



## కారేపల్లి రైల్వే గ్యాంగ్ హోలీక దిల్ ఖుష్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 4 : కారేపల్లి మండలకేంద్రం లోనీ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో లో రైల్వే కార్మికులు హోలీ సంబరాన్ని అంబరాన్ని అంటేలా కేరింతలతో మొబైల్ లో సాంగ్స్ పెట్టుకుంటూ నృత్యం చేస్తూ ఆనందోతోస్సవంలో మునిగి తెలినారు. విధి నిర్వహణలో ఎటువంటి తరతమ్యం లేకుండా ఒక్కరికీ నొక్కరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ ఎంజాయ్ చేసినారు. విధి నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్య ధోరణి చుపాకుండా కొద్దిపాటి సమయాన్ని కేటాయించి హోలీ సంబరాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైల్వే స్టేషన్ ఎస్ ఎస్ ఇ / పీ డబ్ల్యూ ఏ వై / కె ఆర్ ఏ రామ్లాఖాన్, స్టేషన్ మేనేజర్ పిడమర్తి ప్రసాద్, ఎస్ సీ / ఎస్ టీ సెక్రటరీ సోమందుల రామంత్, గుగులోత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అనూష మృతి పై విచారణ జరపాలి

ప్రజా సంఘాలు




లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా :గిరిజన బాలిక అనూష మృతి పై విచారణ జరపాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం వికారాబాద్ జిల్లా బాలల సంక్షేమ సమితి, జిల్లా బాలల పరిరక్షణ అధికారికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ భూ యజమాని అంతమొల్ల దయాకర్ రెడ్డి బలవంతంగా 14 సంవత్సరాలు నిండని అనూషతో పనిచేయించుకోవడం వల్లనే ఆమె మృతి చెందిందని అన్నారు. స్వయానా రాజకీయ నాయకుడైన ఆయన బాధితుల ఆర్థిక, సామాజిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని వారికి అతి తక్కువ వేతనం చెల్లిస్తూ పని చేయించుకున్నారని తెలిపారు. పనికి వెళుతున్న క్రమంలో ట్రాక్టర్ బోల్తా పడి గిరిజన బాలిక అనూష మృతి చెందడానికి దయాకర్ రెడ్డి పూర్తి బాధ్యుడని పేర్కొన్నారు. పోలీసులు మాత్రం దీనిని సాధారణ యాక్సిడెంట్ కేసుగా నమోదు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఆమెను బాల కార్మికురాలిగా నిర్ధారించడంలో పోలీసులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని విమర్శించారు. రాజకీయ అండదండలు ఉండడంతోనే దయాకర్ రెడ్డి పై బాలల హక్కుల చట్టం ప్రకారం కేసు నమోదు చేయడానికి పోలీసులు వెనుకాడుతున్నారని అన్నారు. అధికారులు ఈ విషయంపై సమగ్ర విచారణ చేపట్టి ఆమెను బాల కార్మికురాలిగా గుర్తిస్తూ బాధ్యుడైన దయాకర్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై త్వరలోనే నవాబ్ పేట్ మండల కేంద్రంలో దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి పోరాటానికి కార్యాచరణ సిద్ధం చేయనున్నట్లు సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.గీత, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ బి.శివరాజ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుట్టకింది రవికుమార్, విహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు బి.శ్రీకాంత్, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఉమ, జామ దశరథ్, శ్రీనివాస్, బి.నరేందర్, ఎ.మల్లేష్, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు



జిల్లా ప్రతినిధి మార్చి04(లోకల్ గైడ్ న్యూస్):వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు తన జన్మదినమును పురస్కరించుకొని ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఆలయానికి విచ్చేసిన ఎం.ఎల్.ఏ కి ఆలయ అధికారులు, ధర్మకర్తలు పూర్ణకుంభంతో



ఘనస్వాగతం! పలికారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా టి.ఎన్ జి.ఓ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, పలువురు యూనియన్ నాయకులు, కార్పోరేటర్ జన్ను షీబారాణి అనిల్ తదితరులు దుశ్శాలువలతో సత్కరించి పుష్పగుచ్ఛములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భద్రకాళి శేషు, వీరన్న, తో పాటు పూజారులు, ఈ ఓ రామల సునీత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సందర్శన

న్యాయమూర్తి జస్టిన్ సి.హెచ్. మానవేంద్రనాథ్ రాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 04(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని బుధవారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిన్ సి.హెచ్. మానవేంద్రనాథ్ రాయ్ సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు.



ఆలయానికి విచ్చేసిన జస్టిన్ మానవేంద్రనాథ్ కి ఆలయ ధర్మకర్త శ్రీ తొనుపునూరి వీరన్న, అధికారులు వేదస్వస్తి, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం అర్చకులు శ్రీ టక్కర్లు సత్యం ఆధ్వర్యమున అర్చకులు, వేద విద్యార్థులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కోర్టు పలువురు న్యాయమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలి

పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ ,వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :వికారాబాద్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా, సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్సు హాలు నందు అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సుదీర్ ల తో కలిసి జిల్లా అధికారులతో సమగ్ర దిశానిర్దేశం నిర్వహించారు. జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడిపొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు.ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి (ూతీతీఱజవ ూశ్రీఱజవ) కార్యక్రమం హోం మరియు రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్‌సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు మరియు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత మరియు రక్షణ డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు.మే 4 నుండి మే 9 వరకు రైతులు (వ్యవసాయం( అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులువిత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు.మే 18 నుండి మే 23 వరకు యువత మరియు క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు.మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.ఈ 99 రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఐదు దశల్లో అమలు చేయబడుతుందని తెలిపారు. మార్చి 6న ఉమ్మడి జిల్లా స్థాయిలో కార్యాచరణపై గౌరవ మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు.మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడిపొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు .మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు.మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు స్థితి, గ్రౌండ్ లెవెల్ పురోగతి, పెండింగ్ కారణాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త వాహనాలు, డ్రైనేజీ విస్తరణ వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం అత్యంత ముఖ్యమైన అంశమని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ సుదీర్, రెవెన్యు అదనపు కలెక్టర్ రాజేశ్వరి, ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగి లాల్, ఆర్ డి ఓ వాసుచంద్ర, డి ఆర్ డి ఏ శ్రీనివాస్. , వ్యవసాయ శాఖ అధికారిరాజారత్నం, వివిధ శాఖల జిల్లా అధికారులు ,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రముఖ బిల్డర్, సంగమేశ్వర లాడ్జ్ ఎండి బోయ ఆంజనేయులు జన్మదిన వేడుకలు



లోకల్ గైడ్: రంగారెడ్డి జిల్లాలోని షాద్‌నగర్ పట్టణంలో ప్రముఖ బిల్డర్, సంగమేశ్వర లాడ్జ్ ఎండి బోయ ఆంజనేయులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అభిమానులు, స్నేహితుల శాలువాకలో కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల నడుమ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ పిల్లి శారద శేఖర్ ఆధ్వర్యంలో పలువురు స్థానికులు, మిత్రులు ఆయన నివాసానికి చేరుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. బోయ ఆంజనేయులు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ఇలాంటి జన్మదినాలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. హోలీ పండుగ శుభాకాంక్షలతో పాటు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పద్మారం వెంకటేష్ యాదవ్, జగన్ ముదిరాజ్, ఇట్యాల అక్షయ్, రాము టైలర్, మల్లేష్, యాదిరెడ్డి మహేష్, వీరేష్ జి, రాజేందర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

కరీంనగర్ జిల్లా, జాతీయ, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్ల పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న ఆధ్వర్యంలో శంకరపట్నం మండలం ధర్మారం గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మద్దతు తెలుపుతున్నారనే విమర్శలతో నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ పద్మ, మండల అధ్యక్షులు పద్మ, రాజేశ్వరీ, జ్యోతి, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి నేరెళ్ల కవిత తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళు పోతున్నాయి నరకంగా మారిన రాత్రి ప్రయాణం

ప్రమాదాలకు ప్రధాన కారణం ఎల్ఈడీ లైట్లు

సగం లైట్ స్టిక్కర్ నిబంధన జాడలేదు

చిన్నంబావి రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది. ఎదురొచ్చే వాహనాల ఎల్ ఈ డి లైట్స్ వల్ల కళ్లుకనిపించకుండపోతున్నాయికొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి.ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు. నియంత్రణ జాడ ఎక్కడ లేదు.గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది.. ఆ రూల్ తీసేసారో ఉందో తెలీదు. ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక..కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి, కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న ఎల్ఈడి లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్దరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మంచిర్యాలలోని 311 గ్రామపంచాయతీల్లో సమాచార హక్కుకు తాళం వేయాలా?

గడువు దాటినా సమాచారం లేదు ఉచితంగా ఇవ్వాల్సిన సమాచారానికి ఫీజుల డిమాండ్

ప్రజాస్వామ్యానికి సవాల్ విసిరిన అధికార యంత్రాంగం

మంచిర్యాల జిల్లా మంచిర్యాల జిల్లాలోని 311 గ్రామపంచాయతీల పరిపాలనపై మబ్బులు కమ్ముకుంటున్నాయా? ప్రజల పన్నుల రూపంలో వచ్చిన కోట్లాది రూపాయల నిధులు ఎలా ఖర్చవుతున్నాయో తెలుసుకోవాలన్న సామాన్య పౌరుడి హక్కుకు గట్టి తలుపులు వేసే ప్రయత్నం జరుగుతోందా? అనే ప్రశ్నలు ఇప్పుడు జిల్లాలో గంభీర చర్చకు దారి తీస్తున్నాయి.ప్రజాప్రయోజన దృష్ట్యా జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిధిలోని డిపిఓ కార్యాలయ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారికి 21-08-2025న రిజిస్టర్ పోస్టు ద్వారా సమగ్ర సమాచార హక్కు దరఖాస్తు సమర్పించబడింది. అయితే చట్టబద్ధంగా నిర్ణయించిన గడువు పూర్తయినా పూర్తి సమాచారం అందించకపోవడమే కాకుండా, కొన్ని శాఖలు సమాచారం ఇవ్వడానికి ముందుగా ఫీజులు చెల్లించాలని లేఖలు పంపడం తీవ్ర ఆగ్రహానికి కారణమైంది.గడువు దాటితే సెక్షన్ 7.6. ప్రకారం పూర్తి సమాచారం ఉచితం అయినా ఫీజుల వసూళ్లు ఎందుకుసమాచార హక్కు చట్టం 2005లోని సెక్షన్ 7(6) ప్రకారం గడువులో సమాచారం అందించని పక్షంలో ఆ సమాచారాన్ని పూర్తిగా ఉచితంగా ఇవ్వాల్సిందే. ఇది చట్టం స్పష్టంగా పేర్కొన్న నిబంధన. అయినప్పటికీ గడువు ముగిసిన తరువాత కూడా ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేయడం చట్టాన్ని

## రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్.. 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ..!!

చిన్నంబావిరేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే వేసవి కాలం దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది.బి ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని రాష్ట్రాలకు కేంద్ర పౌర సరఫరాల శాఖ లేఖలు రాసింది. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తీసుకుంది.-సన్న బియ్యం నిల్వల సామర్థ్యంపై ఆందోళన: దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల సంఖ్య పెరిగింది. దాదాపు కోటికి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా ఇవ్వాలని కేంద్రం సూచించడంతో ఆ మేరకు సరిపడా బియ్యం కోటా నిలువలు, సాధ్యాసాధ్యాలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది.సమస్యలు:ఒకేసారి మూడు నెలల కోటా పంపిణీ చేయాలని కేంద్రం యోచిస్తుండగా గత అనుభవాల దృష్ట్యా అనేక సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతేడాది వర్షాకాలంలో ఒకే దఫా మూడు నెలల కోటాను పంపిణీ చేశారు. ఆ సమయంలో ఇటు లబ్ధిదారులు, రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు నెలల బియ్యం కోటా ఒకేసారి పంపిణీ చేయడం ద్వారా రవాణా ఛార్జీల ఖర్చు తగ్గనుండటంతోపాటు.. డీలర్లు, హమాలీ కూలీ కలిసొచ్చే అవకాశముంది. కానీ ఆ బియ్యం నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో అది డీలర్లకు సమస్యగా మారింది. ఇక మూడు నెలలకు సంబంధించి మూడు ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉంది. దీనికి తోడు సర్వర్ సమస్యలతో ఒక్కో కార్డుకు దాదాపు 15-20 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సమస్యలను అధికారులు పరిష్కరించాల్సి ఉంది.బి

## కుక్కలు అడ్డంగా రావడంతో దివ్య చక్రాహనం అదుపు తప్పిన ప్రమాదం

ఆదివారం జరిగిన ప్రమాదంలో గాయపడిన

అనుకలి నరసింహ్మా అనుకలి శాంతిప్రియ ఆస్పత్రి నుండి డిశ్చార్జి

-:చిన్నంబావి సమీపంలో అకస్మాత్తుగా కుక్క రావడంతో వారు ప్రయాణిస్తున్న బైక్ అదుపు తప్పి కిందపడిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో అనుకలి శాంతిప్రియకి తలకు బలమైన గాయం కావడంతో వెంటనే చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రి కు తరలించబడారు.పెద్దమారూర్ గ్రామ ఉప సర్పంచ్ మూగి నరేష్ యాదవ్ బాధితులను హైదరాబాద్‌కు తరలించి వైద్యం చేయించడంలో ముఖ్య పాత్ర వహించారు. అలాగే అక్కడ ఉన్న లివిద్యాసాగర్ రావు, ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి తగిన చికిత్స అందేలా చర్యలు తీసుకొని, రూ 5,000 ఆర్థిక సహాయం అందించారు.దేవుని కృప, మీ అందరి ఆశీర్వాదాలతో అనుకలి శాంతిప్రి ఆరోగ్యం మెరుగుపడగా బుధవారం డిశ్చార్జ్ అయ్యి పెద్దమారూర్ గ్రామానికి చేరుకుంటున్నారు.ఈ సందర్భంగా సహాయం చేసిన అందరికీ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు....

అధిక సంఖ్యలో పాల్గొన్న ముస్లిం సోదరులు .

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల కేంద్రంలోని జామా మసీదులో బుధవారం రంజాన్ పండుగను పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ( ఫ్రూట్స్)ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మతసామ్రసానికి ప్రతీక అయిన ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఖురాను అవతరించిన శుభ సందర్భంగా ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని అత్యంత పవిత్రంగా భక్తిశ్రద్ధలతో కటోరమైన ఉపవాస దీక్షను చేపడుతారు. ఈ దీక్ష వలన ఎదుటి వారి ఆకలి బాధను తెలుసుకొని వారికి సహాయ,సహకారాలు, అందించడంతో పాటు, వీరి వీరి గా దానధర్మాలు చేయడం తోటి వారి పట్ల దయ, జాలి, కరుణ చూపించి మహమ్మద్ ప్రవక్త సూచించిన సద్ మార్గాలలో భాగంగా ఐదు పూటల నమాజు జకాత్ , ఫిత్రా, హజ్ యాత్ర వంటి పలు అంశాలను చేపట్టం వలన ఖురాను వినడం వలన ముస్లింలు మంచి ప్రవర్తనతో ఇతరుల పట్ల సోదర భావంతో మెలుగుతారని, కటోరమైన ఈ దీక్ష ఉదయం సహారి తో మొదలయ్యి సాయంత్రం ఇఫ్తార్ తో ముగిస్తారు. ఉపవాస దీక్షలో ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు కనీసం మంచినీరు కూడా తాగకుండా ఉమ్మిని సైతం మింగకుండా అత్యంత భక్తి, శ్రద్ధలతో నియమ, నిబంధనలతో కఠోరమైన ఉపవాస దీక్షను నిర్వహిస్తారు. ఇంతటి పవిత్రమైన రంజాన్ మాసాన్ని ముస్లింలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.... బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు, సూది రెడ్డి గోపిరెడ్డి, తూము రాఘవులు, భూక్య చందూలాల్, గద్దల రామకృష్ణ, తుర్రం సమ్మయ్య, దేవబోయిన మహేష్, కాట్రాజ్ రాంప్రసాద్, గజ్జి మనోజ్, జామా మసీద్ కమిటీ సభ్యులు, మత పెద్దలు, మత గురువులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## మియాపూర్‌లో ఏండిఎంఏ డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్

### -12.6 గ్రాముల డ్రగ్ స్వాధీనం..కెకెపి అదనపు డీసీపీ ఏం సుదర్శన్




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత ఎండిఎంఏ డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని మియాపూర్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మార్చి 3న మధ్యాహ్నం విశ్వంభర కాలనీ పార్క్ సమీపంలో ఒక వోక్స్‌వ్యాగన్ కారులో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే స్పందించిన మియాపూర్ పోలీసులు, మాదాపూర్ ఎస్‌ఓటీ బృందం మధ్యాహ్నం 2:50 గంటలకు అక్కడికి చేరుకుని అనుమానాస్పద వాహనాన్ని తనిఖీ చేశారు. పోలీసులను గమనించిన నిందితులు పారిపోయే ప్రయత్నం చేయగా, వారిని చేజ్ చేసి అదుపులోకి తీసుకున్నారు. వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, డ్యాష్‌బోర్డ్‌లోని జిప్‌లాక్ కవర్‌లో తెల్లటి క్రిస్టలైన్ పదార్థం లభ్యమైంది. డ్రగ్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షించగా అది 12.6 గ్రాముల ఎండిఎంఏ గా నిర్ధారణ అయింది. అరెస్ట్ అయిన నిందితులు బేరి హనుమంతు (27), భూమని మహేష్ (26), కాసం ఆదర్శ్ (28)గా గుర్తించారు. విచారణ లో వారు బెంగళూరు నుంచి డ్రగ్స్‌ను తక్కువ ధరకు కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో అధిక లాభాలకు విక్రయిస్తు న్నట్లు అంగీకరించారు. నిందితుల నుంచి 12.6 గ్రాముల ఎండిఎంఏ, ఒక వోక్స్‌వ్యాగన్ కారు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై ఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, డ్రగ్ నెట్‌వర్క్‌లో మరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఆపరేషన్ కూకట్‌పల్లి జోన్ అదనపు డీసీపీ ఎం.సుదర్శన్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు. డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను నాశనం చేస్తోందని పోలీసులు హెచ్చరించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉన్నవారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.

## సీఎంఆర్ రైస్ డెలివరీలో ఇబ్బందులు లేకుండా చర్యలు... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి




ఖమ్మం: లోకల్ గైడ్ :సీఎంఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్ ఖమ్మం, సీఎంఆర్ రైస్ డెలివరీలో ఇబ్బందులు లేకుండా చర్యలు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం సీఎంఆర్ రైస్ డెలివరీ పై గోడౌన్ మేనేజర్ లు, ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఇంచార్జి లతో సమావేశం నిర్వహించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూరైస్ మిల్లర్లు ఎస్.డబ్ల్యూ.సి. లకు సరఫరా చేసే ఏసికే సకాలంలో దింపేందుకు అవసరమైన మేర హామాలీ లను ఏర్పాటు చేయాలని అన్నారు. సిఎంఆర్ రైస్ డెలివరీ ఆలస్యం కాకుండా రైస్ మిల్లర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని అన్నారు. గోడౌన్లకు వచ్చిన స్టాక్ ప్రకారం రైస్ మిల్లర్లకు సరిగ్గా రసీదులను పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్ సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, గోడౌన్ మేనేజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి లో ఘనంగా ఫన్ ఫెస్ట్,



ఖమ్మం: లోకల్ గైడ్:ఖమ్మం పట్టణంలోని స్థానిక విద్యాసంస్థ త్రివేణి టాలెంట్ స్కూల్లో 6వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులకు ఫన్ ఫెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు...ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ శ్రీ కూరపాటి ప్రదీప్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ గమ్యం చేరే వరకూ సోషల్ మీడియా కి దూరంగా ఉండాలని,ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని పెట్టుకుని అది నెరవేరే వరకూ విశ్రమించకుండా ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. సభాధ్యక్షత వహించిన కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ పిల్లలందరూ వ్యక్తిగత క్రమశిక్షణ కలిగిఉండాలని అప్పుడే వారు కోరుకున్న గమ్యాన్ని చేరుకుంటారని,....పిల్లలకి ఈ ఫన్ ఫెస్ట్ లాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ వాళ్లలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం లో త్రివేణి ఎప్పుడూ ముందు ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు అకాడమిక్ ఎక్సలెంట్ అవార్డులు, అత్యుత్తమ హాజరు కలిగిన విద్యార్థులకుమమెంటోస్ ఇచ్చి అభినందించారు. తదనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య గీతాలు ఆహుతులను అలరించాయి.పిల్లల ప్రదర్శనలను తిలకించి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, సి ఓ అడ్మిన్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ మరియు ట్రాన్స్పోర్ట్ ఇంచార్జి సందీప్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## గండిమైసమ్మ ఆలయం వద్ద తప్పిపోయిన బాలుడు క్షేమంగా గుర్తింపు

### చాకచక్యం ఆచూకీ తెలుసుకున్న నార్సింగ్ పోలీసులు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గండిపేట పరిధిలోని గండి మైసమ్మ ఆలయం పరిసరాలలో తప్పిపోయిన మూడేళ్ల బాలుడిని నార్సింగి పోలీసులు సకాలంలో స్పందించి క్షేమంగా గుర్తించారు. తెల్లాపూర్ గ్రామానికి చెందిన వడ్డే వెంకటేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనార్థం ఆలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయం సమీపంలో ముఖం కడుక్కుంటున్న సమయంలో ఆయన కుమారుడు అభిమన్యు అకస్మాత్తుగా కనిపించకుండా పోయాడు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెంటనే నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఘటన తీవ్రతను గుర్తించిన నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో వెంటనే నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఆలయ పరిసర ప్రాంతాలను సవివరంగా తనిఖీ చేసిన పోలీసులు సమీపంలోని పొదలలో బాలుడిని గుర్తించారు. వీధి కుక్కలు బాలుడిని పొదలలోకి లాక్కెళ్లినట్లు ప్రాథమికంగా గుర్తించారు. దాడి కారణంగా బాలుడికి స్వల్ప గాయాలు కావడంతో వెంటనే సమీపంలోని కాంటినెంటల్ ఆసుపత్రి కి తరలించి వైద్య చికిత్స అందించారు. ప్రస్తుతం బాలుడు క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సకాలంలో స్పందించి తమ కుమారుడిని ప్రాణాపాయం నుంచి రక్షించిన పోలీసు బృందానికి బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. భక్తులు తమ పిల్లలు, విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## ప్లాటినం జూబ్లీ వేడుకలలో గౌరవ అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం

### ఎస్.బి.టి.ఈ.టి. బోర్డు సెక్రెటరీని ఆహ్వానించిన ఇ.వి. శ్రీనివాస్ రావు



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి04(లోకల్ గైడ్ న్యూస్):రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి (ఎస్.బి.టి.ఈ.టి) సెక్రెటరీ ఎ. పుల్లయ్య ని వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా 29 మార్చి 2026 (ఆదివారం) రోజున వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న 70 సంవత్సరాల ప్లాటినం జూబ్లీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరుకావాలని కోరుతూ శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు రాష్ట్ర సాంకేతిక విద్యా అభివృద్ధికి ముఖ్య భూమిక వహిస్తున్నాయని, పూర్వ విద్యార్థుల సమ్మేళనం వంటి కార్యక్రమాలు విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నందుకు వరంగల్ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘానికి అభినందనలు తెలిపారు. ఎస్.బి.టి.ఈ.టి సెక్రెటరీని కలిసిన వారిలో సంఘం ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్, నాయకులు ముషం శ్రీనివాస్, తాజుద్దీన్, శ్రీనివాస్ మహేంద్ర, చింతం గిరివర్మ, భూక్యా మధు, పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థిని ఇ.వి. కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

# దొంగ ఓటుతో గెలిచిన చైర్ పర్సన్ పై చర్యలు తీసుకోవాలి

### వార్డ్ కౌన్సిలర్ ఎన్నికపై కోర్టు మెట్లు ఎక్కిన.........

### 38వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రంగా మాధవి రమేష్ గౌడ్ ఆవేదన......



లోకల్ గైడ్ జిల్లాకామారెడ్డి ప్రతినిధి మార్చ్ 04 :మున్సిపల్ ఎన్నికల సమయంలో 38వ వార్డులో దొంగ ఓట్లతోనే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ఇప్ప ఉమారాణి గెలుపొందారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన రంగ మాధవి ఆరోపించారు. బుధవారం తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ తన ఓటమికి కారణం దొంగ ఓట్లు కారణమని, కొందరు కాంగ్రెస్ దొంగలు తమకు ద్రోహం చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనపై పోటీ చేసి న స్వతంత్ర అభ్యర్థి ప్రస్తుత మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి తనపై మూడు ఓట్ల తేడాతో గెలుపొందారని అందుకు కేవలం దొంగ ఓట్లే కారణమని ఆమె వివరాలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. 38వ వార్డు పరిధిలో కమర్షియల్ ఆవాసాలలో రాజంపేటకు చెందిన ఒక వర్గానికి చెందిన వారిని ఓట్లు నమోదు చేసి ఆ ఓట్లు మున్సిపల్ ఎన్నికల్లో వేయడంతోని ఉమారాణి గెలుపొందారని ఆరోపించారు. సర్పంచ్ ఎన్నికల్లో రాజంపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు ప్రస్తుత ఉపసర్పంచ్ ఇమ్రాన్ అక్కడ ఓటు వేసి ఉపసర్పంచ్ అయ్యాడని అతనే మళ్లీ కామారెడ్డిలో ఓటు హక్కు వినియోగించుకున్నాడని అక్కడ ఇక్కడ ఎలా ఓటు వేస్తారని ఆమె ప్రశ్నించారు. అమీర్ ట్రావెల్స్ అడ్డాగా దొంగ ఓటు నమోదు ప్రక్రియ జరిగిందని 38వ వార్డు ఓటర్ జాబితాను రాజంపేటలోని ఓటర్ జాబితాను పరిశీలిస్తే అన్ని వివరాలు తెలుస్తాయని ఆమె ఆ వివరాలను మీడియా ముందు ప్రదర్శించారు. పట్టణంలోని 40 15, 17 వార్డులలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు 38వ వార్డులో సైతం ఓటు హక్కు వినియోగించుకున్నారని వారు వివరించారు. తన వార్డులో సుమారుగా 150 ఓట్లు దొంగ ఓట్లు వేశారని ఆ విషయంలో ఓటింగ్ సమయంలో అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని తాము పూర్తి ఆధారాలతో కోర్టును ఆశ్రయించామని కోర్టులో తమకు న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు గఫూర్ కూడా దొంగ ఓటు వేశారని, ప్రభుత్వ ఉపాధ్యాయునిపై ఉప సర్పంచ్ ఇమ్రాన్ పై చర్యలు తీసుకోవాల్సింది కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పోటీ చేసి ఓడిపోయామని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తే మాజీమంత్రి సోదరుడు నయీమ్ కొందరికి ఫోన్ చేసి స్వతంత్ర అభ్యర్థి ఇప్ప ఉమారానికి ఓటు వేయాలని పలువురికి ఫోన్లు చేశారని ఆమె భర్త రమేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు చేశామని ఈ విషయంలో న్యాయం చేస్తారని నమ్మకం ఉందన్నారు. కామారెడ్డిలో తనకు జరిగిన అన్యాయాన్ని మోసాన్ని ఎండగడుతూ కోర్టును ఆశ్రయించామని ఈ విషయంలో ఎమ్మెల్యే రమణారెడ్డి, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్లు సహకరించి తమకు న్యాయం జరిగేలా చూడాలని వేడుకొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలిచిన చైర్ పర్సన్ ఉమారాణిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆమె కౌన్సిలర్ ఎన్నికలు రద్దు చేసే వరకు ఆమె చైర్ పర్సన్ గా కొనసాగరాదని కోర్టు తీర్పు వరకు చైర్ పర్సన్ గా కొనసాగకుండా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దొంగ ఓట్ల విషయమై కలెక్టర్ కు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశామని, తమకు న్యాయం జరగాలని కోర్టు ను అశ్రాయించామన్నారు. ఈనెల 6 న విచారణ ఉందని వారు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి రంగ మాధవి తో పాటు ఆమె భర్త రంగా రమేష్ గౌడ్ గల్లి యువకులు తదితరులు పాల్గొన్నారు.



## రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు



చర్ల : లోకల్ గైడ్ :రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని బీఆర్ఎస్ కన్వీనర్ దొడ్డి తాతారావు రాష్ట్రంలో రిటైర్ అయిన ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు రిటైర్డ్ ఉద్యోగుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వానికి నిరసన తెలియజేసిన అనంతరం మండల తహసీల్దార్ శ్రీనివాసరావుకి సమస్యలపై వినతిపత్రం అందజేసారు. తహసీల్దార్ సమస్యల వినతిపత్రంను కలెక్టర్ కి పంపిస్తాను అని తెలియజేసారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వేలమంది రిటైర్డ్ ఉద్యోగులు పెన్షన్ బెనిఫిట్స్ రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని, 30 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగంలో ప్రజా సేవ చేసి, వచ్చిన జీవితంతో కుటుంబాని నడుపుకుంటు, కొంత ప్రభుత్వం దగ్గర దాచుకుంటు న్యాయ పరంగా ప్రభుత్వం ద్వారా వచ్చే బెనిఫిట్స్ కోసం ఆశగా ఎదురు చూస్తారని, వారి ఆశ నిరాశ అయిందన్నారు.పెన్షన్ బెనిఫిట్స్ రాక రాష్ట్రం మానసిక ఒత్తిడికి గుండె పోటుతో, ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇప్పుడు 72 మంది చనిపోయారని, ఎలక్షన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం పీఆర్సి ఇస్తామని, డీఏ లు ఇస్తామని, మాయ మాటలకు ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, గెలిచిన తర్వాత హామీలు మర్చిపోయరని అన్నారు. ఇప్పటికైనా రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని, వారి చావుల మరణమృదంగాన్ని ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులు డీ సర్వేశ్వరరావు, పీ నరసింహరావు, బీవీఎస్ఎల్ నరసింహరావు, వీ నాగభూషణం, ఆడెపు ముత్యాలరావు, ఏ నాగేశ్వరావు, జీ ఎస్ రాజకుమార్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అజీజ్, కాకి అనిల్, పంజా రాజు, గోరింట్ల వెంకటేశ్వరావు, యూత్ నాయకులు బొజ్జ సాయిప్రణీత్, గాధం శెట్టి కిషోర్ కుమార్, పాసిగంటి సంతోష్, పీహెచ్ వంశీ, మహిళ నాయకురాలు బేతం చర్ల నర్సవేణి, అంకాల శ్రీనివాసరావు అనేక మంది రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

### మెనూ పక్కాగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

– జిల్లా కేంద్రం లో ప్రభుత్వ బి.సి బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ మార్చ్ 4 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మెనూ పక్కాగా అమలు చేస్తూ విద్యార్థినిలకు నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ బంగ్లా సమీపంలో ఉన్న ప్రభుత్వ బి.సి. బాలికల సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతిగృహంలో భోజనం మెనూ ప్రకారం అందించాలని, అలాగే వసతిగృహంలో పరిశుభ్రతను పాటించాలని అధికారులకు సూచించారు.తనిఖీలో భాగంగా కలెక్టర్ వసతి గృహంలోని కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, డార్మిటరీ గదులు, మరుగుదొడ్లు, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి డైట్ ప్రకారం రుచికరమైన, పోషకాహారం అందుతున్నదా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థుల సంఖ్య, గదుల సంఖ్య, విద్యార్థులు ఎలా చదువుతున్నారు, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, ప్రస్తుతం వసతి గృహంలో సుమారు 250 మంది బాలికలు నివసిస్తున్నామని, అయితే డార్మిటరీ గదులు తగినంతగా లేవని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ పంచాయతీ రాజ్ ఈ ఈ కి పరిశీలించేందుకు తగు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు.విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాలని, తాగునీటిలో పి.పి.ఎం శాతాన్ని తరచూ పరీక్షించాలని సిబ్బందిని ఆదేశించారు.టెన్త్ క్లాస్ చదువుతున్న ఒక విద్యార్థిని మాట్లాడుతూ, తాము మార్కెట్ రోడ్ పాఠశాలలో చదువుతున్నామని, తెలుగు, హిందీ, బయో సైన్స్ ఉపాధ్యాయుల కొరత ఉందని తెలిపారు. ఈ విషయంపై కూడా సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడతానని కలెక్టర్ తెలిపారు.అదనంగా, వసతి గృహంలోని బోర్‌వెల్ మరమ్మతులు, సీసీ కెమెరాల వ్యవస్థ, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై కూడా కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. అనంతరంభోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, డైట్ మెనూను కచ్చితంగా అమలు చేయాలని, సమయపాలన పాటించాలని, వసతి గృహంలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి ఆదేశించారు.



## టెక్నీషియన్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం



లోకల్ గైడ్, వికారాబాద్ :వికారాబాద్ ఏ.టి.సి. ఐ.టి.ఐ.లో ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మణ్ఫాక్చరింగ్ టెక్నీషియన్ కోర్సులు జిల్లా కేంద్రంలోని నూతనంగా ఏర్పడిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏ.టి.సి.)లో పీఎంకేవీవై 4.0 లోఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మణ్ఫాక్చరింగ్ టెక్నీషియన్ భాగంగా 18 ఇయర్స్ నిండిన అభ్యర్థుల నుండి కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆర్. నరేంద్ర బాబు మరియు ఎస్ ఎం షారుఖ్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఏ టీ సి తెలిపారు. మూడు నెలల కాలపరిమితి గల ఈ స్వల్పకాలిక శిక్షణ ద్వారా అభ్యర్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం సాధించవచ్చున్నారు. దీనికి పదవతరగతి, ఐ.టి.ఐ, డిప్లొమా, ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన వారు అర్హులు. పూర్తి వివరాలకొరకు ప్రభుత్వ ఏ టీ సి వికారాబాద్ కార్యాలయంనందు సంప్రదించగలరని ఆసక్తి గలవారు ఈఅవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. కాంటాక్ట్ చేయాల్సిన ఫోన్ నెంబర్ ఏం నరేంద్ర మాస్టర్ ట్రైనర్ ఫోన్ : +919550112364.

## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



లోకల్ గైడ్ వికారాబాద్ :జిల్లా ప్రతినిధి :బుధవారము వికారాబాద్ ఎన్నపల్లి ఒకటి మరియు రెండు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, హాజరు నమోదు పుస్తకాలు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు.కలెక్టర్ పిల్లలతో ముచ్చటించి వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సప్లిమెంటరీ పోషకాహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు .అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, పిల్లల ఆరోగ్యం మరియు శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. మిషన్ బగిరథ పైప్ లైన్ ను పరిశీలించారు. ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదే గ్రౌండ్ లో ఉన్న ప్రాథమిక పాటశాలను పరిశీలించి విద్యార్థులతో ఇంగ్లిష్ స్టోరి లను చదివించారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ అధికారిణి కృష్ణ వేణి, అంగన్వాడి టిచర్ విజయలక్ష్మి సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## భారతి నగర్ లో హోలీ వేడుకలు -



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి :భారతీ నగర్ డివిజన్లోని ఎంఐజి విద్యుత్ నగర్ కాలనీలో ఈ పార్క్, జై మాత గ్రౌండ్లో ఎం సురేందర్ టీం నిర్వహించిన హోలీ మహోత్సవం కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మధు, శ్రీకాంత్ మరియు అధిక సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొనీ ఒకరిపైకరు రంగులు చల్లుకొని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా



కంజర్ల కృష్ణమూర్తి హోలీ మహోత్సవం ఘనంగా నిర్వహించిన సురేందర్ మరియు వారి టీం వారిని అభినందించారు. మరియు రంగుల పండుగను పిల్లలు పెద్దలు అందరూ కలిసి జాగ్రత్తగా జరుపుకోవాలని కోరారు.భారతి నగర్ డివిజన్లోని ఎల్ఐజీ కాలనీలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ పండుగలో గీత, శైలజ, బసమ్మ ,రాజేశ్వరి, మల్లేశ్వరి, లక్ష్మి, మధు ,కవిత తదితర కాలనీవాసులు కలిసి హోలీ పండుగను ఘనంగా జరుపుకన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499